RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers



హైదరాబాద్ | 13 మార్చ్ 2026 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:239


## దేశంలో ఎల్పీజీ సిలిండర్ల కొరత ఇంకా పెరగకముందే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి

# కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ



న్యూ డిల్లీ మార్చ్ 12;దేశంలో ఎల్పీజీ సిలిండర్ల కొరత ఇంకా పెరగకముందే కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. గురువారం ఢిల్లీలో పార్లమెంట్ ప్రాంగణంలో ఈ అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఎల్పీజీ సిలిండర్ల కొరత వేధిస్తున్న సంగతి తెలిసిందే. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత భారీ స్థాయిలో ఉంటే, గృహ వినియోగదారులకు కూడా తగిన స్థాయిలో సిలిండర్లు దొరకడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్రంలోని ప్రతిపక్షం ఆందోళన చేపట్టింది.గురువారం ఉదయం పార్లమెంట్ ప్రాంగణంలో ప్రతిపక్ష నేతలు దీనిపై నిరసన చేపట్టారు. గ్యాస్ కొరత సమస్యను త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా ఈ నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రంపై విమర్శలు గుప్పించారు. "దేశంలో చమురు కొరతపై కేంద్రం త్వరగా స్పందించాలి. సంక్షోభంగా మారకముందే మేల్కోవాలి. కేంద్ర విదేశాంగ విధానం మారాలి. దేశంలో గ్యాస్ ఒక ప్రాబ్లం. చమురు ఒక ప్రాబ్లం. పెట్రోల్ ఒక ప్రాబ్లం. ఎందుకంటే మనం ఇంధన భద్రతలో రాజీపడ్డాం. లోపాలతో కూడిన విదేశాంగ విధానమే ఇందుకు కారణం. చమురు సమస్యపై ముందు జాగ్రత్త అవసరం. ప్రధాన మంత్రి, ప్రభుత్వం దీనిపై త్వరగా స్పందించాలి. ప్రజలపై భారం పడకుండా చూడాలి. నేను ఇలాంటి అంశాలపై మాట్లాడటానికి ఒక విధానం ఉంటుంది.ఎల్పీజీ, గ్యాస్, ఆయిల్ సమస్యపై నేను మాట్లాడాలి. కానీ, ఇప్పుడు ఇలా మాట్లాడటానికి కొత్త విధానం తీసుకొచ్చారు. ముందుగా దీనిపై మంత్రి నిర్ణయం తీసుకుంటారు. తర్వాత నేను మాట్లాడుతా. ఆ తర్వాత మంత్రి సమాధానం ఇస్తారు. ఈ విషయంలో ఏం జరుగుతుందో చూడాలి" అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాల నిరసనలో కాంగ్రెస్‌తోపాటు డీఎంకే, టీఎంసీ, ఎస్పీ సహా ఇతర పార్టీలకు చెందిన ఎంపీలు పాల్గొన్నారు. ప్రతిపక్ష మహిళా ఎంపీ ప్రియాంకా గాంధీ కూడా దేశంలో చమురు కొరతపై వంట స్టవ్ వద్ద కూర్చుని నిరసన వ్యక్తం చేశారు.

## ఎవరూ లేని వారికి ప్రజా ప్రభుత్వం పెద్దదిక్కు

## మంత్రి దనసరి అనసూయ సీతక్క.




వార్తా 2 లో


# త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధనలో పోలీస్ శాఖ పాత్ర కీలకం

**పోలీస్ శాఖలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగంలోకి తీసుకురండి**

**రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కి రూరల్ అగ్రి రీజియన్(RARE) పై దృష్టి సారించండి**

**ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించడమే లక్ష్యంగా రాష్ట్రం ముందుకు పోతున్న క్రమంలో ఈ లక్ష్యసాధనలో పోలీస్ శాఖ పాత్ర కీలకమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మొదట హోంశాఖ తదుపరి మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుతో కలిసి పరిశ్రమలు, ఐటీ శాఖల ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం పలు సూచనలు చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద సంఖ్యలో పెట్టుబడిదారులు వస్తున్న నేపథ్యంలో శాంతిభద్రతలు కీలకం అన్నారు. ఈ అంశంలో ఏ చిన్న పొరపాటుకు హోంశాఖ అధికారులు, సిబ్బంది అవకాశం ఇవ్వరాదని, ప్రతి కదలిక మీ కను సన్నల్లో ఉండాలని సూచించారు. విధుల నిర్వహణ క్రమంలో హోం శాఖకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. హైదరాబాద్ నగరం ప్రపంచంలో మేటి నగరంగా ఎదుగుతున్న క్రమంలో వేగంగా పలు సంస్కరణలు చేపడుతున్నామని ఇందులో భాగంగా

పోలీస్ శాఖలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాల (EV )వినియోగాన్ని పెంచాలని సూచించారు. అదేవిధంగా నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర గణనీయంగా ఉంటుంది ఈ నేపథ్యంలో రాష్ట్రంలో సీసీ కెమెరాల వినియోగాన్ని పెద్ద సంఖ్యలో చేపట్టాలని, అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలని చిన్న కదలికను సైతం వేను వెంటనే గుర్తించి నిఘాను పటిష్టం చేసేందుకు సీసీ కెమెరాల వినియోగాన్ని పెంచాలని అందుకు అవసరమైన సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.

2047 త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా లక్ష సాధనలో పబ్లిక్, ప్రైవేట్ (PP )మోడల్ అనివార్యమని ఆ విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని పరిశ్రమల శాఖ అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు.



CURE, PURE తో పాటు రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి RARE (రూరల్ అగ్రి రీజియన్ ఎకానమీ) సమ ప్రాధాన్యత ఇవ్వాలని డిప్యూటీ సీఎం సూచించారు. RARE రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు.

మైక్రో, స్మాల్, మీడియం ఇండస్ట్రీస్ (MSME)లను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలనేది ప్రజా ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. మీవీజు ల ద్వారా రాష్ట్ర నలుమూలలోని యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి తో పాటు పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉన్న రంగం MSME అని తెలిపారు.

41 జీసీసీలతో రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని, ఇదే వేగాన్ని కొనసాగించేందుకు ప్రభుత్వ నుంచి ప్రోత్సాహం కల్పిస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అన్నారు. డాటా సెంటర్లలో AI వినియోగాన్నిపెద్ద ఎత్తున చేపట్టాలని మంత్రి శ్రీధర్ బాబుకు సూచించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎజ ఆనంద్, TGI-ICC వీణ శశాంక డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 14 నుంచి 10వ తరగతి పరీక్షలు!

**రాష్ట్ర వ్యాప్తం గా మొత్తంగా 5,28,239 మంది పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు**

**విద్యార్థులు భయపడ కుండా ఆత్మవిశ్వాసంతో రాయండి**

**విద్యార్థులకు సూచించిన విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా**



హైదరాబాద్ మార్చి12 ;తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం గా మార్చి 14 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి, ఈ పరీక్షలు ఏప్రిల్ 16వ తేదీ వరకు కొనసాగనున్నాయి. విద్యార్థులు ముమ్మరంగా ప్రిపరేషన్ సాగిస్తున్నారు. మరోవైపు ఇప్పటికే విద్యార్థుల హాల్ టికెట్లు కూడా విడదలయ్యాయి. మీ సేవ కేంద్రాల ద్వారా కూడా డౌన్‌లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. 8096958096 వాట్సాప్ నంబరు ద్వారా కూడా హాల్‌టికెట్లు పొందొచ్చు. విద్యార్థులు భయపడ కుండా ఆత్మవిశ్వాసంతో రాయాలని విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా విద్యార్థులకు సూచించారు. ఈ సారి రాష్ట్ర వ్యాప్తం గా మొత్తంగా 5,28,239 మంది పరీక్షలకు హాజరవు తున్నారు. వీరిలో రెగ్యుల ర్ విద్యార్థులు 5,17,727 మంది ఉన్నారు. 5,329 ప్రభుత్వ పాఠశాలల నుంచి 2,07,573 మంది, 1,057 గురుకులాల నుంచి 60, 139 మంది, 5,288 ప్రైవే ట్, ఎయిడెడ్ పాఠశాలల నుంచి 2,50,015 మంది పరీక్షలు రాయనున్నారు. ఆయా తేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సులువుగా చేరుకునేం దుకు హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్‌ను కూడా ముద్రించారు. మొబైల్ ఫోన్ ద్వారా దీనిని స్కాన్ చేస్తే రూట్ మ్యాప్ ఆటోమెటిక్‌గా ఓపెన్ అవుతుంది. పదో తరగతి పరీక్షలు జీవితంలో ఒకసారి మాత్రమే జరుగుతాయి. అందువల్ల విద్యార్థులు పాఠ్యాంశాలు చదివి వాటిని రాయడం ద్వారా ఎక్కువ కాలం గుర్తుంటాయి. అప్పుడు పరీక్షలో సమాధానాలు చక్కగా గుర్తుపెట్టుకుని రాయడానికి అవకాశం ఉంటుందని పాఠశాల విద్య డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్ తెలిపారు. సీ సీ కెమెరాల ముందే పరీక్ష పేపర్ ఓపెన్ చేసేలా ఏర్పాట్లు చేశారు.

# ప్రజా సేవలో భాగస్వామ్యం..

**ప్రజా ప్రతినిధులకు ప్రజా సేవే తొలి ప్రాధాన్యం ఉండాలి..**

**ఎన్నికల వరకే రాజకీయాలు, గెలిచిన తర్వాత ప్రజల సేవకులం..**

ఖమ్మం గురువారం నాడు ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు హాజరయ్యారు.

మంత్రి మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మరియు సర్పంచులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. భగవంతుడు మనకు ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు సేవ చేసే ఒక అద్భుతమైన అవకాశాన్ని ఇచ్చారు. మనం రాజకీయాల్లోకి వచ్చినపుడు ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయే పనులు చేయాలి. మనం చేసే పని, మనం లేకున్నా నాలుగు కాలాల పాటు మన గురించి గొప్పగా చెప్పుకునేలా ఉండాలని అన్నారు.

గ్రామ పంచాయతీల బలోపేతం కోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది.కొద్ది రోజుల్లోనే పంచాయతీల ఖాతాల్లోకి గణనీయంగా నిధులు జమ అయ్యాయి. ఈ నిధులను ఒక ప్రణాళికాబద్ధంగా, ప్రజలకు ఉపయోగపడే పనుల కోసం వినియోగించాలి. మన సొంత డబ్బును ఎంత జాగ్రత్తగా వాడుకుంటామో.. ప్రజా ధనాన్ని కూడా అంతే బాధ్యతగా కాపాడుతూ అభివృద్ధి పనులు చేపట్టాలి.



నిధులకు ప్రజాప్రతినిధులు 'కాపలాదారులుగా' ఉండి, చట్టపరిధిలో ప్రతి పైసాను గ్రామాభివృద్ధికి, పేదల సంక్షేమానికి ఖర్చు చేయాలి. డబ్బుతో అయ్యే పనులకు నిధులు వినియోగించాలి, కానీ కొన్ని సమస్యలు కేవలం సమయస్ఫూర్తితో పరిష్కారమవుతాయి. వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

వేసవి కాలం దృష్ట్యా, గ్రామాలలో మరియు డివిజన్లో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలి. మురుగునీరు రోడ్ల మీద నిలవకుండా డ్రైనేజీ పైప్లైన్ల నిర్వహణ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వీడాల్సిన అవసరం ఉందని అన్నారు. .

ఎన్నికల వరకే రాజకీయాలు, గెలిచిన తర్వాత మనమంతా ప్రజల సేవకులం మాత్రమే. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయాలి. ఏ పార్టీ, ఏ జెండా అనేది ముఖ్యం కాదు, ప్రజలకు మంచి చేశామా లేదా అనేదే ముఖ్యమని అన్నారు.

# నాకు మంత్రి పదవి రావడానికి మందుల సామెలే కారణం

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్**

మనకు ఎక్కడ మంత్రి పదవి ఇస్తారు అని చెప్పిన
మాదిగ ఎమ్మెల్యేలను ఏకతాటిపై నిలబెట్టి డిల్లికి తీసుకపోయింది మందుల సామెల్
నాకు వచ్చిన ఇబ్బందిని సంపత్ కుమార్ అండగా ఉండి పరిస్కారం చేశారు
ఎస్సి సెల్ కాంగ్రెస్ కు గుండె కాయ లాంటిది
కాంగ్రెస్ అధికారంలో కి రావడానికి దళితులే కారణం
దేశంలో పేద వర్గాలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ
రాబోయే మూడు సంవత్సరాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ మళ్ళీ అధికారంలో
వస్తుంది ,దళితులకు ఏ కష్టం వచ్చినా అన్నగా మీకు అండగా ఉంటా

ప్రజాబలం

13 మార్చ్ 2026 శుక్రవారం

# 13 ఏళ్ల నరకయాతనకు సుప్రీం విముక్తి

సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. కారుణ్య మరణాలు ఇటీవల పెరుగుతున్నాయి. కారణం ఏదైనా కారుణ్య మరణం కోసం కోర్టును ఆశ్రయిస్తున్నారు. విచారణ తర్వాత చాలా వరకు తిరస్కరణకు గురవుతున్నాయి. అయితే కొన్నింటిని మాత్రం కోర్టు కూడా అంగీకరిస్తోంది తాజాగా 13 ఏళ్లుగా కోమాలో ఉన్న 32 ఏళ్ల హరీశ్ రాణాకు సుప్రీంకోర్టు కారుణ్య మరణం అనుమతించడం భారత న్యాయ చరిత్రలో చారిత్రాత్మక సంఘటనగా నమోదైంది. అతడికి ప్రాణాధార చికిత్స వ్యవస్థలను తొలగించడానికి సుప్రీం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం దేశంలో ఈ విధానానికి మొదటి సారి ఇచ్చిన అనుమతి.ఓ మనిషి కారుణ్య మరణానికి అనుమతినిచ్చింది. 12 సంవత్సరాలకు పైగా కోమాలో ఉన్న 31 ఏళ్ల వ్యక్తికి సుప్రీంకోర్టు బుధవారం పాసివ్ యుథనేషియా మంజూరు చేసింది. అతని కృత్రిమ లైఫ్ సపోర్ట్‌ను తొలగించాలిన సుప్రీంకోర్టు ఆదేశించింది. పాసివ్ యుథనేషియా అనేది ఒక రోగిని ఉద్దేశపూర్వకంగా ప్రాణాలతో ఉంచడానికి అవసరమైన లైఫ్ సపోర్ట్. ఇతర చికిత్సను నిలిపివేయడం ద్వారా చనిపోవడానికి అనుమతించే ప్రక్రియ.ఘజియాబాద్‌కు చెందిన 31 ఏళ్ల హరీష్ రాణాకు దేశ అత్యున్నత న్యాయస్థానం నిష్క్రియాత్మక కారుణ్య మరణాన్ని మంజూరు చేసింది. తన కొడుకు మరణాన్ని కోరుతూ తండ్రి సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకున్నాడు. న్యాయమూర్తులు జెబి పార్దివాలా, కెవి విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది.అనాయాస మరణం కోరుతూ దాఖలైన పిటిషన్‌పై తీర్పు వెలువరిస్తూ, జస్టిస్ జె.బి. పార్దివాలా నేతృత్వంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. “దేవుడు మనిషిని జీవితాన్ని అంగీకరిస్తున్నాడా లేదా అని అడగడు, జీవితాన్ని అతనే తీసుకోవాలి.” అని పేర్కొన్నారు. గత 12 సంవత్సరాలుగా మంచం పట్టిన 31 ఏళ్ల హరీష్ రాణాకు ఇప్పుడు కారుణ్య మరణం మంజూరు కానుంది. గౌరవప్రదమైన మరణ హక్కును గుర్తిస్తూ 2018 కామన్ కాజ్ నిర్ణయం తర్వాత కారుణ్య మరణం అనేది మొదటి న్యాయపరమైన నిర్ణయం. తన తీర్పును వెలువరించే ముందు, హరీష్ కోలుకునే అవకాశం లేదని తేల్చిన రెండు కోర్టు నియమించిన వైద్య బోర్డుల నివేదికలను ధర్మాసనం పరిశీలించింది.ఘజియాబాద్‌లోని రాజ్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌లో నివసించే హరీష్ తల్లిదండ్రులు దాఖలు చేసిన పిటిషన్ ప్రకారం, అతను 12 సంవత్సరాలుగా మంచానికే పరిమితమయ్యాడు. అతనికి ద్రవ ఆహారం మాత్రమే ఇస్తున్నారు. 2013లో తన ఇంటి నాల్గవ అంతస్తు నుంచి పడిపోవడంతో హరీష్ రాణా తలకు తీవ్ర గాయాలయ్యాయి. దశాబ్ద కాలంగా కోమాలో ఉన్నాడు. వైద్య చికిత్సను ఉపసంహరించుకునేలా హరీష్‌ను పాలియేటివ్ కేర్‌లో చేర్చాలని ధర్మాసనం ఎయిమ్స్ ను ఆదేశించింది. అతని గౌరవాన్ని కాపాడుకోవడానికి ఒక నిర్దిష్ట ప్రణాళికతో ఈ ఉపసంహరణ చేయాలని సుప్రీంకోర్టు పేర్కొంది.తీర్పు వెలువరించే ముందు హరీష్ రాణా తల్లిదండ్రులను కలవాలని సుప్రీంకోర్టు కోరిక వ్యక్తం చేసింది. ఢిల్లీకి చెందిన ఎయిమ్స్‌కు చెందిన సెకండరీ మెడికల్ బోర్డ్ ఆఫ్ డాక్టర్లు దాఖలు చేసిన హరీష్ రాణా మెడికల్ రిపోర్టుతో కూడిన నివేదికను చూసి, అది విచారకరమైన నివేదిక అని పేర్కొంది. రోగి పరిస్థితిని పరిశీలించిన తర్వాత, ప్రాథమిక వైద్య బోర్డు అతను కోలుకునే అవకాశం చాలా తక్కువ అని తేల్చి చెప్పింది. డిసెంబర్ 11న, ప్రాథమిక వైద్య బోర్డు నివేదిక ఆ వ్యక్తి పరిస్థితి చాలా విషమంగా ఉందని సూచించిందని సుప్రీంకోర్టు పేర్కొంది. 2023లో సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం, రోగికి కృత్రిమ లైఫ్ సపోర్ట్‌ను తొలగించడంపై నిపుణుల అభిప్రాయాన్ని పొందడానికి ప్రాథమిక, ద్వితీయ మెడికల్ బోర్డును ఏర్పాటు చేయడం తప్పనిసరి అయ్యింది. అరుణాకు కారుణ్య మరణం అనుమతించాలని జర్నలిస్ట్ పింకీ విరాణి సుప్రీంకోర్టులో 2011లో పిటిషన్ దాఖలు చేసింది. కోర్టు చికిత్సను నిలిపివేసి సహజ మరణం (పాసివ్ యూతనేషియా) అనుమతించాలని నిర్ణయించింది, కానీ బాధితుడి తల్లిదండ్రులు, భాగస్వామి లేదా సన్నిహితుల అనుమతి తప్పనిసరిగా నిర్దేశించింది. ‘నెక్సట్ ఫ్రెండ్‘గా పింకీని నిరాకరించి, ఆసుపత్రి సిబ్బందిని సూరిగా నియమించింది, వారు చికిత్స నిలిపివేయడానికి ఒప్పుకోకపోవడంతో పిటిషన్ తిరస్కరించబడింది. నాలుగు దశాబ్దాలుగా జీవచ్ఛవం వల్ల ఉన్న అరుణా 2015లో న్యుమోనియాతో మరణించిందిఅరుణా కేసు ఆధారంగా 2018లో సుప్రీంకోర్టు ‘గౌరవప్రద మరణం‘ను ప్రాథమిక హక్కుగా గుర్తించి పాసివ్ యూతనేషియాను అధికారికంగా చట్టబద్ధం చేసింది. హరీశ్ రాణా (ఇంజినీరింగ్ విద్యార్థి) 2013లో చండీగఢ్ యూనివర్సిటీ హాస్టల్ నాలో అంతస్తు బాల్కనీ నుంచి పడిపోయి తలకు తీవ్ర గాయం కారణంగా 13 ఏళ్లు కోమాలో ఉన్నాడు. తల్లిదండ్రులు సుప్రీంకోర్టుకు అనేక సంవత్సరాలు పిటిషన్ చేసిన తరువాత, వైద్య నివేదికల ఆధారంగా మార్చి 2026లో చికిత్స తొలగించడానికి అనుమతించింది, ఇది అరుణా మార్గదర్శకాల ప్రకారం మొదటి సారిగా ఇచ్చిన తీర్పుప్రస్తుత కేసులో చికిత్స నిలిపివేత ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం తన నిర్ణయంలో పేర్కొంది. ప్రాథమిక , ద్వితీయ బోర్డులు నిలిపివేతను నిర్ధారించిన తర్వాత, కోర్టు జోక్యం అవసరం లేదు. ఇది మొదటిది కాబట్టి, ఈ విషయాన్ని కోర్టుకు సూచించడం సముచితంగా పరిగణించకూడదని ధర్మాసన పేర్కొంది.

# మైనారిటీ మహిళలు ఆర్థికంగా ఎదగాలి

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి







**ఖమ్మం కూసుమంచి మార్చి 12 (ప్రజాబలం బ్యూరో)** మైనారిటీ మహిళలు ఆర్థికంగానిలదొక్కుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉచితంగా కుట్టు మిషన్లను పంపిణీ చేస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. గురువారం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద పాలేరు నియోజకవర్గానికి చెందిన 163 మంది ముస్లిం మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లను, అలాగే మండలంలోని మస్జిద్ కమిటీలకు 350 రంజాన్ తోఫా గిఫ్ట్ ప్యాకెట్లను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతి నియోజకవర్గంలో సుమారు 200 కుట్టు మిషన్లను పంపిణీ చేస్తున్నామని మహిళలు తమ నైపుణ్యంతో సంపాదన పెంచుకున్నప్పుడే కుటుంబాలు ఆర్థికంగా స్థిరపడతాయని ఆకాంక్షించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే మైనారిటీల అభ్యున్నతికి పలు కార్యక్రమాలు చేపడుతున్నామని మంత్రి పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేస్తూ సర్వమత సౌభ్రాతృత్వం కోసం ప్రార్థించడం అభినందనీయమన్నారు. అల్లా దీవెనలతో మైనారిటీ సోదరుల కోరికలు నెరవేరాలని ఆయన కోరారు

# ఎవరూ లేని వారికి ప్రజా ప్రభుత్వం పెద్దదిక్కు

## మంత్రి దనసరి అనసూయ సీతక్క.



**ములుగు జిల్లా. ప్రజాబలం ప్రతినిధి** అవకాశాలు లేని చోట నూతన వనరులను కల్పించడమే నా అంతిమ లక్ష్యమని, భోజనం లేని వారికి భోజనం పెట్టడం, నీడ లేని చోట చెట్టు పెట్టడం, ఇల్లు లేనివారికి ఇల్లు సౌకర్యం కల్పించడంలో వచ్చే ఆనందం మాటల్లో చెప్పలేనిదని గుర్రాల బావి గ్రామంలో 20 సంవత్సరాల నెరవేరిందని, ఎవరూ లేని వారికి ప్రజా ప్రభుత్వం పెద్దదిక్కుగా అండగా ఉంటుందని, జిల్లా అభివృద్ధికి ముందుకు వచ్చే స్వచ్ఛంద సంస్థలకు పూర్తి సహకారం అందిస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.

గురువారం ఏటూరు నాగారం మండలం గుర్రాల బావి గ్రామంలో హైదరాబాద్‌కు చెందిన ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సంస్థ ఏర్పాటుచేసిన కంటైనర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ వనరులు మరియు అవకాశాలు లేని చోట కొత్త సౌకర్యాలను సృష్టించడమే తమ అంతిమ లక్ష్యామని పేర్కొన్నారు.అటవీ ప్రాంతాల్లో శాశ్వత భవనాల నిర్మాణానికి అనుమతులు లేని చోట, ప్రత్యామ్నాయంగా కంటైనర్ స్కూళ్లు, హాస్పిటళ్లు మరియు అంగన్‌వాడీలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

ఇక్కడ ప్రాంతంలో జీవనం కొనసాగిస్తున్న వారు 25 సంవత్సరాల క్రితం ఛత్తీస్‌గఢ్‌లోని సల్వాజుడుం ఘర్షణల వల్ల వలస వచ్చిన వారని, వారికి కనీస విద్య, విద్యుత్, నీటి సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ ప్రాజెక్టుకు సహకరించిన ఈసీఐఎల్ , సంతోష్ రామస్వామి వారి బృందాన్ని ఏర్పాటుకు కృషి చేసిన కలెక్టర్, ఎస్పీ, విద్యాశాఖ అధికారును, స్థానిక యువతను మంత్రి సీతక్క అభినందించారు.గతంలో శిథిలావస్థలో ఉన్న భవనాలు లేదా చెట్ల కింద చదువుకునే పిల్లలకు, ఇప్పుడు సురక్షితమైన వాతావరణం కల్పించినందుకు సంతోషం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంతం లో ప్రభుత్వ పాఠశాల మంజూరు అయినప్పటికీ కొన్ని కారణాల వలన నిర్మాణం కాలేదని ఇక్కడి విద్యార్థులకు పాఠశాల ఉండాలని ఉద్దేశంతో కంటైనర్ పాఠశాల ఏర్పాటు చేస్తే బాగుంటుంది అనే సదుద్దేశంతో హైదరాబాద్‌కు చెందిన ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సంస్థ వారి సహకారంతో పాఠశాల ఏర్పాటు చేశామని తెలిపారు. సహకారం అందించిన సంస్థను కలెక్టర్ అభినందించారు

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్, ఏటూరు నాగారం ఏ ఎస్ పి, గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, డీఈవో సిద్దార్థ రెడ్డి,ఈసీఐఎల్ సంస్థ బృందం, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పేదల ప్రభుత్వం

## యువజన కాంగ్రెస్ నాయకుడు బోడేపూడి రాజా



**ఖమ్మం ప్రతినిధి మార్చి 12 (ప్రజాబలం)** గత కొన్ని రోజులుగా వెలుగుమట్ల భూదాన భూమి వివాదంలో జరుగుతున్న పోరాటంలో పేదల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడి వారిని గెలిపించింది . కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని నిరూపించింది . అర్హులైన నిరుపేదలకు కూలగొట్టిన స్థలంలోనే ఇంటి పట్టాలను మంజూరు చేస్తూ ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలతో ఇంటిని నిర్మించడం చాలా సంతోషకరంగా ఉందని మన ప్రియతమ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ఖమ్మం మంత్రులు బట్టి , తుమ్మల , పొంగులేటి కార్యచరణ చేపట్టి పేదల ఇంటికాలను నెరవేర్చారని పేర్కొన్నారు . హైడ్రామాను క్రియేట్ చేసి ప్రతిపక్ష నాయకులు ఎన్ని ఆటలు ఆడిన దానిని ఛేదించుకుంటూ మన ముగ్గురు మంత్రులు పేదల పక్షాన నిలబడ్డారు . భూదాన భూమి సమస్యలను గత టిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించిందని అన్నారు . ప్రతిపక్ష రాజకీయ పార్టీలు , కుల సంఘల నాయకులు వారి రాజకీయ పలుకుబడి కొరకు ఎన్నో ఎత్తుగడలు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం మీద బురద చల్లే ప్రయత్నం చేశారు కొంతమంది సోషల్ మీడియాను వేదికగా చేసుకుని అదే పనిగా

# బరువైన బాధ్యత ను నమ్మకంతో సీఎం తో కలిసి కవ్వంపల్లి సత్యనారాయణ పై పెట్టాము

## మహేష్ కుమార్ గౌడ్

పీసీసీ బలోపేతం కావాలనే ఉద్దేశ్యం తో కవ్వంపల్లి కి పదవి

దళిత వాదంతో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం

ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అండగా ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్

రెడ్డికి సీఎం,బిసికి పీసీసీ అధ్యక్ష పదవి, దళితులు డిప్యూటీ సీఎం, స్పీకర్ పదవి,నాలుగు మంత్రి పదవులు కేవలం కాంగ్రెస్ లో మాత్రమే సాధ్యం

90 ఏళ్ల తర్వాత కుల సర్వే చేసి అఫిషియల్ డాక్యుమెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది

క్లిష్ట సమయాల్లో దళితులు కాంగ్రెస్ పార్టీ కి అండగా నిలిచారు

దళితులకు, ఆదివాసీలకు, బీసీలకు సముచిత స్థానం

కెసిఆర్ రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల అప్పులో ముంచి పోయారు

17 శాతం ఉన్న ఎస్సీలకు 5 ముఖ్యమైన స్థానాలు ఇచ్చాం

రాబోయే పదవుల పంపకాల్లో ఎస్సీలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తాం

రాజయ్యను అర్ధరాత్రి డిప్యూటీ సీఎం పదవి నుంచి కేసీఆర్ ఎలా తొలగించారో గుర్తు చేస్తున్నా



సభ్యత్వ కార్యక్రమంలో రోజుకు 100 మంది చేరేలా కృషి చేయాలి

100 సీట్లతో కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తామని ధీమా

బిఆర్ఎస్ నాలుగు ముక్కలు అయ్యింది

తెలంగాణలో బీజేపీకి చోటు లేదు

ఎస్సీ డిపార్ట్మెంట్ ను శక్తి వంతంగా తయారు చేయాలని కవ్వంపల్లికి సూచిస్తున్న

రాబోయే ఎన్నికల్లో ఎస్సీ తరపున కవ్వంపల్లికి సూచించిన వారికి ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లూ

# నేడు ఖమ్మంలో మంగళ్య షాపింగ్ మాల్ ఘన ప్రారంభం












**ఖమ్మం ప్రతినిధి మార్చి 12 (ప్రజాబలం)** తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాలలో 29 బ్రాంచి లతో వస్త్ర ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న మంగళ్య షాపింగ్ మాల్ ఖమ్మం నగరంలో కొత్త 30వ బ్రాంచ్‌ను నేడు ఘనంగా ప్రారంభించబోతోంది ఆధునిక ఫ్యాషన్ ట్రెండ్స్‌కు అనుగుణంగా ఖమ్మం నగర ప్రజలకు ఇప్పటివరకు చూడని లేటెస్ట్ డిజైన్లు విభిన్న మోడల్స్‌తో ఈ షాపింగ్ మాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది పెళ్లిళ్ల శుభకార్యాలు పండుగలు వంటి ప్రత్యేక సందర్భాలకు అవసరమైన అన్ని రకాల వస్త్రాలను ఒకే చోట అందించేలా ఈ మాల్‌ను ఏర్పాటు చేశారు పెళ్లికూతురు పెళ్లికొడుకు కోసం ప్రత్యేకంగా రూపొందించిన వెడ్డింగ్ కలెక్షన్లు, మహిళలు, పురుషులు, యువత, పిల్లల కోసం వేలాది రకాల ఆధునిక ఫ్యాషన్ దుస్తులు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందించడం మంగళ్య షాపింగ్ మాల్ ప్రత్యేకతగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు ఖమ్మం నగర చరిత్రలోనే అత్యాధునిక వసతులతో, విస్తృత స్థాయిలో ఏర్పాటైన ఈ షాపింగ్ మాల్ ప్రజలకు కొత్త షాపింగ్ అనుభూతిని అందించనుంది ప్రారంభోత్సవానికి ముందే నగరమంతా ఆకట్టుకునే విధంగా హోర్డింగ్స్ బ్యానర్లు సోషల్ మీడియా ప్రచారంతో మంగళ్య షాపింగ్ మాల్ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తోంది. దీంతో ఖమ్మం ప్రజల్లో ఈ మాల్ ప్రారంభంపై ఆసక్తి పెరిగింది నేడు ప్రముఖ సినీ నటి అందాల తార శ్రీలీల చే జరగనున్న ఘన ప్రారంభోత్సవ కార్యక్రమానికి నగర ప్రముఖులు వ్యాపారవేత్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి లేటెస్ట్ ఫ్యాషన్ కలెక్షన్లను వీక్షించాలని నిర్వాహకులు ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు కాసం మల్లికార్జున్ కాసం నమశ్శివాయ కాసం కేదారినాథ్ కాసం శివప్రసాద్ పుల్లూరు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొంటారు

## ప్రజా పాలన,- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ







**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 12 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తున్న, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల, కార్యచరణ కార్యక్రమంలో, భాగంగా, సంగారెడ్డి జిల్లా కంది, మండల కేంద్రంలో ఎల్ ఎన్ కన్వెన్షన్ సెంటర్ లో, నిర్వహించిన, ప్రజా ప్రతినిధుల అవగాహన కోసం ఏర్పాటుచేసిన, ప్రత్యేక కార్యక్రమంలో, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డా, సంజీవరెడ్డి, టీజీఐఐసీ చైర్ పర్సన్, నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ పి,ప్రావిణ్య, జిల్లాకు చెందిన ప్రతినిధులు, ఇటీవల నూతనంగా ఎన్నికైన పురపాలక సంఘం చైర్మన్ లు, వైస్ చైర్మన్లు, సర్పంచులు,కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు, ఈ

## అనారోగ్యానికి గురైన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్ ను పరామర్శించిన టి.డ.బ్ల్యూ.జే.ఎఫ్ హెచ్ 2843 జిల్లా నాయకులు



**ఖమ్మం ప్రతినిధి మార్చి 12 (ప్రజాబలం)**ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్ అనారోగ్యంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్ 2843) నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న నాయకులు త్వరగా కోలుకుని మళ్లీ తన బాధ్యతల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు టి సంతోష్ చక్రవర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, జిల్లా సహాయ కార్యదర్శి వేముల కొండ రమేష్ ,జిల్లా ఈసీ మెంబర్ వీరబాబు,నగర అధ్యక్షుడు గంటేలకుమార్, నగర కార్యదర్శి కప్పల మధు, తదితరులు పాల్గొన్నారు

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎండి వై పాషా







**ఖమ్మం ప్రతినిధి మార్చి 12 (ప్రజాబలం)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రఘునాథపాలెం మండలం పంగిడి గ్రామంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఈ రోజు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమం ద్వారా హిందూ--ముస్లిం సోదరభావాన్ని ప్రతిబింబిస్తూ గ్రామ ప్రజలు ఐక్యతతో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పంగిడి గ్రామ సర్పంచ్ మస్జిద్ అధ్యక్షులు ఎండి వై పాషా ఉపసర్పంచ్ వార్డు మెంబర్లు హాజరయ్యారుఅలాగే మాజీ సర్పంచ్ రాజబలి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు సలీం అన్వర్ మీరా ఆర్.ఎం.పి మస్జిద్ మౌలానా మరియు ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఇఫ్తార్ విందు ద్వారా గ్రామంలో సామరస్య వాతావరణం నెలకొల్పుతూ హిందూ--ముస్లిం సోదరభావాన్ని మరింత బలపరిచారు

# మోడల్ కాలనీ గా వెలుగుమట్లను తీర్చిదిద్దుతాం మంత్రి తుమ్మల

### ఉగాది లోపు విద్యుత్ సరఫరా పనులు పూర్తి
### పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా చర్యలు
### వెలుగుమట్ల భూదాన్ భూములలో 38 ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**ఖమ్మం మార్చి 12 (ప్రజాబలం బ్యూరో)** తెలంగాణ రాష్ట్రంలోనే మోడల్ కాలనీగా వెలుగుమట్లను తీర్చి దిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం వెలుగుమట్ల భూదాన్ భూములలో 38 ఇండ్ల నిర్మాణ పనులకు ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ పేదరికం ఆసరా చేసుకొని ధనార్జన కోసం దళారులను అడ్డుపెట్టి ఇతర జిల్లా, రాష్ట్రాల వారిని రెచ్చగొట్టి ఫేక్ డాక్యుమెంట్ లతో భూమి పేదలకు మోసపూరితంగా అప్పగించారని తెలిపారు. 1953 లో ఆసామి 31 ఎకరాల 7 గుంటల భూమి దానం చేశారని తెలిపారు గత 8 సంవత్సరాల కాలంలో అనేక సమస్యలు పేదలు ఎదుర్కొన్నారని, త్రాగునీటి, విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పన లేకుండా బాధలు పడ్డారని తెలిపారు. కరెంట్, మంచి నీరు ప్రతి అంశానికి డబ్బులు డిమాండ్ చేస్తూ మాఫియా నడిపించారని మంత్రి తెలిపారు. పేదలను దిన దిన గండం నుంచి కాపాడాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించిందని అన్నారు. భూదాన్ భూములు ఆక్రమించు కోవాలని సిసిఎల్ఏ ఇచ్చిన ఆదేశాల ప్రకారం కూల్చివేతలు జరిగాయని అన్నారు. మోడల్ కాలనీగా వెలుగు మట్లను తీర్చి దిద్దుతామని, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించిన తల్లి సోనియాగాంధీ పుట్టిన రోజు డిసెంబర్ 9 నాటికి కాలనీ పూర్తి చేస్తామని తెలిపారు. పేదలకు పంచిన తర్వాత మిగిలిన భూమిలో స్కూల్, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. నిరుపేదలకు సున్నా వడ్డీతో రుణాలు అందిస్తామని తెలిపారు. పేదలకు ఇంటి నిర్మాణంలో హౌసింగ్ శాఖ సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. వెలుగుమట్ల లేఔట్ లో కరెంటు పోల్స్, విద్యుత్ సరఫరా పనులు యుద్ధ ప్రాతిపదికన ఉగాది లోపు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి పైప్ లైన్ పనులు చేపట్టాలన్నారు దళారులకు ఎవరు ఎంత డబ్బులు ఇచ్చారు వివరాలు పోలీసు అధికారులకు అందించాలని అన్నారు. ప్రజలను మోసం చేసిన ఎవరిని విడిచి పెట్టే సమస్య లేదని కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రిహెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, హౌజింగ్ పిడి శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు



# మంత్రి తుమ్మలను కలిసిన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ



**ఖమ్మం మార్చి 12 (ప్రజాబలం బ్యూరో)** ఖమ్మం తెలంగాణ రాష్ట్ర చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు గారిని ను నూతనంగా నియమితులైన రాష్ట్రశీలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ గారు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈరోజు తుమ్మల గారి క్యాంపు కార్యాలయంలో ఆమె కలిశారు. ఈ సందర్భంగా ఆమెను శాలువతో వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు గారు సత్కరించారు. రాష్ట్రశీలో మహిళా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, డీసీసీ ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గ ప్రసాద్. సాదు రమేష్ రెడ్డి. తుపాకుల ఎలగొండ స్వామి తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ కళాశాలను సందర్శించిన కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ తంగళ్ళపల్లి, మార్చి – 12(ప్రజాబలం ప్రతినిధి)**తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామ శివారులోని డా.బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలను కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని పలు విభాగాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ముందుగా కళాశాలలోని సాయిల్ సైన్స్, ఎంటమాలజీ, జెనెటిక్స్, ప్లాంట్ బ్రీడింగ్ విభాగాన్ని సందర్శించిన కలెక్టర్, అక్కడ నిర్వహిస్తున్న మట్టి, నీటి నమూనాల విశ్లేషణ విధానాలు, హాని కలిగించే కీటకాలు, వాటి నివారణ పద్ధతులపై అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు.పంటల మెరుగైన రకాలను అభివృద్ధి చేయడానికి చేపడుతున్న పరిశోధన కార్యక్రమాలపై అధ్యాపకులు, విద్యార్థులు కలెక్టర్ కు వివరించారు.మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి కళాశాలలో అందుతున్న వసతులు, మౌలిక సదుపాయాల కల్పన గురించి ఆరా తీశారు.సందర్శనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, కళాశాల అసోసియేట్ డీన్ సునీత దేవి, తదితరులు ఉన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష జరిమానా

## ప్రతిజ్ఞలో పాల్గొన్న మద్యం ప్రియులు






**ప్రజాబలం ప్రతినిధి( వేములవాడ మార్చి 12)** వేములవాడ పట్టణంలోని డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిని పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ వేములవాడ లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని వారి ప్రాణాలు కాకుండా వారిపై ఆధారపడుతున్న కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని వాహనం నడపాలని మద్యం సేవించి వాహనం నడిపే వ్యక్తికే కాకుండా ఇతరులకు ప్రమాదం వాటిల్లే ప్రమాదం ఉందని అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి, ప్రతిజ్ఞ చేయించి ఎనిమిది మందికి జైలు శిక్ష 16 మందికి జరిమానాలు వేధించడం జరిగిందని వారందరూ తోడు ప్రతిజ్ఞ చేయించామని వేములవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ అన్నారు.

## ఆసిఫాబాద్ పట్టణంలో ఇఫ్తార్ విందుకు హాజరైన

## ఆత్రం సుగుణక్క సుగుణక్క



**ప్రజాబలం కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 11 :** ఆసిఫాబాద్ పట్టణంలోని రోజ్ గార్డెన్‌లో ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విట్టల్,జిల్లా కలెక్టర్ కె.హరిత,కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి అజ్మీర శ్యామ్ నాయక్,మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ ఇరుకుల మంగ, మాజీ డీసీసీ అధ్యక్షులు విశ్వ ప్రసాద్ రావు,కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,పలువురు



మత పెద్దలతో కలిసి సుగుణక్క ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ రంజాన్ మాసం పరస్పర ప్రేమ,సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సామరస్యంతో కలిసి ముందుకు సాగాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న

## ఎమ్మెల్సీ దండే విఠల్



**ప్రజాబలం ఆసిఫాబాద్ కొమురంభీమ్ జిల్లా ప్రతినిధి మార్చ్ 12 :** ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికను అమలు చేస్తున్నదన్నారు. గ్రామాలలో పారిశుధ్యం, తాగునీరు, విద్య, ఆరోగ్యం, పచ్చదనం, మౌలిక వసతులు వంటి అంశాలపై స్పష్టమైన లక్ష్యాలతో 99 రోజుల ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజల సమస్యలను గుర్తించి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు ఈ కార్య క్రమానికి జిల్లా అధికారులు ప్రజా

## పాఠశాలలు, ఆస్పత్రులకు అంతరాయం లేకుండా ఎల్పీజీ సరఫరా

## ఎల్పీజీ సిలిండర్లు బ్లాక్ మార్కెట్ కు వెళ్లకుండా నిఘా

## సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి గురువారం నాడు ఆరవ జిల్లా కలెక్టర్ల సమావేశం కొనసాగింది. ఇరాన్ యుద్ధ ప్రభావం నేపథ్యంలో కలెక్టర్ల సమావేశంలో ఎల్పీజీ నిల్వలు, సరఫరాపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఎల్పీజీ నిల్వల స్టేటస్ అధికారులు వివరించారు. ప్రస్తుతానికి ఎలాంటి ఇబ్బంది లేదని పౌరసరఫరాల శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ వివరించారు.

ఎల్పీజీ సహా వివిధ ఉద్యాన ఉత్పత్తుల మార్కెట్ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేయడానికి మంత్రులతో కమిటీని నిర్ణయించారు.

మంత్రుల కమిటీలో నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్ సభ్యులుగా వుంటారు. ఆర్టీజీఎస్ నుంచి ఆయా శాఖల అధికారుల నిరంతరం మానిటర్ చేస్తూ ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ పాఠశాలలు, ఆస్పత్రులకు అంతరాయం లేకుండా ఎల్పీజీ సరఫరా జరగాలి. ప్రస్తుతం ఎక్కడా కొరత లేదు. కేంద్రంతో మాట్లాడి ఇబ్బందులు రాకుండా చూడాలి. యుద్ధ ప్రభావంతో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే తక్షణం చక్కదిద్దేదేలా చర్యలు తీసుకోవాలి. గుడ్లు, అరటి లాంటి ఉత్పత్తులకు ప్రత్యామ్నాయ మార్కెట్లను జిల్లా కలెక్టర్లు చూడాలి. ఎలాంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కోనేలా అప్రమత్తంగా ఉండాలి. ఎల్పీజీ సిలిండర్లు బ్లాక్ మార్కెట్ కు వెళ్లకుండా నిఘా పెట్టాలని అన్నారు.ఎల్పీజీ కనెక్షన్లు, నిల్వలపై వివరాలివి:రాష్ట్రంలో 1.61 కోట్ల డొమెస్టిక్ గ్యాస్ కనెక్షన్లు, 10 లక్షల కమర్షియల్ కనెక్షన్లు.హెచ్ పీసీఎల్, ఐఓసీఎల్, బీపీసీఎల్ సహా వివిధ కంపెనీల నుంచి గ్యాస్ సరఫరా.రోజూ 4 వేల మెట్రిక్ టన్నుల గ్యాస్ డిమాండ్వివిధ గ్యాస్ కంపెనీల వద్ద ప్రస్తుతం 21505 మెట్రిక్ టన్నుల గ్యాస్ నిల్వలు.

## చింతలమానేపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా

## డబ్బుల నానయ్య ఏకగ్రీవ ఎన్నిక



**ప్రజాబలం కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 12 :** చింతలమానేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా డబ్బుల నానయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గురువారం కుమురం భీం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.శాలువాతో ఘన సన్మానం జిల్లా కాంగ్రెస్ పార్టీ (డీసీసీ) అధ్యక్షురాలు సుగుణక్క,ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సిడెం గణపతి సమక్షంలో డబ్బుల నానయ్య పేరును ఖరారు చేశారు. ఈ సందర్భంగా వారు నానయ్యను శాలువాతో కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ బలోపేతానికి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని వారు సూచించారు.ఈ సందర్భంగా డుబ్బుల నానయ్య మాట్లాడుతు

పార్టీ బలోపేతమే లక్ష్యం అని డుబ్బుల నానయ్యఅధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం మాట్లాడుతూ...తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానానికి,జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి రెడ్డి మండల జిల్లా స్థాయి ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్లూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామసభ సర్పంచ్ పరుశురాం



**వికర్మ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 12(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పట్లూర్ గ్రామపంచాయతీ లో నేడే గ్రామసభ13-03-2026 శుక్రవారం ఉదయం:10.00 గంటలకు పట్లూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బానోతు పరుశురాం అధ్యక్షతన గ్రామసభసమావేశం కలదు. కావున ఇట్టి సమావేశంకు గ్రామ పంచాయతీ పాలక వర్గం సభ్యులు ఇ పుర: ప్రముఖులు, గ్రామ స్థాయి అధికార అనధికారులు, మహిళ సంఘాల సభ్యులు మరియు గ్రామ ప్రజలు హాజరు కావాలని గ్రామ సర్పంచ్ పరుశురాం కోరడమైనది.

## డీ.సీ.ఎం ఎస్ వైస్ చైర్మన్,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు.

## కొమురం మాంతయ్య కాంగ్రెస్ లో చేరిక



**ప్రజాబలం కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 12 :** కౌటాల మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొమురం మాంతయ్య బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,సర్పంచ్ వసాకే బందు వీర్దండి,గురుడుపేట సర్పంచ్,ఉప సర్పంచ్, కాళిదాస్,కన్కి సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్,అభిలాష్ ఉప సర్పంచ్ బి ఆర్ ఎస్ నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ లో చేరారు.డీసీసీ చైర్మన్ ఆత్రం సుగుణక్క,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టి లో చేరినారు.అనంతరం కొమురం మాంతయ్య మాట్లాడుతూ...బి ఆర్ ఎస్ పార్టీ లో ఎన్నో ఏళ్ల నుండి వున్నాను సిర్పూర్ నియోజకవర్గం కానీ ఎలాంటి అభివృద్ధి జరగలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులకు ఆకార్షితుడనై నేడు పార్టీలో చేరాను,పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేతనని ఆయన అన్నారు.విరితో పాటు బి ఆర్ ఎస్ నాయకులు,ఉప సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు ఉన్నారు.

## ముస్లింల సంక్షేమానికి పెద్దపీట : మంత్రి పొంగులేటి

## ఏదులాపురంలో ఘనంగా ఇఫ్తార్ విందు







**ఏదులాపురం మున్సిపాలిటీ ప్రతినిధి మార్చి 12 (ప్రజాబలం)**ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, ప్రతి ముస్లిం కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న 'మస్జిద్ ఏ ఉమర్'లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణకు, భక్తిభావానికి, మానవత్వానికి నిదర్శనం అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ముస్లిం మైనార్టీల రక్షణకు, వారి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మైనార్టీ సోదరులందరికీ నా ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్నాను అని ఆయన వ్యాఖ్యానించారు

# ఇకపై ప్రభుత్వ శాఖలకు ఈవీ వాహనాలే

## సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ ప్రభుత్వ శాఖలు ఇకనుంచి తప్పనిసరిగా ఎలక్ట్రిక్ వాహనాలను (ఇఎ) మాత్రమే కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కాలుష్య రహిత రవాణా వ్యవస్థ లక్ష్యంగా పని చేయాలని చెప్పారు.

కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని ప్రభుత్వ శాఖలు అద్దెకు తీసుకునే వాహనాలు సైతం ఈవీలే ఉండాలని తెలిపారు. రవాణా శాఖలోని మాన్యువల్ విధానాలకు స్వస్తి చెప్పాలని, మొత్తం ఆన్లైన్లోనే కార్యకలాపాలు కొనసాగించాలని ఆదేశించారు.

ముఖ్యమంత్రి రవాణా శాఖ అంశాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఆర్టీవో కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగడానికి వీల్లేదని, వెంటనే సొంత భవనాల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంచాలని, ప్రజల్లో చైతన్యం తేవడానికి షార్ట్ ఫిల్ము ప్రదర్శించాలని సూచించారు. శంషాబాద్ సమీపంలో హైస్పీడ్ రైలు కారిడార్ ప్రారంభమయ్యే ప్రాంతంలో అధునాతన బస్ టెర్మినల్కు స్థలం కేటాయిస్తామని, అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# రికార్డుల ర్యాపిడో... రోజుకు 10 లక్షల రైడ్లు

హైదరాబాద్, మార్చి 12, భారతదేశంలో అతిపెద్ద, అందుబాటు ధరల మొబిలిటీ ప్లాట్‌ఫామ్‌గా ఎదిగిన ర్యాపిడో ఇప్పుడు హైదరాబాద్ నగరంలో మెట్రో ప్రయాణాలకు కీలక భాగస్వామిగా మారుతోంది. నగరంలో ప్రయాణించే ప్రజలు తమ రోజువారీ ప్రయాణాలను సులభంగా పూర్తి చేసుకునేందుకు రాపిడో మొదటి మైలు, చివరి మైలు ప్రయాణాలను కలిపే ముఖ్యమైన సేవగా నిలుస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో రోజుకు సుమారు 1.5 లక్షలకుపైగా రాపిడో రైడ్లు మెట్రో స్టేషన్లతో అనుసంధానమై జరుగుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. ప్రయాణికులు తమ ఇంటి నుండి మెట్రో స్టేషన్‌కు చేరుకోవడానికి లేదా మెట్రో స్టేషన్ నుంచి తమ గమ్యస్థానానికి చేరుకోవడానికి రాపిడో బైక్‌లు, ఆటోలను విస్తృతంగా వినియోగిస్తున్నారని తేలింది. అంతేకాకుండా, రాపిడో యాప్ ద్వారా రోజుకు దాదాపు 30,000 మెట్రో టికెట్లు బుక్ అవుతున్నాయి. ఇది నగరంలో సమగ్ర పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్‌పై ప్రజల్లో పెరుగుతున్న ఆసక్తిని చూపిస్తోంది. రాపిడో కేవలం ఒక యాప్ మాత్రమే కాదు, హైదరాబాద్ ప్రజా రవాణా వ్యవస్థలో ఒక కీలక భాగమైపోయింది.రాపిడో సహ వ్యవస్థాపకుడు పవన్ గుంటుపల్లి మాట్లాడుతూ, నగర రవాణా వ్యవస్థ సజావుగా పనిచేయాలంటే ప్రయాణం సులభంగా, నిరంతరంగా ఉండాలని తెలిపారు. హైదరాబాద్‌లో ప్రయాణికులు మెట్రో ప్రయాణాన్ని రాపిడో బైక్‌లు, ఆటోలతో కలిపి వేగంగా, సమయపాలనతో ప్రయాణిస్తున్నారని చెప్పారు. ఒకే ప్లాట్‌ఫామ్ ద్వారా బహుళ రవాణా విధానాలను సులభంగా వినియోగించుకునేలా చేయడం తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో మొత్తం కలిపి రోజుకు 10 లక్షలకు పైగా రాపిడో రైడ్లు నమోదవుతున్నాయట. దీంతో నగర పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ నెట్‌వర్క్‌కు మద్దతు ఇస్తున్న ప్రముఖ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో రాపిడో ఒకటిగా నిలుస్తోంది. ప్రయాణికులకు సౌకర్యం, సమయ ఆదా ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. ఇకపై ప్రయాణాన్ని ప్లాన్ చేయడానికి వేర్వేరు యాప్‌లను ఉపయోగించాల్సిన అవసరం లేకుండా, ఒకే యాప్‌లో టికెట్ బుకింగ్‌తో పాటు రైడ్ సదుపాయం అందుబాటులో ఉండటం మెట్రో ప్రయాణాన్ని మరింత అలవాటుగా మారుస్తోంది.దీనికి అనుగుణంగా రోజువారీ వినియోగ ధోరణులు కూడా మారుతున్నాయి. హైదరాబాద్‌లో జరిగే మొత్తం రాపిడో రైడ్లలో దాదాపు సగం రైడ్లు కార్యాలయాలు, కళాశాలల పీక్ అవర్స్‌లోనే జరుగుతున్నాయి. ఇది రాపిడో సేవలు సాధారణ రవాణా కంటే రోజువారీ ప్రయాణానికి అవసరమైన మౌలిక వసతులుగా మారుతున్నాయని సూచిస్తోంది. భవిష్యత్తులో హైదరాబాద్ మెట్రో విస్తరిస్తున్న నేపథ్యంలో రాపిడో నగరంలోని ఇళ్లు, వీధులు, మెట్రో స్టేషన్లను కలిపే కీలక కనెక్టివిటీ లేయర్‌గా మరింత ప్రాధాన్యం పొందే అవకాశముంది.

# కొత్త ప్రభుత్వం..స్నేహగీతం

ఢాకా, మార్చి 12, (న్యూస్ పల్స్) బంగ్లాదేశ్‌లో పరిస్థితులు మారుతున్నాయి. భారత వ్యతిరేకత క్రమంగా తగ్గుతోంది. భారత్‌తో సఖ్యతగా ఉంటూ కలిసి పనిచేయకుంటే ఇబ్బందని కొత్త ప్రభుత్వం భావిస్తోంది. మహ్మద్ యూనస్ పాలించిన 18 నెలల పాలన నెమ్మదిగా మారుతోంది. బంగ్లాదేశ్ అంతర్గత అవసరాలు, గల్ఫ్ యుద్ధం వల్ల కలిగిన పరిస్థితుల కారణంగా బంగ్లాదేశ్‌లో మార్పు కనిపనిస్తోంది.డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఇంటలిజెన్స్ మేజర్ జనరల్ కైసర్ రసూల్ చౌదరి హఫీజు ఉర్ రహ్మాన్ ఇటీవల భారత్‌కు వచ్చి రా చీఫ్ పరాగ్ జైన్, లెఫ్టినెంట్ జనరల్ ఆర్ఎస్ రమణ్‌లతో సమావేశమయ్యారు. చర్చల వివరాలు బయటపడలేదు. ఇది రక్షణ, ఇన్‌టెలిజెన్స్ సహకారానికి సూచిక.బంగ్లా ఆర్మీలో జమాతే ఇస్లామ్ ప్రభావాన్ని తొలగించేందుకు యూనస్ అనుకూలులను రిటైర్ చేశారు. పోలీస్ విభాగాన్ని పునరుద్ధరిస్తున్నారు. జమాత్ అల్లర్లలో 3,500 మంది పోలీసుల సజీవ దహనానికి విచారణ జరుగనుంది. దీంతో మహ్మద్ యూనిస్, జమాతే ఇస్లామ్ అనుకూలులు ఆందోళన చెందుతున్నారు.ఐఎస్ఐ ఏజెంట్ల చొరబాటు, హిందువులపై దాడులు తగ్గుతున్నాయి. లా అండ్ ఆర్డర్ క్రమబద్ధీకరణకు చర్యలు. ఉస్మాన్ హాదీ హత్య కారకులు బెంగాల్‌లో పట్టుబడ్డారు. వారిని భారత్ బంగ్లాదేశ్‌కు అప్పగించింది. ఈ హత్య వెనుక మహ్మద్‌యూనస్ ఉన్నట్లు ప్రచారం జరిగింది. ఎన్నికలు వాయిదా వేయడానికి ఈ హత్య చేయించినట్లు సమాచారం.గల్ఫ్ యుద్ధం చమురు సరఫరాను ఆపేసింది. ఆర్మూజ్ జలసంధి మూసుకుపోయింది. బంగ్లాదేశ్‌లో చమురు నిల్వలు అడుగంటాయి. దీంతో దిక్కుతోచని స్థితి నెలకొంఆది. దీంతో బంగ్లాదేశ్ 1.8 లక్షల టన్నుల డీజిల్ సహాయం భారత్‌ను కోరింది. గల్ఫ్‌లో పనిచేసే బంగ్లాదేశీయుల డబ్బు ఆగిపోయింది.కొత్త ప్రభుత్వం భారత్‌తో సఖ్యతే మంచిదని భావిస్తోంది. పాక్ అనుకూల ఎలిమెంట్స్ ఏర్పడే అవకాశం. యూనస్ తప్పుల సరిదిద్దేందుకు చర్యలు. ఆర్థిక సహాయం, రక్షణ సహకారంతో రిలేషన్స్ మెరుగుపడతాయి.

# స్పీకర్ నిర్ణయం పై గుర్రు.. గుర్రు...

హైదరాబాద్, మార్చి 12 తెలంగాణ రాజకీయాల్లో నైతిక విలువలు ఇప్పుడు ఒక 'జోక్'గా మారిపోయాయి. ప్రజాస్వామ్యంలో ఓటరు తీర్పును గౌరవించాల్సిన ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ ప్రలోభాలకో , వ్యక్తిగత ప్రయోజనాలకో తలొగ్గి పార్టీలు మారడం పరిపాటిగా మారింది. అయితే, ఈ ఫిరాయింపుల కంటే దారుణమైన విషయం ఏమిటంటే.. తాము పార్టీ మారలేదని, ఇంకా పాత పార్టీలోనే ఉన్నామని ఆయా నాయకులు బుకాయించడం. ప్రజల కళ్లకు స్పష్టంగా కనిపిస్తున్న వాస్తవాలను కప్పిపుచ్చుతూ ఆడుతున్న ఈ దేవతా వస్త్రాల నాటకం రాజకీయ పతనానికి పరాకాష్టగా నిలుస్తోందన్న అభిప్రాయం వినిపిస్తోంది. పదిమంది ఎమ్మెల్యేలు కండువా మార్చి కాంగ్రెస్‌లో చేరిన విషయం రాష్ట్రవ్యాప్తంగా అందరికీ తెలుసు. వారు కాంగ్రెస్ వేదికలపై కనిపించారు, ప్రభుత్వ నిర్ణయాల్లో భాగస్వాములయ్యారు. రాజకీయంగా ఆ పార్టీ విజయం కోసం పని చేశారు. కానీ, సాంకేతిక అంశాలను సాకుగా చూపిస్తూ వారెవరూ పార్టీ మారలేదని స్పీకర్ కార్యాలయం ప్రకటించడం సామాన్య ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి గెలిచి, కాంగ్రెస్ తరపున ఎంపీగా పోటీ చేసిన దానం నాగేందర్ వంటి వారు కూడా పార్టీ మారలేదని చెప్పడం ప్రజాస్వామ్య స్ఫూర్తిని పరిహసించడమేనన్న అభిప్రాయం సహజంగానే వస్తోంది. చట్టంలోని లొసుగులను వాడుకుని అనర్హత వేటు నుంచి తప్పించుకోవచ్చు కానీ, ప్రజా కోర్టులో ఎలా సమర్థించుకుంటారన్న ప్రశ్న వస్తోంది. ఈ ఫిరాయింపుల పర్వంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి వ్యవహారం మరో ఆసక్తికర మలుపు. కాంగ్రెస్‌లో చేరినప్పటికీ, స్థానిక నాయకత్వం నుంచి ఎదురైన తీవ్ర వ్యతిరేకత, పార్టీలో ఇమడలేక పోవడం వంటి కారణాలతో ఆయన మళ్లీ వెనక్కి తగ్గాల్సి వచ్చింది. ఇది కేవలం ఒక్క ఎమ్మెల్యే సమస్య మాత్రమే కాదు, ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నప్పుడు క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్ , ఓటర్ల మనోభావాలను అధికార పార్టీ ఎంతలా విస్మరిస్తుందో చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ. అనుకోవచ్చు. జగిత్యాలలోనూ సమస్య తీవ్రంగా ఉంది. ఫిరాయింపులు ఉన్న అన్ని చోట్లా ఇదే సమస్య. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ అనర్హత వేటు చట్టం ఉద్దేశం ఫిరాయింపులను అరికట్టడం. కానీ, నేటి రాజకీయాల్లో ఆ చట్టమే ఫిరాయింపుదారులకు రక్షణ కవచంగా మారుతోంది. మేము పార్టీ మారలేదు, కేవలం ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నాం అనే సాకులు నైతికంగా పతనమైన నాయకత్వానికి నిదర్శనం. ధైర్యంగా పార్టీ మారినట్లు చెప్పుకోలేని స్థితిలో ఉన్న ఈ ప్రజాప్రతినిధులు, రేపు ఎలా ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడుగుతారనేది పెద్ద ప్రశ్న. తమ ఓటును వస్తువుగా మార్చి, అంగడిలో సరుకులా పార్టీలను మారుతున్న నేతలను ప్రజలు ఎల్లకాలం సహిస్తారని అనుకోవడం భ్రమ. చట్టం ముందు గెలిచినా, ప్రజల మనసుల్లో వీరు 'అనర్హులు'గానే ముద్ర పడిపోతున్నారు. గతంలో ఫిరాయింపులను ప్రోత్సహించిన పార్టీలు కాలక్రమేణా భారీ మూల్యాన్ని చెల్లించుకున్న చరిత్ర మన కళ్లముందే ఉంది. ఇప్పుడు తెలంగాణలో జరుగుతున్న ఈ విలువల లేని రాజకీయం భవిష్యత్తులో తీవ్ర పరిణామాలకు దారితీసే అవకాశం ఉంది.

# ఇంటర్నెట్ పై ట్యాక్స్...

హైదరాబాద్, మార్చి 12, స్మార్ట్‌ఫోన్ యూజర్లు, ఇంటర్నెట్ ప్రియులకు కేంద్ర ప్రభుత్వం పెద్ద షాక్ ఇచ్చేందుకు రెడీ అవుతోంది. ఇంటర్నెట్ డేటా వాడకంపై కొత్తగా ట్యాక్స్ వేసే ఆలోచనలో కేంద్ర సర్కార్ ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. జనవరి నెలలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన టెలికాం రివ్యూ మీటింగ్‌లో ఈ ప్రతిపాదన తెరపైకి వచ్చినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు ప్రజల్లో స్క్రీన్ అడిక్షన్‌ను తగ్గించాడానికి ఈ దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి.ఒక అంచనా ప్రకారం గత ఆర్థిక సంవత్సరంలో 229 బిలియన్ జీబీల డేటాను జనాలు వాడేశారు. ఈ లెక్కన ప్రతి జీబీ వాడకంపై ఒక్క రూపాయి చొప్పున ట్యాక్స్ వేసినా.. ఏటా ప్రభుత్వ ఖజానాకు దాదాపు 22 వేల 900 కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. ప్రస్తుతం టెలికాం సేవలపై 18 శాతం ఊూ కడుతున్నాం. ఈ కొత్త ట్యాక్స్ వస్తే అది సామాన్యుల జేబులకు అదనపు భారం కానుంది. ఒక నిర్దిష్ట డేటా లిమిట్ దాటిన తర్వాతే ఈ ట్యాక్స్ పడుతుందనే ప్రచారం జరుగుతున్నా..అలాంటి స్లాబ్ సిస్టమ్‌పై ఇంకా ఎలాంటి క్లారిటీ లేదు. అసలు ఈ ట్యాక్స్ అమలు ఎంతవరకు సాధ్యం అన్నదానిపై సాధ్యాసాధ్యాలను స్టడీ చేయాలని టెలికాం డిపార్ట్‌మెంట్‌ను కేంద్రం ఆదేశించింది. ఈ ట్యాక్స్ వసూలు విధానంపై సెప్టెంబర్ 2026 నాటికి టెలికాం శాఖ..ప్రభుత్వానికి పూర్తి స్థాయి రిపోర్ట్ ఇవ్వనుంది.

# అన్నమయ్య జిల్లా పోలీస్ శాఖలో భారీ అవినీతి

## 15 మంది సిబ్బంది సస్పెన్షన్

క్రమశిక్షణకు మారుపేరైన పోలీస్ శాఖలో ఒక అవినీతి తిమింగలం చేసిన పని జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అన్నమయ్య జిల్లా కేంద్ర పోలీస్ కార్యాలయం (ఆఖూ)లో జరిగిన భారీ ఆర్థిక అవకతవకలపై విచారణ పూర్తి చేసిన ఎస్పీ ధీరజ్ ప్రధాన నిందితుడితో సహా మొత్తం 16 మంది సిబ్బందిని సస్పెండ్ చేస్తూ బుధవారం సంచలన ఉత్తర్వులు జారీ చేశారు.

రూ. 37 లక్షల నిధుల మళ్లింపు

అన్నమయ్య జిల్లా ఏర్పడిన 2022 సంవత్సరం నుంచి రాయచోటి లోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న జయ కుమార్ రెడ్డి ఈ అక్రమాలకు ప్రధాన సూత్రధారి. సాటి సిబ్బందికి ఆదర్శంగా ఉండాల్సిన అతను, వారి జీతాల పైనే కన్నేశాడు. వ్యవస్థలో ఉన్న లోటుపాట్లను ఆసరాగా చేసుకుని, ఏకంగా రూ. 37 లక్షల ప్రభుత్వ ధనాన్ని పక్కదారి పట్టించాడు.

అవినీతి గుట్టు విప్పిన 'హోంగార్డు' జీతం

తనకు అనుకూలంగా ఉండే కొంతమంది సిబ్బందితో ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకున్న జయ కుమార్ రెడ్డి, కమిషన్ల కోసం ఇతరుల జీతాలను వీరికి మళ్లించేవాడు. అయితే, ఈ పాపం పండే రోజు రానే వచ్చింది. గతంలో మృతి చెందిన ఓ హోంగార్డు పేరుతో నిరంతరాయంగా జీతం జమ చేస్తూ వస్తుండటంతో ఉన్నతాధికారులకు అనుమానం వచ్చింది. అంతర్గత తనిఖీల్లో ఈ భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది.ఈ వ్యవహారంపై అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ సీరియస్ అయ్యారు. అదనపు ఎస్పీ వెంకటాద్రిని విచారణాధికారిగా నియమించి పూర్తి స్థాయి విచారణ జరిపించారు. ఆధారాలు దొరకడంతో రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్.ఐ.ఆర్ (ఈఎఖీ) నమోదు చేసి, కింది వారిని సస్పెండ్ చేశారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడితే ఎంతటి వారైనా వదిలేది లేదని ఎస్పీ ఈ చర్యల ద్వారా స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో వీరిపై కేసు నమోదైంది.

# కోర్టులపైనే గులాబీ ఆశలు

హైదరాబాద్, మార్చి 12 ఎట్టకేలకు..ఊహించని ట్విస్ట్ ఇచ్చారు స్పీకర్ గడ్డం ప్రసాద్. ఫిరాయింపు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి కూడా క్లీన్ చిట్ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. పది మంది ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో మొదటి నుంచి దానం నాగేందర్, కడియం శ్రీహరి కేసులు మాత్రం సమ్‌థింగ్ స్పెషల్ అనే టాక్ ఉండేది. ఎందుకంటే దానం నాగేందర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లడమే కాదు..కాంగ్రెస్ బీఫామ్ మీద లోక్‌సభ ఎంపీగా కంటెస్ట్ చేశారు.ఇక తన కూతురు కడియం కావ్య కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా దాఖలు చేసిన నామినేషన్ పత్రంపై కడియం శ్రీహరి సంతకం చేసినట్లు అలిగేషన్స్ ఉన్నాయి. పైగా తన కూతురు గెలుపు కోసం కడియం ప్రచారం చేసినట్లు కూడా బీఆర్ఎస్ వీడియో ప్రూఫ్‌లు సబ్మిట్ చేసింది. ఈ కీలక ఆధారాలు ఉన్నాయని భావించి..ఈ ఇద్దరిపై స్పీకర్ వేటు వేస్తారని బలమైన ఒపీనియన్ కొనసాగింది. కడియంను సేవ్ చేసినా దానం నాగేందర్‌పై మాత్రం వేటు వేయడమో? రాజీనామానో? పక్కా అన్న టాక్ నడిచింది. ఇదేది జరగలేదు. ఎవరూ ఊహించనట్లు..కాంగ్రెస్ పెద్దలు కోరుకున్నట్లుగా స్పీకర్ తీర్పు ఇచ్చారని బీఆర్ఎస్ లీడర్లు మండిపడుతున్నారుపలుసార్లు కోర్టు స్పీకర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేయడం..సభాపతి కూడా విచారణకు సమయం కోరడంతో..వేటు వేస్తారని బీఆర్ఎస్ కూడా బలంగా నమ్మింది. ఒకానొక టైమ్‌లో ఖైరతాబాద్, స్టేషన్ ఘన్‌పూర్ బై ఎలక్షన్స్‌కు కారు పార్టీ రెడీ అవుతున్నట్లు కూడా ప్రచారం జరిగింది. కానీ ఫిరాయింపు ఎపిసోడ్‌లో కథ మళ్లీ మొదటికి వచ్చినట్లు అయింది. నెక్స్ట్ బీఆర్ఎస్ స్టెప్ ఏంటన్నదే కీలకంగా మారింది. మొత్తం పది మంది ఎమ్మెల్యేలపై వేటు కోసం మళ్లీ సుప్రీంకోర్టు మెట్లెక్కనుందా? లేక కడియం, దానం విషయంలో మాత్రమే సీరియస్‌గా ఉందా? అసలు బీఆర్ఎస్ ఆలోచన ఏంటన్నది ఆసక్తికరంగా మారిందిఅయితే ఇప్పటికే సుప్రీంకోర్టులో తాము వేసిన పిటిషన్ పెండింగ్‌లో ఉండగానే..స్పీకర్ క్లీన్ చిట్ ఇస్తూ నిర్ణయం తీసుకోవడంతో..గులాబీ పార్టీ సరికొత్త వ్యూహాలను తెరలేపుతోందన్న చర్చ జరుగుతోంది. మరోసారి అత్యున్నత న్యాయస్థానం మెట్లెక్కేందుకు ప్రిపేర్ అవుతోందట. కచ్చితంగా దానం, కడియం శ్రీహరిపై వేటు పడుతుందని..దానం నాగేందర్ కాంగ్రెస్ బీఫామ్ మీద పోటీ చేసినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని చెబుతున్నారు బీఆర్ఎస్ లీడర్లు. గతంలో కోర్టులు అనర్హత వేటు వేసిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేస్తున్నారు. న్యాయ స్థానాల ద్వారా..స్పీకర్ నిర్ణయం తప్పని ప్రూవ్ చేస్తామన్న ధీమాలో ఉన్నారు. జ్యుడీషియల్ రివ్యూ ద్వారా జంపింగ్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడేలా పోరాడి తీరుతామంటున్నారు గులాబీ నేతలు.అయితే స్పీకర్ నిర్ణయం తీసుకునే వరకు సుప్రీంకోర్టు ప్రెజర్ పెట్టగలిగింది. ఎట్టకేలకు సభాపతి ఓ డెసిషన్ తీసుకున్నారు. కానీ స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని తప్పని చెప్పే అధికారం కోర్టులకు ఉందా అన్నదే పెద్ద ప్రశ్న. లెజిస్లేటివ్ అడ్మినిస్ట్రేషన్‌లో..స్పీకర్, ఛైర్మన్ నిర్ణయమే ఫైనల్ అన్నట్లుగా ఉంటుంది. అలాంటిది ఇప్పుడు తెలంగాణ స్పీకర్ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తప్పుబడుతుందా? బీఆర్ఎస్ సబ్‌మిట్ చేసిన ప్రూఫ్స్ ఆధారంగా..వేటు వేస్తుందా? అనేది డిస్కషన్ పాయింట్‌గా మారింది.బీఆర్ఎస్ లీడర్లు మాత్రం పలు కేసుల్లో అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పులను గుర్తు చేస్తున్నారు. కాస్త సమయం పట్టినా జంపింగ్ ఎమ్మెల్యేలపై వేటు పడటం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. స్పీకర్ డెసిషన్‌ను తప్పుబడుతూ సుప్రీంకోర్టు వేటు వేస్తే మాత్రం దేశంలోనే సెన్సేషనల్ తీర్పు అయ్యే అవకాశం ఉంది. ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో దేశం మొత్తానికి తెలంగాణ ఎపిసోడ్ ఓ బెంచ్ మార్క్‌గా నిలవనుంది. కానీ సుప్రీంకోర్టు ఎలా రెస్పాండ్ కాబోతుందనేదే ఇప్పుడు సస్పెన్స్‌గా మారింది. మరి అత్యున్నత న్యాయస్థానంలో బీఆర్ఎస్‌కు ఆశించిన తీర్పు వస్తుందా? రాదా? అనేది చూడాలి.

# రుణమాఫీతోనే తెలంగాణలోనే అప్పుల తక్కువ

హైదరాబాద్, మార్చి 12, ఏపీ, తమిళనాడు, కర్ణాటకలతో పోలిస్తే తెలంగాణ రైతులకు తక్కువగా అప్పులు ఉన్నాయని కేంద్ర ఆర్థికశాఖ వెల్లడించింది. 2025 డిసెంబరు నాటికి తెలంగాణ రైతుల అప్పు రూ.1.75 లక్షల కోట్లుగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన రూ.2 లక్షల రుణమాఫీ వల్లే ఈ లబ్ధి చేకూరిందని రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. మరోవైపు, బహిరంగ మార్కెట్ రుణాల సేకరణలో తెలంగాణ రూ.69,300 కోట్లతో దేశంలోనే మూడో స్థానంలో నిలిచింది.ఏపీ, తమిళనాడు, కర్ణాటకలతో పోలిస్తే.. తెలంగాణలో రైతులకు రుణభారం తక్కువగా ఉందట. ఈ మేరకు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి పార్లమెంట్‌లో వెల్లడించారు. వివిధ రాష్ట్రాల్లో రైతులకు ఉన్న అప్పుల మొత్తంపై తమిళనాడు ఎంపీ ఎ.రాజా లోక్‌సభలో ప్రశ్న అడిగారు. ఆ ప్రశ్నకు ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి మంగళవారం (మార్చి 10) లిఖితపూర్వక సమాధానమిచ్చారు. 2025 డిసెంబరు 31 నాటికి తమిళనాడు అన్నదాతలపై రూ.5,06,290.45 కోట్లు, ఏపీ రైతులపై రూ.3,75,254.59 కోట్లు, కర్ణాటక రైతులపై రూ.2,10,244.47కోట్ల అప్పుల భారం ఉందని వెల్లడించారు. ఇదే సమయంలో తెలంగాణ అన్నదాతలపై మాత్రం రూ.1,75,960.56 కోట్ల అప్పు మాత్రమే ఉందని స్పష్టం చేశారు.ఇక బహిరంగ మార్కెట్ నుంచి రుణాల సేకరణలో తెలంగాణ ప్రభుత్వం మూడో స్థానంలో నిలిచిందని కేంద్రం స్పష్టం చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి మూడు త్రైమాసికాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.69,300 కోట్ల అప్పు చేసినట్లు కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌధరి వెల్లడించారు. రాష్ట్రాల రుణాలపై మంగళవారం రాజ్యసభలో వైసీపీ సభ్యుడు గొల్ల బాబురావు అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు సమాధానం ఇచ్చారు. మహారాష్ట్ర రూ.99 వేల కోట్లు, తమిళనాడు రూ.95 వేల కోట్లు తర్వాత మార్కెట్ నుంచి అత్యధిక మొత్తం రుణాలు సేకరించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని అన్నారు. ఆ తర్వాతి స్థానాల్లో రాజస్థాన్ రూ.60 వేల కోట్లు, ఆంధ్రప్రదేశ్ రూ.56 వేల కోట్లు రుణాలు సేకరించినట్లు తెలిపారు.తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 2024లో పలు విడతల్లో రుణామాఫీ చేసింది. దాదాపు 25 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరేలా రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేశారు. అందుకు రూ.21 వేల కోట్లకుపైగా నిధులు విడుదల చేశారు. ఈ కారణంతోనే దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ రైతులకు తక్కువ అప్పులున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని అంటున్నారు. అన్నదాతలను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెబుతున్నారు.

## సూర్యాపేట లో ఫార్మా కంపెనీలో ప్రమాదం

సూర్యాపేట లో ఫార్మా కంపెనీలో ప్రమాదం జరిగింది. కోహన్స్ కంపెనీ లో ఎఎన్ఎఫ్టీ యూనిట్ లో డ్రైయర్ పేలి గ్యాస్ లీకయింది. ఘటనలో ఐదుగురు కార్మికులు అస్వస్థత కు గురయ్యారు. వారిని ఆస్పత్రికి తరలించారు. కోహన్స్ కంపెనీ ముందు స్థానికులు ఆందోళన కు దిగారు. కంపెనీని తరలించాలని డిమాండ్ చేసారు.

# జీవన్ రెడ్డి దారెటు...



కరీంనగర్, మార్చి 12, అసంతృప్తి, నిరసన తెలపడం అయిపోయింది. ఫ్రస్ట్రేషన్ పీక్ లెవల్ దాటి.. నెక్ట్స్ లెవల్‌కు కూడా వెళ్లింది. ఇక క్లైమాక్స్‌కు వచ్చేసింది జగిత్యాల పొలిటికల్ ఎపిసోడ్. అంతా క్లియర్ కట్..ఔట్ రైట్ డెసిషన్ మాత్రమే మిగిలింది అంటున్నారట మాజీమంత్రి జీవన్‌రెడ్డి. మంత్రుల ముందే నిరసన..గాంధీభవన్‌లో జరిగిన సమీక్షలోనూ ప్రొటెస్ట్ చేసి చేయాల్సిన రచ్చ అంతా చేసేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే రాకను ముందు నుంచి వ్యతిరేకిస్తూ వస్తున్న జీవన్‌రెడ్డి..మున్సిపల్ ఎన్నికల్లో హస్తం గుర్తును పక్కనబెట్టి మరీ వేరే ఏవేవో గుర్తులకు ఓటేయాలంటూ ప్రచారం చేశారు కూడా.ప్రజా పాలనలో మనం ఎలాగూ భాగస్వాములం కాదు. ఇక ప్రజల పక్షానే ఉందాం అంటున్నారట జగిత్యాల మాజీ ఎమ్మెల్యే, సీనియర్ కాంగ్రెస్ లీడర్ జీవన్‌రెడ్డి. ఇక ఇదే లైన్‌లో ముందుకెళ్దామంటూ తన అనుచరులకు డైరెక్షన్స్ ఇచ్చేస్తున్నారట. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన సంజయ్..కాంగ్రెస్‌లో చేరడం..అప్పటి నుంచి అన్నింటా ఆయన మాటే చెల్లుబాటు అవుతుండటంపై ఎప్పటినుంచో తీవ్ర అసంతృప్తిగా ఉన్న జీవన్‌రెడ్డి..ఇక తాడోపేడో అనేందుకు సిద్ధమౌతున్నారనే టాక్ నడుస్తోందిఏడాదిన్నరగా ఆయన నిరసనలు, అసంతృప్తి రాగం కంటిన్యూ అవుతూనే ఉంది. జంపింగ్‌లను ప్రోత్సహించడంపై రాష్ట్ర నాయకత్వం తీరును నిరసిస్తూ ఇప్పటికే ఓసారి ఏఐసీసీకి లేఖ రాశారు. ఆ తర్వాత సీఎం రేవంత్‌కు బహిరంగ లేఖ రాసి చర్చకు దారితీశారు. ఇప్పుడు మరోసారి మేడిగడ్డ బ్యారేజీపై సీఎంకు ఓపెన్ లెటర్ రాశారు జీవన్‌రెడ్డి. కాళేశ్వరం ప్రాజెక్ట్ పునరుద్ధరణ పనులు చేపట్టి తుమ్మిడి హట్టి దగ్గర బ్యారేజీ నిర్మాణం చేపట్టాలని..ఇందుకోసం 10 కోట్లు కేటాయించాలని రేవంత్‌రెడ్డిని కోరారు.ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తే తెలంగాణలోని సగం ప్రాంతానికి సాగు, తాగునీరు అందుతుందని..మూసీకి కూడా నీళ్లు అందించే అవకాశం ఉంటుందన్నారు. మేడిగడ్డ బ్యారేజీని కూడా బాగు చేయాలని ప్రతిపక్ష నేత పాత్రను పోషిస్తూ సీఎంకు లెటర్ రాసి చర్చకు దారితీశారాయన. కాళేశ్వరం అవినీతిపై తప్పితే..రిపేర్లపై పెద్దగా ఏ కాంగ్రెస్ నేత మాట్లాడటం లేదు. ఈ సమయంలో జీవన్‌రెడ్డి రాసిన లేఖ కలకలం రేపుతోంది.ప్రస్తుత పరిస్థితుల్లో తాను కాంగ్రెస్ పార్టీలో కొనసాగటంపై ఆలోచించుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఓపెన్‌గానే ప్రకటించేశారు జీవన్‌రెడ్డి. అందరి ఆలోచనలు తీసుకోకుండా తాను ఇప్పుడే ఏ నిర్ణయం తీసుకోనని..అయితే అందరి ఆలోచనలకు అనుగుణంగానే తన నిర్ణయం ఉంటుందంటూ నర్మగర్భంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. హస్తం పార్టీకి గుడ్‌బై చెప్పాలని జీవన్‌రెడ్డి ఇప్పటికే డిసైడ్ అయినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో తన మనుషులకు టికెట్లు దక్కకపోవడం..ఎమ్మెల్యే వర్గానికి ఎక్కువ టికెట్లు ఇవ్వడం..సొంతంగా తన అభ్యర్థులను పోటీకి పెట్టి గెలిపించుకోవడం ఇవన్నీ జరిగిపోయాయి. చివరకు ఛైర్మన్ నియామకంలోనూ తన మాటకన్నా ఎమ్మెల్యే సంజయ్‌కే పార్టీ జైకొట్టిందంటూ అప్పుడే అసహనం వ్యక్తం చేశారు జీవన్ రెడ్డి.ఈ క్రమంలో తన అసంతృప్తిని గమనించి.. సీనియారిటీని గుర్తించి అధిష్టానం పెద్దలైనా తనను పిలిచి మాట్లాడుతారని భావించారట. కానీ ఆయన ఊహించినట్లుగా ఏం జరగట్లేదట. పైగా రాష్ట్ర నేతలు ఎవరైనా టచ్‌లోకి వచ్చి సర్ది చెప్తారేమోనని కూడా వెయిట్ చేస్తే అది కూడా జరుగకపోవడం జీవన్‌రెడ్డి వర్గాన్ని నైరాశ్యంలోకి నెట్టిందనే టాక్ నడుస్తోంది. గాంధీభవన్ వేదికగా రచ్చ చేయడం..మంత్రుల పర్యటనల్లో తన అసంతృప్తిని వినిపించడంతో..రాష్ట్ర కాంగ్రెస్ పెద్దలు ఆయన తీరుపై కాస్త సీరియస్‌గా ఉన్నారట. పైగా జీవన్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కూడా భావించారట.కానీ సీనియర్ నేత..ఆయనపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటే తప్పుడు సంకేతాలు వెళ్తాయని..పైగా జీవన్‌రెడ్డికి సానుభూతి పెరిగే అవకాశం ఉంటుందని ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉండిపోతున్నారట. అయితే అటు పార్టీ పెద్దలు పిలిచి మాట్లాడకపోవడం ఒక ఎత్తు అయితే..తన నిరసనలకు కూడా ఎలాంటి రెస్పాన్స్ లేకపోవడంతో జీవన్‌రెడ్డికి మరింత ఆగ్రహం తెప్పిస్తుందట. ఈ క్రమంలోనే ఆయన కాంగ్రెస్ పార్టీని వీడాలని డిసైడ్ అయినట్లు ఇన్ సైడ్ టాక్.జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడితే..ఆయన రాజకీయ అడుగులు ఎటువైపు అనేది చర్చనీయాంశంగా మారనుంది. మరో వారం పది రోజుల్లోనే జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి బైబై చెప్పేస్తారని అంటున్నారు. ఈలోపే తన అసంతృప్తి పూర్తి స్థాయిలో వెళ్లగక్కి..రాష్ట్ర నేతలను తీరు ఎండిగట్టి కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్తున్నట్లు ప్రకటించాలని ఆయన నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. ఆ తర్వాత ఏ పార్టీలోకి వెళ్లకుండా పబ్లిక్ వాయిస్‌గా..ప్రజల తరఫున గళం వినిపించాలనేది జీవన్‌రెడ్డి ఆలోచనగా చెబుతున్నారు.వచ్చే ఎన్నికల దాకా ఏ పార్టీలో చేరకుండా..జనం పక్షాన ఉండాలని ఆయన భావిస్తున్నారట. రాబోయే ఎన్నికల నాటికి అప్పుటి పరిస్థితులు, పొలిటికల్ ఈక్వేషన్స్‌ను బట్టి తన కోడలు లేక కుమారుడిని..పాలిటిక్స్‌లోకి తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారట. సిచ్యువేషన్‌ను బట్టి తాను ఏ పార్టీలో చేరకుండా..తన కుటుంబ సభ్యులను మాత్రం బీఆర్ఎస్ లేకపోతే బీజేపీ నుంచి పోటీ చేయించే ప్లాన్ చేస్తున్నారని గుసగుసలు విన్పిస్తున్నాయి. అప్పటివరకు నిత్యం ప్రజల్లో ఉండాలనేది జీవన్‌రెడ్డి ఆలోచనగా చెబుతున్నారు. ఉగాది నాటికే దీనిపై ఓ క్లారిటీ వచ్చే అవకాశం మాత్రం కన్పిస్తోంది. జీవన్‌రెడ్డి అడుగులు ఎటువైపు పడుతాయో చూడాలి?

## మళ్లీ స్టాలినే...

# విజయ్ ప్రభావం నామమాత్రమే అంటున్న సర్వేలు





చెన్నై, మార్చి 12 2024 సార్వత్రిక ఎన్నికలలో కూటమి సాధించిన విజయం ఒక చరిత్ర. దాదాపుగా 58 శాతం ఓటింగ్ తో తిరుగులేని మెజారిటీ తో ఈ ఎన్నికల్లో గెలిచింది. జనసేన పార్టీ అయితే నూటికి నూరు శాతం పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలిచి హిస్టరీ క్రియేట్ చేసింది. 164 స్థానాలతో సీఎం గా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపట్టి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. అయితే వీళ్లకు ఈ రేంజ్ విజయం లభిస్తుందని ఎగ్జిట్ పోల్స్ పూర్తి అయిన రోజులకు కేకే అనే పొలిటికల్ అనలిస్ట్ చెప్పడం అప్పట్లో హాట్ టాపిక్ అయ్యింది. మొదట్లో ఎవ్వరూ ఈ సర్వే ని నమ్మలేదు. కానీ ఎన్నికల ఫలితాలు వచ్చినప్పుడు ఆయన చెప్పినది తూచా తప్పకుండ జరగడంతో ఒక్కసారిగా అందరూ షాక్ కి గురయ్యారు. 'కేకే సర్వేస్' పేరు నేషనల్ లెవెల్ లో మారుమోగిపోయింది.అయితే ఈయన త్వరలోనే తమిళనాడు లో జరగబోతున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి తన టీం తో సర్వే ని నిర్వహించగా, ఆ ఫలితాలను నేడు తెలిపాడు. ఆయన చెప్తున్న లెక్కల ప్రకారం చూస్తే , ప్రస్తుతం అధికారం లో ఉన్న డీఎంకే మరోసారి 41.5 శాతం ఓటింగ్ తో అధికారం లోకి రాబోతుందని తెలుస్తోంది. అదే విధంగా అన్నా డీఎంకే పార్టీ కి 36.2 శాతం ఓటింగ్ వస్తుందని చెప్పుకొచ్చాడు. ఇక తమిళనాడు లో సూపర్ స్టార్ గా ఒక వెలుగు వెలుగుతున్న సమయంలోనే సినిమాలకు గుడ్ బై చెప్పి రాజకీయాల్లోకి టీవీకే పార్టీ ద్వారా ఎంట్రీ ఇచ్చిన విజయ్ కి 13.6 శాతం ఓటింగ్ వచ్చే అవకాశం ఉందని , అదే విధంగా పార్టీ కి 7.9 ఓటింగ్ వస్తుందని చెప్పుకొచ్చాడు . ఈ సర్వే ని బూత్ స్థాయి అంచనాలతో శాస్త్రీయ పరిశోధన పద్దతులతో చేపట్టినట్టు కేకే చెప్పుకొచ్చాడు.అయితే విజయ్ పార్టీ కి మొదటి ఎన్నికల్లోనే డబుల్ డిజిట్ ఓటింగ్ శాతం నమోదు అవ్వడబోతుండడం అనేది చిన్న విషయం కాదు. మెగాస్టార్ చిరంజీవి తర్వాత రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన ఏ సూపర్ స్టార్ పార్టీ కి కూడా డబుల్ డిజిట్ ఓటింగ్ రాలేదు. అలాంటిది విజయ్ కి ఆ రేంజ్ ఓటింగ్ ఉండడం అనేది ఆ పార్టీ కి శుభ పరిణామమే. అయితే రీసెంట్ గా విజయ్ చుట్టూ జరిగిన కొన్ని సంఘటనలు ఆయన ఓటింగ్ పై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయని కేకే చెప్పుకొచ్చాడు. చూడాలి మరి రాబోయే రోజుల్లో ఎలా ఉండబోతుంది అనేది.

# ఇద్దరు నకిలీ విలేకరుల అరెస్టు

హనుమాన్ జంక్షన్ రేషన్ బియ్యంతో అక్రమ వ్యాపారం చేస్తున్న వ్యక్తిని బెదిరించి దౌర్జన్యంగా రూ.75వేలు వసూలు చేసిన ముగ్గురు నకిలీ విలేకరులపై బుధవారం జంక్షన్ స్టేషన్లో కేసు నమోదైంది. నిందితుల్లో ఇరు వురిని అరెస్టు చేసి నూజివీడు కోర్డుకు తరలించారు. ఎస్ఐ వి.సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. కొయ్యూరు గ్రామానికి చెందిన శ్యామ్ రేషన్ బియ్యం సేక రించి చేపల మేతకు విక్రయిస్తుంటాడు. ఆ విధంగా సేకరించిన బియ్యం నిల్వను అడ్డం పెట్టుకొని ఈ నెల 6న జంక్షన్కు చెందిన సుధీర్, రవి,సురేష్ లు... శ్యామ్ ను బెదిరించి రూ.75 వేలు ఫోన్ పై చేయించుకున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్ఐ నిందితులపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. సుధీర్ పరారీలో ఉండగా, రవి, సురేష్ లను అరెస్టు చేసి నూజి వీడు కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్టు తెలిపారు.

# కొత్త డీజీపీ ఎవరు...

హైదరాబాద్, మార్చి 12, తెలంగాణకు పూర్తిస్థాయి డీజీపీ ఎంపిక ప్రక్రియ తుది దశకు చేరింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నేడు ఢిల్లీలో యూపీఎస్సీ కమిటీ సమావేశమై.. రాష్ట్రం పంపిన ఐదుగురు ఐపీఎస్‌ల నుంచి ముగ్గురి పేర్లను ఖరారు చేయనుంది. సీనియారిటీలో సీవీ ఆనంద్ ముందుండగా.. మహిళా అధికారికి అవకాశం ఇవ్వాలనుకుంటే శిఖాగోయల్, సౌమ్యా మిశ్రాల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. యూపీఎస్సీ పంపే ముగ్గురి జాబితా నుంచి ప్రభుత్వం ఒకరిని ఎంపిక చేస్తుంది.తెలంగాణకు ఇప్పటి వరకు పూర్తికాలపు డీజీపీ లేరు. ప్రస్తుతం శివధర్ రెడ్డి ఇంఛార్జ్ డీజీపీగానే కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి పూర్తికాలపు డీజీపీ ఎంపిక ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. యూపీఎస్సీ నేతృత్వంలోని కమిటీ ముగ్గురు అర్హత కలిగిన సీనియర్ ఐపీఎస్‌ల జాబితాను ఖరారు చేసేందుకు నేడు సమావేశం కానుంది. యూపీఎస్సీ ఛైర్మన్ అధ్యక్షతన జరిగే ఈ భేటీకి కేంద్ర హోంశాఖ కార్యదర్శి, కేంద్ర సాయుధ పోలీస్ బలగాల హెడ్, రాష్ట్రం నుంచి సీఎస్ రామకృష్ణారావు సభ్యుల హోదాలో అటెండ్ కానున్నారు. తెలంగాణకు పూర్తికాలపు డీజీపీ లేకపోటవంతో డీజీపీ ఎంపికకు తుది జాబితాను యూపీఎస్సీకి పంపించాలని సుప్రీంకోర్టు గత నెల 5న రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.ఈ క్రమంలోనే గత నెల 23న రేవంత్ సర్కార్ అర్హుల జాబితాను పంపించింది. ఈ జాబితా ఐదుగురి పేర్లతో ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుత డీజీపీ శివధర్‌రెడ్డితో పాటు, 1991 బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్ , 1994 బ్యాచ్‌కు చెందిన వినాయక్ ప్రభాకర్‌ఆప్టే, శిఖాగోయెల్, సౌమ్యమిశ్రా తెలంగాణ క్యాడర్‌లో డీజీపీ హోదా కలిగిన ఐపీఎస్‌లుగా ఉన్నారు. వీరి పేర్లను యూపీఎస్సీకి పంపించినట్లు సమాచారం. నేటి యూపీఎస్సీ కమిటీ భేటీలో వీరిలో ముగ్గురి పేర్లను ఖరారు చేయనున్నట్లు తెలిసిందే. సీనియారిటీ, మెరిట్ ఆధారంగా ఎంపికయ్యే వారి జాబితాను యూపీఎస్సీ రాష్ట్ర ప్రభుత్వానికి పంపించనుండగా.. వారిలో నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఒకరిని డీజీపీగా ఎంపిక చేయనుంది.ప్రస్తుతం హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న సీవీ ఆనంద్ అందరికంటే సీనియర్. ఆ తర్వాత 1994 బ్యాచ్‌కు చెందిన ప్రస్తుత ఇన్‌చార్జి డీజీపీ శివధర్ రెడ్డి, టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్‌గా పనిచేస్తున్న శిఖా గోయల్, జైళ్లశాఖ డీజీగా పనిచేస్తున్న సౌమ్యా మిశ్రా, కేంద్ర సర్వీస్‌లో ఇంటెలిజెన్స్ బ్యూరో స్పెషల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న వినాయక్ ప్రభాకర్ ఆప్టే ఉన్నారు. సీనియర్ ఐపీఎస్ అయిన సీవీ ఆనంద్ వైపు రేవంత్ ప్రభుత్వం మొగ్గు చూపుతుందా..? లేదంటే మహిళకు ఆ పోస్టు ఇస్తారా అనేది చర్చనీయాంశంగా మారింది.మహిళకు ఛాన్స్ ఇవ్వాలనుకుంటే శిఖాగోయల్, సౌమ్యా మిశ్రాలలో ఒకరికి అవకాశం దక్కనుంది. రాష్ట్రానికి మహిళా అధికారి ఎవరూ డీజీపీ కాలేదని.. తనకు ఆ అవకాశం ఇవ్వాలని శిఖా గోయల్ కోరుతున్నట్లు తెలిసింది. పూర్తిస్థాయి డీజీపీగా నియమితులయ్యే వారు కనీసం రెండేళ్లపాటు ఆ పదవిలో కొనసాగనుండటంతో పోలీస్ బాస్ పోస్టుకు ప్రాధాన్యత ఏర్పడింది.

# 373 గ్రామాల్లో రీ-సర్వే

ఖమ్మం, మార్చి 12, తెలంగాణలో నక్షా మ్యాప్ లేని 373 గ్రామాలు గుర్తించామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు త్వరలోనే ఆయా గ్రామాల్లో రీ-సర్వే చేపట్టబోతున్నామన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకురానున్నట్లు చెప్పారు. అందుకు ప్రత్యేక పోర్టల్‌ను రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. ఉపాధి-శిక్షణ, పంచాయతీరాజ్, పర్యాటక, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖలు పంపిన బడ్జెట్ ప్రతిపాదనలపై మంగళవారం (మార్చి 10) సెక్రటేరియట్‌లో ఆర్థిక మంత్రి, డిప్యూటీ సీఎం భట్టి సమీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టితో భేటీ అయిన పొంగులేటి భూముల రీ-సర్వే కోసం అత్యాధునిక రోవర్ల కొనుగోలుకు 2026-27 బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోరారు. భూముల సర్వేకు ప్రస్తుతం మండలానికొకటి చొప్పున 460 రోవర్లను కొనుగోలు చేశామని చెప్పారు. మరో 400 రోవర్ల కొనుగోలుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని వెల్లడించారు.ఇక తెలంగాణలోని అన్ని గ్రామ పంచాయతీలకు రానున్న మూడేళ్లలో శాశ్వత భవనాలు నిర్మించేందుకు సర్కార్ సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క వెల్లడించారు. పంచాయతీరాజ్‌శాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తే.. నిధులు కేటాయిస్తామన్నారు. స్థలాలు అందుబాటులో ఉన్నచోట ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాలను కలిపి నిర్మించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని దాంతో పాటుగా నాణ్యమైన బోధనా పద్ధతులతో చిన్నారులకు విద్యను అందించాలన్నారు. పట్టణాల్లో రహదారులపైన కొంతమంది చంటి బిడ్డలను పెట్టుకొని యాచక వృత్తి కొనసాగిస్తున్నారని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క గుర్తు చేశారు. అటువంటి చిన్నారులను శిశు విహార్‌కు పంపి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. శిశు విహార్‌లో ఆధునిక కిచెన్లు నిర్మించాలన్నారు.దీంతో పాటుగా.. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ఉపాధి కల్పించే కోర్సులను నిర్వహించాలని ఉపాధి శిక్షణ శాఖను డిప్యూటీ సీఎం భట్టి ఆదేశించారు. కోర్సుల విషయంలో గ్లోబల్ సమ్మిట్‌లో ఎంవోయూలు కుదుర్చుకున్న కంపెనీలను సంప్రదించాలన్నారు. క్యూర్, ప్యూర్, రేర్ పాలసీకి అనుగుణంగా రాష్ట్రానికి రానున్న పరిశ్రమలనూ దృష్టిలో పెట్టుకుని కొత్త కోర్సులు ప్రవేశపెట్టాలన్నారు. ఈ సెంటర్లను స్కిల్స్ యూనివర్సిటీతో అనుసంధానం చేసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ భేటీలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, గడ్డం వివేక్, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు.

# జూన్ నాటికి గ్రీన్ ఫీల్డ్ హైవే రెడీ

నల్గొండ, మార్చి 12, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లను అనుసంధానిస్తూ ఖమ్మం-దేవరపల్లి మధ్య నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే జూన్ నాటికి అందుబాటులోకి రానుంది. 162 కిలోమీటర్ల పొడవైన ఈ హైటెక్ రహదారి పనులు 90 శాతం పూర్తయ్యాయి. ఆధునిక సాంకేతికతతో రూపొందుతున్న ఈ ఎక్స్‌ప్రెస్ వే ద్వారా హైదరాబాద్ - విశాఖ మధ్య ప్రయాణ సమయం, దూరం గణనీయంగా తగ్గి రవాణా, వాణిజ్య రంగాలు బలోపేతం కానున్నాయి.తెలంగాణ-ఏపీ మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే అందుబాటులోకి రానుంది. ఖమ్మం నుంచి ఏపీలోని దేవరపల్లి వరకు నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడార్ రెండు తెలుగు రాష్ట్రాల రవాణా ముఖచిత్రాన్ని మార్చబోతోంది. సుమారు 4,451.87 కోట్ల అంచనా వ్యయంతో, 162.4 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న ఈ హైటెక్ రహదారి పనులు ప్రస్తుతం చివరి దశకు చేరుకున్నాయి. తెలంగాణలో మొట్టమొదటి గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేగా రికార్డు సృష్టించనున్న ఈ రహదారి.. ఈ ఏడాది జూన్ నాటికి వాహనదారులకు అందుబాటులోకి వచ్చే ఛాన్స్ ఉంది.కేంద్ర ప్రభుత్వం భారత్ మాల పరియోజన పథకంలో భాగంగా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రాజెక్టును పర్యవేక్షిస్తోంది. 2017లో ప్రతిపాదనలు సిద్ధం కాగా.. 2018లో కేంద్ర ప్రభుత్వం దీనికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ రహదారి అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే ప్రయాణికులకు దూరం, ప్రయాణ సమయం భారీగా తగ్గనుంది. ప్రస్తుతం సూర్యాపేట, విజయవాడ మీదుగా విశాఖకు వెళ్లాలంటే 676 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి ఉంది. కానీ, ఈ కొత్త కారిడార్ ద్వారా 80 కి.మీ ఆదా కావటమే కాకుండా ట్రాఫిక్ సమస్యలు లేకుండా వేగంగా గమ్యాన్ని చేరుకోవచ్చు.ప్రస్తుతానికి గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడార్ యాక్సెస్ కంట్రోల్ కలిగిన నాలుగు లైన్ల రహదారి. అయితే భవిష్యత్తు అవసరాల దృష్ట్యా దీనిని ఆరు లైన్లుగా విస్తరించుకునేలా డిజైన్ చేశారు. ఈ రహదారికి బారికేడింగ్ ఉండటం వల్ల ఇతర వాహనాలు మధ్యలో వచ్చే అవకాశం ఉండదు. ప్రతి 18 కిలోమీటర్లకు ఒక ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు, ప్రతి 5 కిలోమీటర్లకు అత్యవసర మీడియన్ ఓపెనింగ్స్ ఏర్పాటు చేశారు. వాహనదారులు సాయం కోసం 1033 హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించవచ్చు. మొత్తం మార్గంలో 10 ప్రధాన వంతెనలు, 295 కల్వర్టులు, 98 అండర్ పాసులు నిర్మిస్తున్నారు. ఏఐ సాంకేతికతతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రతినిత్యం నిఘా ఉంచుతారు.ఈ గ్రీన్ ఫీల్డ్ రహదారి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఖమ్మం జిల్లా ఆర్థికంగా అభివృద్ధి చెందనుంది. ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు వద్ద ఈ హైవేకు ఎగ్జిట్ ఇచ్చారు. దీనివల్ల స్థానిక రైతులకు, వ్యాపారులకు తమ ఉత్పత్తులను వేగంగా మార్కెట్లకు తరలించే ఛాన్సుంది. హైవే పొడవునా గిడ్డంగులు, లాజిస్టిక్ హబ్‌లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు కావడానికి అవకాశం ఉంది. ఇప్పటికే 116 కిలోమీటర్ల మేర పనులు పూర్తి కాగా.. మిగిలిన 10-20 శాతం ఫినిషింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.సోలార్ వెలుగులతో, హైటెక్ హంగులతో సిద్ధమవుతున్న ఈ కారిడార్ ఆంధ్ర-తెలంగాణ మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడమే కాకుండా.. సామాన్య వాహనదారులకు, ప్రయాణికులకు సుఖవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు రెడీ అవుతోంది.

# నిజాం వారసుల ఆస్తులు 10వేల కోట్లు..

హైదరాబాద్, మార్చి 12 హైదరాబాద్‌ను ఏలిన ఆఖరి నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ వారసుల మధ్య దశాబ్దాలుగా సాగుతున్న ఆస్తుల యుద్ధం ఇప్పుడు ఒక కీలక మలుపు తిరిగింది. సుమారు 400 మందికి పైగా ఉన్న నిజాం వారసుల మధ్య గతంలో తీవ్రమైన విభేదాలు, కోర్టు కేసులు ఉన్నప్పటికీ, ఇటీవలి కాలంలో వారంతా ఒక ఉమ్మడి అవగాహనకు వచ్చారు. కోర్టు వారికి రూ. పది వేలకోట్ల ఆస్తులపై హక్కులు ఇచ్చింది. ఇప్పుడు వీరంతా ఈ ఆస్తుల్ని పంచుకోనున్నారు.నిజాం మరణం తర్వాత ఆయన అపారమైన సంపదపై హక్కుల కోసం వారసుల మధ్య సుదీర్ఘ పోరాటం సాగింది. అయితే, కాలక్రమేణా న్యాయపోరాటాల వల్ల ఎవరికీ ప్రయోజనం లేదని గుర్తించిన వారసులు, ఒకే తాటిపైకి వచ్చి చర్చలు జరుపుతున్నారు. తమ వాటాల ప్రకారం ఆస్తిలో భాగం లేదా తగిన పరిహారం తీసుకునేలా ఒక ఫార్ములాను వారు సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. ఫలక్‌నుమా, చౌమహల్లా వంటి రాజభవనాలు ఈ ఆస్తుల జాబితాలో ఉన్నాయి.నిజాం ఆస్తులు ఆయన వ్యక్తిగతం కావని కోర్టుల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. అయితే కోర్టు నిజాం కుటుంబానికే చెందుతాయని స్పష్టం చేయడంతో, ఆస్తుల అమ్మకం, అభివృద్ధిపై ఉన్న చట్టపరమైన అడ్డంకులు తొలగిపోయాయి. ఈ తీర్పు ఆధారంగా వారసులందరికీ వారి వాటాలను పక్కాగా లెక్కగట్టే అవకాశం ఏర్పడింది. ముఖ్యంగా నిజాం ట్రస్టుల పరిధిలో ఉన్న భూములు, భవనాలను విక్రయించి వచ్చే ఆదాయాన్ని అందరికీ సమానంగా పంచే ప్రక్రియ ఇప్పుడు ఊపందుకోనుందిహైదరాబాద్ నడిబొడ్డున ఉన్న ఖరీదైన భూములు, చారిత్రక భవనాల విలువ నేడు వేల కోట్లకు చేరుకుంది. కేవలం ప్యాలెస్‌లు మాత్రమే కాకుండా, వివిధ ప్రాంతాల్లో ఉన్న నిజాం ఆస్తుల విక్రయం ద్వారా వచ్చే నిధులను 400 మందికి పైగా ఉన్న వారసులకు పంపిణీ చేయడం ఒక పెద్ద టాస్క్. అయితే, వారసులందరూ ఏకాభిప్రాయానికి రావడంతో, ఈ పంపిణీ ప్రక్రియలో గందరగోళం తగ్గే అవకాశం ఉంది. నిజాం వారసుల మధ్య కుదిరిన ఈ అవగాహన కేవలం ఆస్తుల పంపిణీకే పరిమితం కాకుండా, నిజాం వారసత్వాన్ని కాపాడటంపై కూడా దృష్టి సారిస్తోంది. చౌమహల్లా వంటి ప్యాలెస్‌లను పర్యాటక కేంద్రాలుగా కొనసాగిస్తూనే, ఇతర వాణిజ్య ఆస్తుల ద్వారా లబ్ధి పొందాలని వారు భావిస్తున్నారు.

# శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీలో ఏం జరుగుతోంది

హైదరాబాద్ మార్చి 12, ఆ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌లో ఇబ్బడిముబ్బడిగా కారెక్కేస్తున్నారు. అధికార కాంగ్రెస్ నుంచి మొదలు బీజేపీ వరకు అన్ని పార్టీల నుంచి గులాబీ కండువా కప్పుకుంటున్నారు. దీంతో ఆ సెగ్మెంట్‌లో కారు ఓవర్ లోడ్ అయ్యిందన్న చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన అరికెపూడి గాంధీ కాంగ్రెస్‌లో చేరిపోవడంతో ఇప్పుడు వచ్చిన వాళ్లంతా టికెట్‌పై ఆశలు పెట్టుకుంటున్నారట. జంపింగ్ ఎమ్మెల్యేల నియోజకవర్గాలపై స్పెషల్ ఫోకస్ పెట్టింది బీఆర్ఎస్ హైకమాండ్. లీడర్లతో పాటు క్యాడర్‌ను బలోపేతం చేసుకునే పనిలో పడింది. ఈ క్రమంలో ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులను, కార్యకర్తలను భారీగా పార్టీలో చేర్చుకుంటోంది గులాబీ పార్టీ. గ్రేటర్ పరిధిలోని శేరిలింగంపల్లి నియోజకవర్గంపై అయితే కారు పార్టీ ఇంకింత కాన్సంట్రేషన్ పెడుతోంది. కారు పార్టీ గుర్తుపై గెలిచిన అరికెపూడి గాంధీ అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడంతో అక్కడ నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు బీఆర్ఎస్ అధిష్టానం ప్రత్యేకంగా దృష్టి సారించింది. శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ ఇంచార్జ్ బాధ్యతలను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు అప్పగించింది అధిష్టానం. మాధవరం తన నియోజకవర్గం కూకట్‌పల్లి అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తూనే.. ఇంచార్జ్‌గా ఉన్న శేరిలింగంపల్లిపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ క్రమంలోనే ఇతర పార్టీల నుంచి నేతలు, కార్యకర్తలను భారీగా బీఆర్ఎస్ పార్టీలోకి తీసుకొస్తూ.. వరుసగా జాయినింగ్‌లు చేపిస్తున్నారు. రాష్ట్రంలోని ఏ నియోజకవర్గంలో లేనన్ని చేరికలు బీఆర్ఎస్‌లో జరుగుతున్నాయన్న చర్చ ఉంది. ఇంతవరకు బాగానే ఉన్నా.. ఇప్పటికే పార్టీలో ఉన్న వాళ్లు, కొత్తగా పార్టీలో చేరుతున్న వాళ్లు పెరిగిపోవడంతో కొంత గందరగోళ పరిస్థితి నెలకొందన్న టాక్ వినిపిస్తోంది. ఉద్యమకాలం నుంచి బీఆర్ఎస్‌లో ఉన్న నేతలు, క్యాడర్‌కు కొత్తగా పార్టీలోకి వచ్చిన వాళ్లతో సమన్వయం కొరవడిందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే టికెట్ ఆశించే వాళ్లు అంతకంతకు పెరిగిపోతున్నారని తెలుస్తోంది. ఇప్పటివరకు పార్టీలో చేరిన నేతలంతా టికెట్ ఆశల్లో భాగంగానే గులాబీ కండువా కప్పుకున్నట్లు ఇన్ సైడ్ టాక్ నడుస్తోంది. అయితే ఎన్నిక ఏదైనా శేరిలింగంపల్లిలో గెలుపు బీఆర్ఎస్‌దే అనే ఊపు ఉండేది. మళ్లీ అలాంటి జోష్ రావాలంటే నియోజకవర్గానికి పూర్తిస్థాయి ఇంచార్జ్‌ను నియమించాలన్న డిమాండ్స్ పార్టీలో వ్యక్తమవుతున్నాయట. అయితే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవలే బీజేపీని వీడి కారెక్కిన మాజీ కార్పొరేటర్ నవతా రెడ్డి నివాసానికి వెళ్లడంతో బీఆర్ఎస్ పార్టీలో శేరిలింగంపల్లి నియోజకవర్గంపై జోరుగా చర్చ మొదలైంది. నిన్నగాక మొన్న పార్టీలోకి వచ్చిన ఆమెకు పార్టీ అంత ప్రాధాన్యం ఇవ్వడం వెనుక ఆంతర్యం ఏమై ఉంటుందని ఆరా తీస్తున్నారట నేతలు. పార్టీలో ముందు నుంచి ఉన్న వారి సంగతేంటన్న చర్చ పార్టీ వర్గాల్లో సాగుతోంది. మాజీ కార్పొరేటర్, నియోజకవర్గంలో సీనియర్ నాయకుడు సాయిబాబ తనకు ఇంచార్జ్‌గా బాధ్యతలు ఇస్తారని ఆశలు పెట్టుకున్నారు. పార్టీలో మొదటి నుంచి ఉన్న తనకు అవకాశం వస్తుందని ఆయన భావిస్తున్నారు. మరోవైపు తెలంగాణ ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ ఇచ్చే కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తూ ఉంటారన్న అభిప్రాయాలున్నాయి. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి పార్టీలో పని చేస్తున్న చిర్రా రవీందర్ యాదవ్ కూడా టికెట్‌పై ఆశలు పెట్టుకున్నారు. మాజీ కార్పొరేటర్లు నవతా రెడ్డి, సింధు ఆదర్శ్ రెడ్డి ఎమ్మెల్యే టికెట్ తమకే వస్తుందని చెప్పుకుంటున్నారట. దీంతో తమను నియోజకవర్గంలో నడిపించే నాయకుడు ఎవరనేది తెలియక బీఆర్ఎస్ క్యాడర్ అయోమయంలో ఉందట. బీఆర్ఎస్ అధిష్టానం ఎవరికి టికెట్ ఇస్తుందో? మిగతా ఆశావహులను ఎక్కడ అడ్జస్ట్ చేస్తారో చూడాలి.

# యువనేతలకు పోటీ చేసేదెక్కడ

నెల్లూరు, మార్చి 12, వైసీపీ 20 నెలలుగా అధికారం కోల్పోయామనే బాధ వెంటాడుతూనే ఉంది. మళ్లీ పవర్‌లోకి వస్తామా? ఫీల్డ్‌లోకి దిగి పనిచేస్తే పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయో? లేదో? అనే డైలమా కంటిన్యూ అవుతోంది. ఓవైపు వైసీపీ లీడర్లు.. క్యాడర్.. డైలమాలో ఉంటే.. కొన్ని చోట్ల టికెట్ ఫైట్ నడుస్తుంది. మరికొన్ని చోట్ల నడిపించే నాయకుడు లేక క్యాడర్ అయోమయంలో పడిపోయిందట. ఇక కొందరు ముఖ్యనేతల పరిస్థితి ఇంకా గమ్మత్తుగా ఉందట. పేరు గొప్పగా ఉన్నా చెప్పుకోవడానికి తమకంటూ ఓ నియోజకవర్గం లేకుండా పోయిందని మధన పడుతున్నారట. వైసీపీకి చెందిన పలువురు యువనేతలు అయితే అధినేత నిర్ణయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారట. గత ఎన్నికల్లో ఎక్కడ పోటీ చేయాలని ఆదేశిస్తే అక్కడ పోటీ చేశాం. అప్పుడు అధికారం ఉంది గెలుస్తామనే ధీమా ఉండేది. ఇప్పుడు అపోజిషన్‌లో ఉన్నామ్. అసలే పరిస్థితులు బాలేవు. పైగా ప్రతిపక్షంలోకి వచ్చి 20 నెలలు గడిచిపోయింది. ఎన్నికలకు ఇంకా మూడేళ్ల టైమ్ ఉన్నా జమిలి ఎలక్షన్స్ వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే త్వరగా ఏదో ఒక నియోజకవర్గానికి ఇంచార్జ్‌గా నియమిస్తే వెళ్లి అక్కడ పనిచేసుకుంటామంటూ అర్జీలు పెట్టుకుంటున్నారు పలువురు ఫ్యాన్ పార్టీ లీడర్లు. అప్పటిలోగా రాజకీయంగా అడుగు తీసి అడుగు వేయాలంటే ఆలోచించే పరిస్థితిని ఫేస్ చేస్తున్నారట. తమకంటూ ఓ నియోజకవర్గం లేకుండా పోయిందన్న భావనలో ఉన్నారటవిజయవాడ తూర్పు నియోజకవర్గంలో దేవినేని అవినాష్ యువ నాయకుడిగా దూకుడు ప్రదర్శిస్తున్నారు. కూటమిపై విమర్శనాస్త్రాలు సంధిస్తూ.. బలమైన కౌంటర్ ఇస్తూ నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తున్నారు. పైగా కమ్మ సామాజికవర్గంలో అంతో ఇంతో మద్దతున్న నేత. కానీ వచ్చే ఎన్నికల్లో ఆయన ఎక్కడి నుంచే పోటీ చేస్తారు? అంటే.. ఇప్పటికైతే నో క్లారిటీ. దీంతో ఆయన ఎటువైపు అడుగు వేయాలన్నది తేల్చుకోలేకపోతున్నారట. విజయవాడ ఎంపీగా పోటీ చేయాలని కొంతసేపు.. కాదు పెనమలూరు నియోజకవర్గం ఇస్తామని మరోసారి.. మచిలీపట్నం నుంచి పోటీ చేయించే యోచన అంటూ ఇంకోసారి లీకులు ఇస్తుండటంతో దేవినేని అవినాష్ సందిగ్ధంలో పడ్డారట. ఇక విజయవాడ పశ్చిమలో పోతిన వెంకట మహేష్, వెల్లంపల్లి శ్రీనివాస్ ఇద్దరిలో ఎవరికి టికెట్ ఇస్తారో తెలియని పరిస్థితి. అటు నెల్లూరు సిటీ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అయితే సైలెంట్ మోడ్‌లో ఉన్నారు. గత ఎన్నికల్లో ఆయనను నరసరావుపేట ఎంపీగా పోటీ చేయించారు. కానీ ఆయన అక్కడ ఓడిపోయారు. దీంతో మళ్లీ తిరిగి తన సొంత నియోజకవర్గానికి వెళ్లాలనుకుంటున్నారు. కానీ అక్కడ గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన అదాల ప్రభాకర్‌రెడ్డి మళ్లీ టికెట్ ఆశించే అవకాశం ఉందంటున్నారు. దీంతో తిరిగి సొంత సెగ్మెంట్ నుంచి పోటీ చేయడంపై అనిల్‌కుమార్ యాదవ్‌కు అధిష్టానం నుంచి అభయం దక్కలేదంటున్నారు. అటు గుడివాడ అమర్‌నాథ్ తనను గాజువాక ఇంచార్జ్‌గా నియమించడంపై అసంతృప్తిగా ఉన్నారట. ఇలా గత ఎన్నికల్లో నియోజకవర్గాలు మార్చి అధిష్టానం మరో చోటు నుంచి పోటీ చేయించిన నేతలంతా పొలిటికల్ ఫ్యూచర్‌పై డైలమాలో ఉన్నారట. వచ్చే ఎన్నికల్లో ఎక్కడి నుంచి పోటీ చేయాలనే దానిపై క్లారిటీ లేకపోవడంతో లైమ్‌లైట్‌లో ఉండేందుకు ఇష్టపడట్లేదట. ఏదో ఒక నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఇప్పటినుంచే పని చేసుకుంటూపోతేనే పట్టు సాధించే అవకాశం ఉంటుందని.. లేకపోతే గత ఎన్నికల లాగా లాస్ట్ మూమెంట్‌లో నియోజకవర్గాలు మారిస్తే కష్టమే అంటున్నారు ఫ్యాన్ పార్టీ లీడర్లు. రాష్ట్రవ్యాప్తంగా చాలామంది నేతలు జగన్ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారట. నియోజకవర్గ ఇంచార్జ్‌లు, కీలక నేతలు పోటీ చేసే స్థానాలపై వైసీపీ అధినేత ఎప్పుడు డెసిషన్ తీసుకుంటారోనన్నది సస్పెన్స్‌గా మారింది

## సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో ఫేక్ డాక్టర్..

## పేషెంట్ కు మత్తు ఇంజక్షన్ ఇచ్చి.. పది తులాల బంగారంతో పరార్...

సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో నకిలీ వైద్యుల చేతివాటం బయటపడింది.. పేషెంట్ కు ట్రీట్మెంట్ ఇవ్వలంటూ రూం లో వచ్చిన యాప్రాన్ వెసుకున్న ఓ మహిళ..వారి కుటుంబీకులందరిని బయటకు పంపి, పేషేంట్ కు స్పృహ లేకుండా చెసి పది తులాల బంగారం తో ఉడాయించింది..దీంతో విషయం గమనించి పేషేంట్ బంధువులు ఆసుపత్రి యజమన్యనికి ఫిర్యాదు చెయగా..వచ్చిందేవరో తమకు తెలియదంటూ స్పష్టం చెయడంతో మార్కెట్ పోలీసులకు ఫిర్యాదు చెశారు..ఓల్డ్ బోయిన్ పల్లి కి చెందిన సుధరాణి అనే మహిళ అనార్యోగంతో ఆసుపత్రి లో చెరింది.డిశ్చార్జ్ చెసె సమయంలో ..సుధరాణి ఉన్న గదిలోకి ఓ మహిళ యాప్రాన్ వెసుకోని వచ్చింది.. పేషేంట్ బంధువులను బయటకు వెళ్ళమంటూ సూచించడంతో వారంత బయటకు వెళ్ళగా..యాప్రాన్ వెసుకోని వచ్చిన మహిళ బయటకు వెళ్ళిన కోద్ది సమయనికి లోపలికి వెళ్ళి చెడగా..సుధరాణి స్పృహ కోల్పోయి ఉంది..వెంటనే యశోద ఆసుపత్రి యజమాన్యం కు ఈ విషయం తెలియజేయగా..తమకు ఎవరు వచ్చారో తెలియదంటూ స్పష్టం చెయడంతో వెంటనే మార్కెట్ పోలీసులకు ఫిర్యాదు చెశారు.అయితే యాప్రాన్ లో వచ్చిన మహిళ,నర్సింగ్ స్టాఫ్ రూం లో వెళ్ళి రావడం,అక్కడ సీసీ ఫుటేజ్ లో ఉండడం తో తెలిసిన వారి పనా,లేక మరేవరైన వచ్చారా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చెస్తున్నారు.పది తులాల బంగారం పోయిందంటూ ఫిర్యాదులో పెర్కోన్నారు.

# కోటప్పకొండ లో నాసిరకం ప్రసాదం

# భక్తుల మండిపాటు



పల్నాడు .. ప్రముఖ శైవ క్షేత్రంలో కొలువై ఉన్న త్రికోటేశ్వరున్ని నైవేద్యంపై అర్చక లు ఆగ్రహం వ్యక్తం చేసారు. నాణ్యతలేని బియ్యాన్ని నైవేద్యానికి ఇస్తున్నారని, స్వామికి పవిత్రంగా సమర్పించే నైవేద్యం ముక్క వాసనతో ఉందంటూ ఆరోపణలు చేసారు. ప్రసాదంగా స్వీకరించలేక కోతులకు వేసిన వైనం. ఇప్పటికే రాష్ట్రంలో ప్రసాదాలపై వివాదాలు నడుస్తున్న పరిస్థితి నడుస్తోంది. ఇప్పుడు త్రికోటేశ్వరస్వామి అన్న ప్రసాదంకు కూడా ఇలాంటి పరిస్థితి రావడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ సామ్రాజ్యవాద దాడిని ప్రతిఘటించండి

## - సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి

## పరవాడ. (లంకెలపాలెం)




అమెరికా, ఇజ్రాయిల్ సామ్రాజ్యవాద దాడిని ప్రజలంతా వ్యతిరేకించాలని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో పరవాడ మండలం లంకెలపాలెం జాతీయ రహదారిపై యుద్ధ వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గని శెట్టి మాట్లాడుతూ ఇరాన్ పై ట్రంప్ చేస్తున్న దాడులు అత్యధిక మంది అమెరికన్లు వ్యతిరేకిస్తున్నారు. ఇరాన్ పై ఇజ్రాయిల్ , అమెరికాల సామ్రాజ్యవాద దాడిని ఖండించని కేంద్ర బిజెపి ప్రభుత్వ వైఖరిని గని శెట్టి తప్పు పట్టారు. ఇరాన్ మన దేశానికి చిరకాల మిత్ర దేశం. మనకు అవసరమైన మూడు చమురులో అత్యధిక ఈ దేశం నుండి సరఫరా అవుతుంది. అలాంటి దేశంపై జరుగుతున్న ఈ క్రూర దాడులను కనీసం కేంద్ర బిజెపి ప్రభుత్వం ఖండించకపోవడం అమెరికా, ఇజ్రాయిల్ నేతలతో కేంద్ర బిజెపి పెద్దలకు ప్రభుత్వానికి ఉన్న కార్పొరేట్ అనుకూల. మతతత్వ అనుబంధం ప్రధానమైనదిగా కనబడుతుంది అని గని శెట్టి అన్నారు. అమెరికా యుధన్మాదాన్ని నిరసించాలని అన్నారు. యుద్ధం వద్దు శాంతి కావాలి అని నినాదాలు చేశారు. అమెరికన్ సామ్రాజ్యవాదం ప్రపంచ దేశాలపై పెత్తనంలో భాగంగా గత పది రోజులుగా ఇజ్రాయిల్ తో కలిసి అమెరికా ఇరాన్ పై చేస్తున్న యుద్ధం కారణంగా ప్రపంచ దేశాల్లో ముఖ్యంగా భారతదేశంలో ప్రజలు కు తీవ్ర నష్టం కలుగుతుంది అన్నారు, వెంటనే యుద్ధాన్ని ఆపాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. యుద్ధం కారణంగా దేశంలో గ్యాస్ ధరలను కేంద్ర బి జె పి ప్రభుత్వం పెంచిందని, మనదేశంలో హోటల్స్ సంక్షోభంలో చిక్కుకున్నాయి. కమర్షియల్ గ్యాస్ ధరలను భారీగా పెంచగా, క్షేత్రస్థాయిలో పిచ్చలవిడిగా జరుగుతున్న బ్లాక్ మార్కెటింగ్ తో హోటల్ యజమానులు దిక్కుతోచని పరిస్థితుల్లో చిక్కుకున్నారు. చిన్న హోటల్ రోడ్డు పక్కన బళ్ళు పై వ్యాపారాలు చేసుకునే వారి పరిస్థితి మరింత దారుణంగా మారింది. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుదలకు ఈ యుద్ధం అవకాశం ఇస్తుందని గని శెట్టి అన్నారు. చమురు నిక్షేపాల కోసం అమెరికా పన్నుతున్న కుట్రలను ప్రపంచ దేశాల్లో వ్యతిరేకిస్తున్నాయని, దేశంలోని బిజెపి ప్రభుత్వం మాత్రం మౌనం వహించి పరోక్షంగా ఇజ్రాయిల్ కు సహకరిస్తోందన్నారు. యుద్ధంలో అమెరికా ఇరాన్ లో ఆసుపత్రిలు, పాఠశాలలపై బాంబుల వర్షంతో పసిపిల్లల ప్రాణాలు పోతున్నాయని అన్నారు. విశాఖపట్నంలో జరిగిన ఐ ఎఫ్ ఆర్ కి వచ్చి వెనక్కి వెళ్తున్న నౌకపై అమెరికా దాడి చేసి 100 మంది ఇరాన్ సైనికులను శ్రీలంక సముద్ర జలాల్లో హత్య గావించింది అని గని శెట్టి అన్నారు. మోడీ ప్రభుత్వం అమెరికాకు జూనియర్ భాగస్వామిగా మారే చర్యలు విడనాడాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బొద్ధపు. శ్రీనివాసరావు , అప్పికొండ గోవిందా, టి శ్రీను, జి సూరప్పారావు, టి .మహాలక్ష్మి నాయుడు, టి అప్పారావు, రాజు తదితరులుపాల్గొన్నారు.

# గ్యాస్ కోసం ప్రజల బారులు

రంగారెడ్డి రాజేంద్రనగర్ ప్రాంతంలో గ్యాస్ కి సంబంధించిన బుకింగ్లు ఆగిపోవడంతో ఏజేన్సీల దగ్గర ప్రజలు బారులు తీరుతున్నారు. ఇప్పటికే బుకింగ్లు దాదాపుగా తీసుకున్నారు. అయినప్పటికీ గ్యాస్ సరఫరా ఆలస్యం కావడంతో చాలామంది అయోమయంలో పడుతున్నారు. అగ్ని ధ్వచ్ ఇండియన్ గ్యాస్ సర్వీస్ చింతల్ మెట్ గోదాం లో ఇప్పటికే ప్రజలంతా బారులు తీరి గ్యాస్ రావడం లేదని చెప్తున్నారు.

గ్యాస్ సరఫరా మాకు ఏ విధంగా వస్తుంది ఆ విధంగా జనాలకు సరఫరా చేస్తున్నామని ఏజెన్సీ ప్రతినిధి కుమార్ గౌడ్ తెలిపారు. గ్యాస్ సరఫరా రాకపోవడంతోనే బుకింగ్లని ఆపడం జరిగింది గ్యాస్ సర్ఫర రాగానే వెంటనే బుకింగ్ చేసుకున్న ప్రతి ఒక్కరికి గ్యాస్ అందజేస్తామని అన్నారు.

## ముస్లీంలను ఓట్ బ్యాంకుగా చూస్తున్న కాంగ్రెస్

సికింద్రాబాద్ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లీం లను ఓటు బ్యాంకు లా చూస్తుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. బుధవారం సాయంత్రం మోండా డివిజన్ లోని ఇస్లామియా మజీద్ లో ముస్లీం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన హాజరయ్యారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఉపవాసం (రోజా) చేపట్టిన ముస్లీం సోదరులకు పండ్లు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులు నెలరోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉదయం నుండి సాయంత్రం వరకు ఉపవాస దీక్షలు చేపడతారని పేర్కొన్నారు. సాయంత్రం దీక్షలు ముగిసిన అనంతరం ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. ఈరోజు ఇఫ్తార్ ఏర్పాటు చేసిన ఆయూబ్, ఆసీఫ్ లను ఆయన అభినందించారు. కేసీఆర్ ప్రభుత్వం రంజాన్ సందర్భంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు లు ఏర్పాటు చేయడమే కాకుండా, రంజాన్ కిట్ ల క్రింద నూతన దుస్తులను అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా రంజాన్ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ప్రభుత్వం ఆధ్వర్యంలో మసీదు లు, ఈద్గా ల వద్ద అన్ని ఏర్పాట్లు చేసినట్లు గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మౌలానా, ఇమామ్ లకు గౌరవ వేతనం ఇచ్చిన ఘనత కూడా కెసిఆర్ ప్రభుత్వానిదేనని వివరించారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లీం లను పట్టించుకోవడం లేదని, తమ ప్రభుత్వం అమలు చేసిన అన్ని కార్యక్రమాలు తుంగలో తొక్కిందని విమర్శించారు.

ఓట్లను ఉపయోగించుకొని అల్లా దీవెనలతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రస్తుతం జరుగుతున్న అమెరికా, ఇరాన్, ఇరాక్ యుద్ధంతో రానున్న రోజులలో సమస్యలు ఏర్పడనున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ముందుగా ఇటీవల మాజీద్ లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించగా, కమిటీ సభ్యులు వివరించారు.

# మూడు షరతులతో యుద్ధ విరమణ

తెహ్రాన్ యుద్ధం ముగించేందుకు అమెరికా, ఇజ్రాయెల్ కు ఇరాన్ మూడు షరతులు విధించింది. ఇరాన్ హక్కులను అంతర్జాతీయంగా గుర్తించాలని తెహ్రాన్ డిమాండ్ చేసింది. యుద్ధ దాడులతో జరిగిన నష్టాలకు పరిహారం చెల్లించాలని ఇరాన్ షరతు పెట్టింది. భవిష్యత్తులో ఇరాన్పై దాడులు జరగవని హామీ ఇవ్వాలని అమెరికా, ఇజ్రాయెల్ను కోరింది. ఈ మూడు షరతులు నెరవేరితే మాత్రమే యుద్ధానికి ముగింపు అంటోంది. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ ఇరాన్ ప్రకటన విడుదల చేసింది. మరోవైపు, ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య మిసైల్ దాడులు కొనసాగుతున్నాయి. యుద్ధంపై మధ్యవర్తిత్వానికి కొన్ని దేశాలు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

# హర్మ్యూజ్‌లో అనుమతి..

# భారత్‌కు భారీ ఊరట

పశ్చిమాసియాలో యుద్ధంతో తీవ్ర అనిశ్చితి నెలకొంది. హర్మ్యూజ్ జలసంధిని ఇరాన్ ఆధీనంలోకి తీసుకోవడంతో చమురు రవాణాపై తీవ్ర ప్రభావం పడింది. ఈ నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. భారతీయ జెండాతో హర్మ్యూజ్‌లో ప్రయాణించే నౌకలకు ఇరాన్ అనుమతించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. భారత్, ఇరాన్ విదేశాంగ మంత్రుల మధ్య జరిగిన చర్చల అనంతరం ఈ నిర్ణయం వెలువడింది. ఇప్పటికే భారత్‌కు చెందిన రెండు చమురు ట్యాంకర్‌లు సురక్షితంగా హర్మ్యూజ్‌లో ప్రయాణించినట్లు సమాచారం.

# స్థానిక ఎన్నికల్లో

# వైకాపా గట్టిపోటి దాడిశెట్టి రాజా

తుని రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టి పోటీ ఇవ్వబోతుందని నియోజకవర్గంలో అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందనీ మాజీ మంత్రి,వైసీపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా తెలిపారు. వైసీపీ 15 ఏళ్ల ప్రజాప్రస్థానంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా ప్రజల పక్షాన నిలిచి ముందుకు సాగుతుందని అన్నారు. . కాకినాడ జిల్లా తునిలో వైసిపి 16వ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొని జెండా ఆవిష్కరించారు.

# తాగిన మత్తులో వీరంగం

మేడ్చల్ ఉప్పల్ బీరప్పగడ్డ లోని శ్రీ విజయ దుర్గ వైన్స్ వద్ద గంజాయి మత్తులో ఎల్లారెడ్డి అనే వ్యక్తి హల్చల్ చేశాడు. హల్చల్ చేస్తూ వైన్స్ వద్ద ఉన్న ఫిష్ అమ్మే వ్యక్తిని, వైన్స్ సిట్టింగ్ లో ఉన్న కస్టమర్ ల వద్ద వీరంగం సృష్టించాడు. బీర్ బాటిల్ పగలకొట్టి సిట్టింగ్ లో ఉన్న వ్యక్తుల వద్ద భయాందోళన సృష్టించాడు. బీర్ బాటిల్ పట్టుకొని వ్యక్తుల పైకి వెళ్తుంటే వైన్స్ వద్ద కనీసం ఆపేవాళ్లు లేకుండా పోయింది. ఎల్లారెడ్డి, మరికొంత మంది గంజాయి బ్యాచ్ సేవిస్తూ జులాయిగా తిరుగుతారని తెలుస్తుంది. విజయ దుర్గ వైన్స్ వద్దకి ఒక్క ఎల్లారెడ్డి మాత్రమే వచ్చి హల్చల్ చేశాడు. ఎల్లారెడ్డి తో పాటు వారి బ్యాచ్ వస్తె పరిస్థితి ఎలా ఉండేదో ఊహించలేని పరిస్థితి. వైన్స్ షాప్ యజమానులు, భద్రతపై దృష్టి సారించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని వైన్స్ షాప్ చుట్టు ప్రక్కల ప్రజలు చర్చించుకుంటున్నారు. బారును తలపించే విధంగా సిట్టింగ్ ఉండడం వలన శ్రీ విజయ దుర్గ వైన్స్ వద్ద పాదచారులు నడిచే ఫుట్ పాత్ లలో మద్యం ప్రియులు బైక్ లను పార్కింగ్ చేస్తున్నారు.

## మార్చి 13న మహతిలో టిటిడి ఉద్యోగుల క్రీడోత్సవాల ముగింపు సమావేశం

తిరుపతి, 2026 మార్చి 12 టిటిడి ఉద్యోగుల వార్షిక క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమం మార్చి 13వ తేదీ శుక్రవారం సాయంత్రం 4. 30 గంటలకు తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించనున్నారు. 2026, టిటిడి ఉద్యోగుల వార్షిక క్రీడాపోటీలలో భాగంగా ఫిబ్రవరి 9నుండి 26వ తేదీ వరకు పలు క్రీడా పోటీలు నిర్వహించిన విషయం విధితమే. ఈ సందర్భంగా క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేయనున్నారు. అనంతరం టిటిడి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించనున్నారు.

## నేరేడ్మెట్ లో ఎక్సైజ్ సీఐ జ్యోతి భర్త ఆత్మహత్య

మేడ్చల్ ఎక్సైజ్ శాఖలో సిఐ గా పనిచేస్తున్న జ్యోతి భర్త శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్నాడు. జ్యోతి వేధింపులు తన లేక ఆత్మహత్య చేసుకుంటున్నానంటూ సూసైడ్ రాసాడు. సీఐగా ప్రమోషన్ పొందినప్పటి నుండి తన దగ్గరికి రావడం లేదని తనపై కట్నం వేధింపులకు తో పాటు విడాకుల కోసం దరఖాస్తు చేసుకుందని సూసైడ్ నోట్లో పేర్కొన్నాడు. పోలీస్ స్టేషన్ కి పిలిపించి తనను బెదిరింపులకు పాల్పడేదని సూసైడ్ నోట్లో రాసాడు. వేధింపుల తాళలేక ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సూసైడ్ నోట్లో పేర్కొన్నాడు.

## నిర్మల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి ముగ్గురి పరిస్థితి విషమం

నిర్మల్ జిల్లా నిర్మల్ మండలం కొండాపూర్ గ్రామ శివారులో నేషనల్ హైవే 44 పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం సోంపూర్ గ్రామం నుండి నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో జరుగుతున్న బంధువుల పెళ్ళికి వ్యానులో వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. నేషనల్ హైవే 44 పై మ్యాక్స్ వ్యాను వెనక భాగం టైరు పేలి బోల్తా పడి పల్టీలు కొట్టింది. వ్యానులో ఆడ, మగ, పిల్లలు, పెద్దలు కలిపి మొత్తం 21 మంది ప్రయాణికులు వున్నారు. ఘటనలో బరాడే లక్ష్మణ్ (60), బోయిన్వాడ్ తులసీదాస్ (38)ఇద్దరు మృతి చెందారు. సోదర్ వాడ్ బాలాజీ (42) తోపాటు మరో ఇద్దరి పరిస్థితి విషమంగా వుంది. నిర్మల్ జిల్లా కేంద్ర ఆస్పత్రిలో క్షతగాత్రులకు వైద్య చికిత్సలు అందిస్తున్నారు.

## శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి పుష్పయాగానికి మార్చి 14న అంకురార్పణ మార్చి 15న పుష్పయాగ మహోత్సవం

తిరుపతి, 2026 మార్చి 12 శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పుష్పయాగానికి మార్చి 14వ తేదీ సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు అంకురార్పణ నిర్వహిస్తారు. మార్చి 15న పుష్పయాగం సందర్భంగా ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగలి, మల్లె, జాజి సంపంగి, రోజా, కలువలు వంటి పలురకాల పుష్పాలతో స్వామివారికి అభిషేకం చేస్తారు. అనంతరం సాయంత్రం 5.30 నుండి 6.30 గంటల వరకు తిరుచ్చిపై స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను అనుగ్రహంచనున్నారు. ఆలయంలో ఫిబ్రవరి 8 నుండి 16వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం తెలిసిందే. బ్రహ్మోత్సవాల్లో అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని విశ్వాసం. మార్చి 14వ తేదీ నుండి శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయం వద్ద భక్తులకు టికెట్లు అందుబాటులో ఉంటాయి. గృహస్తులు(ఇద్దరు) రూ.516/- చెల్లించి టికెట్ కొనుగోలుచేసి పుష్పయాగంలో పాల్గొనవచ్చు. పుష్పయాగాన్ని పురస్కరించుకుని మార్చి 15న నిత్య కల్యాణోత్సవం సేవను టీటీడీ రద్దు చేసింది.

## ఘనంగా వైకాపా అవిర్భావ దినోత్సవ వేడుకలు

విజయవాడ ఎన్టీఆర్ జిల్లా వైసీపీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ కార్యాలయంలో వైసీపీ జెండా ఆవిష్కరించిచారు. తరువాత కంట్రోల్ రూమ్ లోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పిం,ఆనే. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ వెల్లంపల్లి శ్రీనివాస్,, సెంట్రల్ నియోజకవర్గం ఇంచార్జ్ మల్లాది విష్ణు,, మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.
వెల్లంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ వైసీపీ పదిహేను సంవత్సరాలు పూర్తి చేసుకుని పదహారో సంవత్సరం లోకి అడుగుపెట్టింది. వైఎస్ఆర్ ఆశయాలను జగన్ ముందుకు తీసుకెళ్లారు. చంద్రబాబు కి ఇది నా పథకం అని చెప్పుకోవటానికి ఏమి లేదు. వైఎస్ఆర్ పథకాలకు మారూ పేరుగా నిలిచారు. పేదవారి జీవితాల్లో అయన వెలుగులు తెచ్చారని అన్నారు. దేవినేని అవినాష్ మాట్లాడుతూ వైసీపీ ప్రారంభం నాటి నుంచి జగన్ ను అనేక ఇబ్బందులు పెట్టారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వైఎస్ఆర్ ఆశయ సాధన కోసం వెనుకడుగు వేయలేదు. వైఎస్ఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి 151 సీట్లతో అధికారంలోకి వచ్చారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి చూపించారు. పేదలకు అన్ని విధాలుగా అండగా ఉంటూ న్యాయం చేశాడు. వైఎస్ఆర్ పేరు చెబితేనే ఎన్నో పథకాలు గుర్తుకు వస్తాయి. ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్య శ్రీ లాంటి ఎన్నో గొప్ప పథకాలకు అయన ఊపిరి పోశారు. నలభై ఏళ్ళ ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు పేదలకు కు చేసిందేమీ లేదు.
రాబోయే కాలంలో మళ్ళీ వైసీపీ అధికారం లోకి వచ్చే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. మల్లాది విష్ణు మాట్లాడుతూ వైఎస్ఆర్ పాలన అందరికీ ఆదర్శ ప్రాయం. వివిధ రాష్ట్రాలు అయన పాలనను ఆదర్శంగా తీసుకున్నారు. అన్ని వర్గాలకు ఏ విధంగా న్యాయం చేయాలని వైఎస్ఆర్ చేసి చూపించారు. అయన ఆశయాలను జగన్ ముందుకు తీసుకెళ్లి పెదాలకు అండగా నిలిచారు. కూటమి పాలనను వైసీపీ ఎండగడుతుంది. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని అన్నారు.

# అభయారణ్యానికి చేరుకున్న పెద్దపులి

కాకినాడ జిల్లాలో కలవరపెడుతున్న పెద్దపులి ప్రత్తిపాడు మండలం దారపల్లి జలపాతానికి చేరువలో అభయారణ్యానికి చేరుకుంది. పెద్ద పులి సంచారం పోలవరం ,కాకినాడ జిల్లాలలో కలకలం రేపింది. పులి కదలికలను అటవీ అధికారులు విహెచ్ఎఫ్ ఆధారంగా గుర్తించారు. లాట్ లాంగ్ ద్వారా వ్యాఘ్ర గమనాన్ని గుర్తిస్తున్నారు. దారపల్లి పరిసర ప్రాంతాలన్నీ ఎత్తైన కొండలు దట్టమైన అడుగుతో ఉండడంతో డ్రోన్ కెమెరా ద్వారా బెంగాల్ టైగర్ ను బంధించడం వీలు కావట్లేదు. పులి సంచారంతో అప్రమత్తమైన యంత్రాంగం, హుటాహుటిన దారపల్లి కి చేరుకుంది. ఆర్డీవో శ్రీధర్, తాసిల్దార్ సూర్యప్రభ ప్రజలను అప్రమత్తం చేసారు. అధికారులు పరిసర ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. దారపల్లి సమీపంలో మార్గాల్లో రాకపోకలపై ఆంక్షలు విధించారు. బురద కోట కొండపై ఉన్న నాలుగు తండాలు గోకవరం పులి గోగుల మెట్టు చింత మూరుపేట గ్రామాలలో పర్యటిస్తూ ప్రజలకు జాగ్రత్తలు సూచనలు ఇచ్చారు. జలపాతానికి వెళ్లే మార్గాలను మూసివేసినట్లు ఏలేశ్వరం ఎఫ్ఆర్ఓ దుర్గా రాంప్రసాద్ ప్రకటించారు. ప్రజలు ఆందోళన చెందవద్దని సాధ్యమైనంత వరకు ఇళ్ళలోనే ఉండాలని ఎమ్మెల్యే సత్య ప్రభ సూచించారు.

## శనివారం నుంచి తెలంగాణ పదో తరగతి పరీక్షలు పరీక్షలకు ఏర్పాట్లు చేసిన స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్

హైదరాబాద్ ఈ నెల 14 నుంచి ఏప్రిల్ 16 వరకు తెలంగాణలో పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల కోసం 2 వేల 6 వందల 76 ఎగ్జామ్ సెంటర్ల ఏర్పాటు చేసారు. 5 లక్షల 28 వేల 239 మంది విద్యార్థులు ఎస్ఎస్సీ పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9:30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు పరీక్షలు జరగనున్నాయి. 8096958096 మీ సేవ జీ వాట్సప్ మొబైల్ నెంబర్ కు హై మెసేజ్ తో విద్యార్థులు హాల్ టికెట్ పొందే అవకాశం వుంది. హాల్ టికెట్ మీద క్యూ ఆర్ కోడ్ తో ఎగ్జామ్ సెంటర్ లొకేషన్ తెలుసుకునే అవకాశం వుంది. గత ఏడాది పదో తరగతి పరీక్షల్లో 92.78 శాతం ఉత్తీర్ణత విద్యార్థులు సాధించారు.

## దేశం, ప్రపంచంలో సంక్షోభం చింతామోహన్,

తిరుపతి మన దేశంలో, ప్రపంచంలో సంక్షోభం పరిస్థితులు కనిపిస్తోంది. ట్రంప్ ఒక పిచ్చివాడు. పిచ్చోడి చేతిలో రాయిలాగా ప్రపంచం చేరిపోయిందని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నేత చింతా మోహన్ అన్నారు. గురువారం నాడు అయన మీడియాతో మాట్లాడారు. సెక్స్ రాకెట్ లో ప్రపంచదేశాధినేతలు ఇరుక్కున్నారు. ఎప్స్టీన్ అనే వ్యక్తి పెద్ద పెద్ద పెట్టుబడిదారులకు, దేశాధినేతలకు ముండలను సప్లయ్ చేస్తున్నాడు. రష్యాకు చెందిన 30 ఏళ్ల అమ్మాయిలతో, 70, 80 ఏళ్ల వయసు గల అధినేతలు సెక్స్ రాకెట్ లో ఇరుక్కున్నారు. న్యూడ్ ఫోటోలు, వీడియోలు ఇరాన్ దేశంలో ఉన్నాయనే భయంతో బాంబులు పడ్డాయి. ఇదీ అసలు రహస్యం. రేపటి దాక గ్యాస్ ఉంటుందని చెప్పగలిగే మొనగాడు ఎవరైనా ఉన్నారా? ధరలు పెరగదని చెప్పే ధీరుడు ఎవరైనా ఉన్నారా? లక్షల కోట్లు రూపాయలు ఖర్చు పెట్టి, యుద్ధ విమానాలు కొంటున్నారు. నెహ్రూ, మన్మోహన్ సింగ్ హాయాంలో ప్రజల డబ్బుతో ఎన్ని యుద్ధ విమానాలు కొన్నారు? యుద్ధం జరగబోయే రెండు రోజుల ముందు ప్రధాని ఇజ్రాయెల్ వెళ్లాడు. శాలువాలు కప్పించుకున్నాడు. ఆయన సాధించిన విదేశీ దౌత్య విజయాలు ఏందని ప్రశ్నించారు.

ఏపీలో నలుగురు బ్రోకర్లు.

ఏపీ కి నలుగురు బ్రోకర్లు ఉన్నారు. వాళ్ళు చెప్పిన పనులే అధికారులు చేస్తున్నారు. ఫైళ్ళపై సంకాతాలు పెడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ అవినీతిలో కూరుకుపోయింది. పేరుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్, కలెక్టర్లతో కాన్ఫరెన్స్, పింఛన్లు పంపిణీకే ముఖ్యమంత్రి పరిమితం అవుతున్నారు. హైదరాబాద్ లో ఇంకా 50 ఏళ్ళ కామన్ క్యాపిటల్ గా వుండివుండొచ్చు. కానీ కెసిఆర్ కేసు, అరెస్టుకు భయపడి చంద్రబాబు అమరావతికి పరుగెత్తాడు.

## ఘట్కేసర్ ఔటర్ రింగ్ రోడ్ పై లారీ బోల్తా

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి ఔటర్ రింగ్ రోడ్డుపై అదుపుతప్పిన లారీ బోల్తా పడింది. ఆ సమయంలో వేరే వాహనాలు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఘటనలో డ్రైవర్, క్లీనర్ కి స్వల్ప గాయాలు అయ్యాయి. వారిని ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## టేకుమట్ల మండల నూతన ఎస్సైగా అమూల్య



భూపాలపల్లి టేకుమట్ల మండలంలో నూతన ఎస్సైగా అమూల్య బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన ఎస్సై దాసరి సుధాకర్ బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో అమూల్య బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అమూల్య మాట్లాడుతూ, మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా బాధ్యతలు నిర్వహిస్తానని, ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా సంప్రదించాలని తెలిపారు.

# పెట్టుబడుల అమలు లో..

## కలెక్టర్లు ప్రో యాక్టివ్ గా వుండాలి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్సులో జిల్లాల వారీగా ర్యాంకులు ,సీఎం చంద్రబాబు

అమరావతి రెండో రోజు జిల్లా కలెక్టర్ల సదస్సులో రాష్ట్రంలో పెట్టుబడి ప్రతిపాదనలపై సీఎం చంద్రబాబు సమీక్ష జరిపారు. పెట్టుబడుల ప్రతిపాదనలపై జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశం చేసారు.
స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విషయంలో జిల్లా కలెక్టర్ల మధ్య పోటీ పెట్టాలని సీఎం సూచించారు. పెట్టుబడులు రాబట్టడం... వాటిని గ్రౌండ్ అయ్యేలా చూడడంలో కలెక్టర్లు ప్రోయాక్టీవ్ గా ఉండాలని సీఎం ఆదేశించారు.
జిల్లాల్లో ఉన్న అవకాశాలు, అనుకూలతల ఆధారంగా పెట్టుబడులు సహా వివిధ రంగాలను ప్రోత్సహించేలా కలెక్టర్లు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు.
ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులను వేగంగా గ్రౌండ్ అయ్యేలా చర్యలు చేపట్టాలి. పెట్టుబడులను ఆకర్షించేలా జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి. పెట్టుబడులు వస్తే... స్థానికంగా యువతకు ఉపాధి, ప్రజల తలసరి ఆదాయం పెరుగుతాయి. విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్ డెవలప్మెంట్ ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తున్నాం. విశాఖ రీజియన్ కు పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, మరావతికి పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ , తిరుపతి రీజియన్ కు ముఖేష్ కుమార్ మీనా బాధ్యత వహిస్తారు. రీజియన్ల వారీగా పరిశ్రమలు, పెట్టుబడులు, ఆయా ప్రాంతాల ఆర్థికాభివృద్ధి బాధ్యతను ఈ అధికారులు తీసుకుంటారు. పెట్టుబడులపై ఎప్పటికప్పుడు కలెక్టర్లు సమీక్షించి ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేందుకు తక్షణం చర్యలు చేపట్టాలని అన్నారు.
అనుమతులు వేగంగా ఇవ్వటంతో పాటు భూ కేటాయింపులు కూడా యుద్ధ ప్రాతిపదికన జరిగేలా చూడాలి. పరిశ్రమలకు నీటిని ఇస్తేనే వేగంగా ఉత్పాదన ప్రారంభిస్తారు. ఓర్వకల్లులో పారిశ్రామిక క్లస్టర్ రూపకల్పన చేశాం. ఇప్పుడు ఎయిర్ పోర్టు లాంటి మౌలిక సదుపాయాలు కూడా వచ్చాయి. ఇప్పుడు భవిష్యత్తులో ఓ మేజర్ పారిశ్రామిక హబ్ గా మారుతుంది. కడప జిల్లాలో కొప్పర్తి కూడా ఆ పారిశ్రామిక క్లస్టర్ గా తయారు కావాలి. జిల్లాల్లో పెట్టుబడులు మీటింగులు పెట్టాలి. పెట్టుబడులు రాబట్టేందుకు కలెక్టర్లు చొరవ తీసుకోవాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్సులో జిల్లాల వారీగా ర్యాంకులిస్తాం.
2019-24లో రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి ఎవ్వరూ ముందుకు రాలేదు. అమర్ రాజా కంపెనీ తిరుపతిలో కార్పోరేట్ ఆఫీస్ పెట్టింది... వారినీ గత పాలకులు పారిపోయేలా చేశారు. 2014-19లో పరిశ్రమలకు ఇచ్చిన భూములను గత ప్రభుత్వం వేరే అవసరాలకు వాడేసింది. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఏపీని బెంగళూరుకు పోటీగా తీర్చిదిద్దాం. మోస్ట్ లివబుల్ సిటీగా హైదరాబాద్ ను తీర్చిదిద్దాం... ఎకో సిస్టం కల్పించాం. ఇప్పుడు ఆ ఫలితాలు హైదరాబాద్ అనుభవిస్తోంది.
ఇప్పుడు రాష్ట్రం మొత్తం అదే తరహా ఎకో సిస్టం ఏర్పాటు చేస్తున్నాం. ఏదైనా జిల్లాల్లో పరిశ్రమలు రాకుంటే ఆ జిల్లాల్లో టూరిజం ప్రమోట్ చేయాలి... లేదా ఐటీని ప్రమోట్ చేయాలి... ఎస్ఎంఈలు ప్రమోట్ చేయాలి.. అగ్రికల్చర్ ప్రమోట్ చేయాలి. ఇలా ఏదోక రంగంలో ఆయా జిల్లాలకున్న ప్రత్యేకతలను దృష్టిలో పెట్టుకుని.. అనుకూలతలను దృష్టిలో పెట్టుకుని ఆయా రంగాల్లో అభివృద్ధి చేయాలి. ఆయా జిల్లాలకున్న అడ్వాంటేజీలను ప్రమోట్ చేయాలి.. పెట్టుబడులను ఆకర్షించాలి. అందరూ తమ దగ్గరకే రావాలని జిల్లా కలెక్టర్లు... మంత్రులు అనుకోకూడదని అయన అన్నారు.

## బద్వేల్ పట్టణంలో పరిశుభ్రత, భద్రత, అభివృద్ధి మా ధ్యేయం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి



బద్వేల్ పట్టణ అభివృద్ధి, పరిశుభ్రత ప్రజల భద్రతే తమ ముఖ్య లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి గురువారం తెలిపారు. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుండి ఈ రోజు వరకు బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో భారీ స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ రితేష్ రెడ్డి చొరవతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి పి. నారాయణని కలిసి బద్వేల్ మున్సిపాలిటీకి అవసరమైన నిధులు తీసుకువచ్చి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అమృత్ పథకం కింద సుమారు ?120 కోట్ల వ్యయంతో బద్వేల్ పట్టణంలోని ప్రతి ఇంటికి త్రాగునీరు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. అదేవిధంగా నాగుల చెరువు సుందరీకరణ కోసం కూడా ప్రత్యేకంగా నీటి వనరులు తీసుకురావడం జరిగిందని వివరించారు. అలాగే పట్టణంలో ఎప్పుడూ లేనివిధంగా సిసి రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, ప్రజలు నివసించే ప్రాంతాల్లోనే రోడ్లు వేయాలనే సంకల్పంతో ప్రజల సమస్యలను గుర్తించి వార్డ్ వారీగా అభివృద్ధి పనులు చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీలో డ్రైనేజ్ వ్యవస్థ కు 32 కోట్ల నిధులు మంజూరు కోసం డీఆర్ ప్రతి వార్డులో డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరచడానికి తయారు చేస్తున్నామని తెలిపారు.

## లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే ఇద్దరు మృతి

ఖమ్మం సత్తుపల్లి మండలం నారాయణపురం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ ఢీ కొట్టడంతో జామకాయలు అమ్ముకునే ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. రేజర్ల గ్రామానికి చెందిన నాగేశ్వరరావు, మండాలపాడు గ్రామానికి చెందిన సులోమాన్ జామకాయలను బండ్ల పై తిరుగుతూ విక్రయిస్తుంటారు. ఈ రోజు జామకాయలను కొనుగోలు చేసేందుకు నారాయణపురం గ్రామ సమీపంలోని తోటలకు వెళ్లి కాయలను కొనుగోలు చేసి ఇద్దరూ చెరొక బండిపై టౌన్ కు వెళుతుండగా ఎదురుగా వచ్చిన లారీ ఢీ కొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన నాగేశ్వరరావు, సులోమాన్ అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ పరారయ్యాడు. జామకాయలు అమ్ముకొని కుటుంబాన్ని పోషిస్తున్న ఇద్దరు ఇంటి పెద్దలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను పోస్టార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు..

# నూతనంగా ఎన్నికైన సర్పంచ్, మున్సిపల్ చైర్మెన్ కు, కౌన్సిలర్లు గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలి

**గ్రామాలను మోడల్ గ్రామ పంచాయతీ లుగా తీర్చిదిద్దాలి:**
**భవిష్యత్ తరాలకు గుర్తుండిపోయేలా అభివృద్ధి పథం లో ముందుండాలి:**
**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా సర్పంచ్, కౌన్సిలర్ల శిక్షణ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పాల్గొని దిశా నిర్దేశం చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**






**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి**రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై సర్పంచ్‌లు, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్లకు అవగాహన కల్పించేందుకు గురువారం కళాభారతి వేదికగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.

తేది 06 మార్చి 2026 నుండి 12 జూన్ 2026 వరకు అమలు చేయనున్న ఈ కార్యాచరణ ప్రణాళిక పై నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు విస్తృత అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం "జయ జయ హే తెలంగాణ" గీతంతో కార్యక్రమం ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయాలని తెలిపారు. ప్రభుత్వం రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో స్థానిక ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని సూచించారు.

అదేవిధంగా 10 థీమ్‌లపై పూర్తి అవగాహన కలిగి గ్రామ పంచాయతీలను మోడల్ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని ఆయన పేర్కొన్నారు.

గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లు, కౌన్సిలర్లు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు భవిష్యత్ తరాలు గుర్తుంచుకునేలా ఉండాలని ఆయన సూచించారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పచ్చదనం పెంపు, పారిశుధ్యం, తాగునీటి సదుపాయం, విద్యా మరియు ఆరోగ్య సేవల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో గ్రామాలను స్వచ్ఛంగా, సుస్థిరంగా అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు.

అభివృద్ధి పనులను పారదర్శకంగా అమలు చేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని సర్పంచ్‌లు, కౌన్సిలర్లకు కలెక్టర్ పిలుపునిచ్చారు

ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడంతో పాటు గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధి కోసం "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కింద 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తోందన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరాలంటే గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ఈ ప్రణాళికలో భాగంగా మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థలు, రోడ్డు ప్రమాదాలు , సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, గ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో సర్పంచులు, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతం చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గ్రామ పంచాయతీ, మున్సిపల్, ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. సమావేశం ప్రారంభంలో పీఎూలు, మున్సిపల్ కమిషనర్ల ద్వారా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి హాజరు నమోదు నిర్వహించారు.

గ్రామాల అభివృద్ధి, పరిసరాల పరిశుభ్రతపై జిల్లా పంచాయతీ అధికారి (ఞూ) వివరించగా, తాగునీటి సరఫరా మరియు వేసవి కార్యాచరణ ప్రణాళికపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (RWS) వివరణ ఇచ్చారు. ఉపాధి హామీ పథకం (EGS), SERP కార్యక్రమాలు, వనమహోత్సవం, నర్సరీల ఏర్పాటు, పచ్చదనం పెంపు, అలాగే పట్టణ ప్రాంతాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఞ=ఞూ వివరించారు.

నాణ్యమైన విద్య అందించడం, మధ్యాహ్న భోజన పథకం (MDM) సమర్థవంతమైన అమలు, విద్యార్థుల నమోదు పెంపు, డ్రాపౌట్‌లను తగ్గించే చర్యలపై జిల్లా విద్యాశాఖ అధికారి సమీక్షించారు. సంక్షేమ హాస్టళ్లు మరియు నివాస విద్యాసంస్థల పరిస్థితిపై DSCDO వివరాలు అందించారు.

మధ్యాహ్న భోజన విరామం అనంతరం ప్రసూతి, శిశు సంరక్షణ, రోగనిరోధకత, వైద్య సేవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి ప్రభుత్వ వైద్య కళాశాలకు రిఫరల్ విధానం, వెక్టర్ జనిత వ్యాధుల నియంత్రణపై ఞవీడఞూ , ఞజఞూ వివరించారు.

రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని ACP నిర్వహించగా, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణకు సంబంధించిన CPR ప్రదర్శనను ఞవీడఞూ బృందం నిర్వహించింది. డ్రగ్స్ వినియోగం నివారణపై అవగాహన కార్యక్రమాన్ని ఎక్సైజ్ సూపరింటెండెంట్ వివరించారు.

ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, అంగన్‌వాడీ కేంద్రాల సేవలు, పోషకాహారం, గర్భిణీ స్త్రీల పర్యవేక్షణ, SAM/MAM కేసుల నిర్వహణపై జిల్లా సంక్షేమ అధికారి వివరించారు.

పంటల వైవిధ్యీకరణ, సౌర వ్యవస్థల ప్రయోజనాలు, నేల ఆరోగ్య కార్డుల జారీ, యూరియా యాప్ వినియోగం, నానో యూరియా ప్రయోజనాలపై జిల్లా వ్యవసాయ అధికారి అవగాహన కల్పించారు.

ఆయిల్ పామ్ మరియు ఇతర ఉద్యాన పంటల సాగుపై జిల్లా ఉద్యాన శాఖ అధికారి (DHSO) వివరించగా, పర్యావరణ పరిరక్షణ మరియు అటవీ సంరక్షణపై జిల్లా అటవీ అధికారి (DFO) వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై పీడీ హౌసింగ్ వివరాలు అందించారు. అదనంగా క్రీడలు మరియు యువజన కార్యకలాపాల ప్రోత్సాహంపై జిల్లా యువజన మరియు క్రీడల అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర,ఞూఞూ చైతన్య, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, చైర్మెన్ లు,వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్లు, సర్పంచులు, వార్డు సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా గురువారం** ఈ నెల 14 వ తేదీ నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు.

పదవ తరగతి పరీక్షలు -- విద్యార్థులు , అధికారులు కోసం సూచనలు

జిల్లా లో పదవ తరగతి పరీక్షలు ఈ సంవత్సరం 14.03.2026 నుండి 16.04.2026 వరకు మొత్తం 65 రెగ్యులర్ సెంటర్లలో జరుగనున్నాయి. మొత్తం 13,154 విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతారు.

ప్రధాన సూచనలు:

పరీక్షా అధికారులు:

చీఫ్ సూపరింటెండెంట్ మరియు డిపార్టుమెంటల్ అధికారులు -- 65

ఇన్విజిలేటర్లు -- 739

పరీక్షా సమయం: ఉదయం 09:30 AM నుండి 12:30 PM వరకు.

విద్యార్థులు తమ కేటాయించిన కేంద్రానికి ఒక గంట ముందుగానే చేరాలి.

హాల్ టికెట్:

అధికారిక వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు: www.bse.telangana.gov.in??

పరీక్షా కేంద్రానికి హాల్ టికెట్, రైటింగ్ ప్యాడ్, పెన్స్, పెన్సిల్స్ మాత్రమే తీసుకెళ్ళాలి.

నిషేధిత వస్తువులు:

సెల్ ఫోన్లు, పేజర్లు, క్యాల్క్యులేటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, పాఠ్యపుస్తకాలు, ప్రింటెడ్ మెటీరియల్స్, నకలులు నేరుగా కేంద్రానికి తీసుకురావడం అనుమతించబడదు.

పరీక్షా వ్యవహారం:

విద్యార్థులు పరీక్ష సమయంలో కేంద్రం నుంచి బయటకు వెళ్ళకూడదు, సమాధాన పత్రం పూర్తయినప్పటికీ, కేటాయించిన సమయం ముగిసే వరకు హాల్ లో ఉండాలి.

హాల్ టికెట్ లేదా ావీ= షీట్ లో ఏవైనా తప్పులు ఉంటే, ఇన్విజిలేటర్ లేదా చీఫ్ సూపరింటెండెంట్ కి వెంటనే తెలియచేయాలి.

కంట్రోల్ రూమ్:

24 గంటల పాటు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 9959670118 కు కాల్ చేసి నివృత్తి చేసుకోవాలని తెలిపారు.

## జనగణన-2027 జిల్లా, ఛార్జ్ స్థాయి అధికారుల శిక్షణా కార్యక్రమంపై కలెక్టర్ సమీక్ష




**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**'హౌస్‌లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్' ప్రక్రియ పారదర్శకంగా, ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ? 'జనగణన-2027'లో భాగంగా 'హౌస్‌లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్' ప్రక్రియపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హెచ్.ఎల్.బి క్రియేటర్ అప్లికేషన్ వినియోగం, పటాల తయారీ, సెల్ఫ్ ఎన్యూమరేషన్ వంటి కీలక అంశాలపై అధికారులకు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఎన్యూమరేషన్ బ్లాక్ పరిధిని స్పష్టంగా గుర్తించి, సరిహద్దులను నిర్ణయించడంలో హెచ్.ఎల్.బి క్రియేటర్ వెబ్ మ్యాపింగ్ అప్లికేషన్‌ను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వార్డుల విభజన, స్లమ్ ఏరియాల గుర్తింపు, జియో-ట్యాగింగ్ ప్రక్రియను నిశితంగా చేపట్టాలన్నారు. రెవెన్యూ గ్రామాలు, పట్టణ వార్డులే ప్రాథమిక యూనిట్లుగా ఈ గణన జరుగుతుందని స్పష్టం చేశారు. డిజిటల్ జనగణనలో భాగంగా ప్రవేశపెట్టిన 'సెల్ఫ్ ఎన్యూమరేషన్' (స్వయం గణన) విధానంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఇంటి యజమానులు తమ సమాచారాన్ని ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునేందుకు వీలుగా 15 రోజుల పాటు పోర్టల్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజలు నమోదు చేసిన సమాచారాన్ని ఎన్యూమరేటర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి, ధృవీకరిస్తారని వివరించారు. ఈ ప్రక్రియ అంతా పారదర్శకంగా, ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, కలెక్టరేట్ పర్యవేక్షకురాలు పంచాపూల, తహశీల్దార్లు, ఎంపీడీవోలు,ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రణాళికలను అమలు చేద్దాం, ప్రగతిని సాధిద్దాం:

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

### అట్టహాసంగా సాగిన ప్రజాప్రతినిధుల అవగాహన సదస్సు.



**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని అమలుచేసి గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రగతిని సాధిద్దామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.

గురువారం, నిర్మల్ పట్టణంలోని తిరుమల గార్డెన్స్ లో, ఇటీవలి ఎన్నికైన గ్రామ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, నిర్మల్, ముధోల్, ఖానాపూర్ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పవార్ రామారావు పటేల్, వెడ్మ బొజ్జు పటేల్ లతో కలిసి పాల్గొన్నారు.

ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు.

పలువురు చిన్నారులచే ప్రదర్శింపబడిన సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వీరికి కలెక్టర్, ఎమ్మెల్యే లు జ్ఞాపికలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలు, కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరాలనే ఉద్దేశంతో 99 రోజుల ప్రత్యేక ప్రణాళికను ప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ప్రత్యేక ప్రణాళికలో భాగంగా జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజల్లో ఉన్న అనారోగ్య సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజా ప్రతినిధులందరికీ పంచాయతీరాజ్ మున్సిపల్ చట్టాలపై అవగాహన ఉండాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.

**ప్రజా ప్రతినిధులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలి:**

**నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.**

ప్రజా ప్రతినిధులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం గొప్ప విషయం అని, నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు అంతా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, పరిష్కరించే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి కృషి చేయాలని. అధికారులు పెండింగ్లో ఉన్న ఫైల్స్ అన్నింటిని 99 రోజుల ప్రణాళికలో భాగంగా పుష్కరించాలని తెలిపారు.

**అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి:**

**ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్.**

ప్రజా సంక్షేమానికై, అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ అన్నారు. ఇటీవలి స్థానిక సంస్థల్లో ఎన్నికైన వారిలో ఎక్కువ శాతం యువత ఉన్నారని. వీరంతా ఉత్సాహంగా ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ పథకాల అమలులో కృషి చేయాలని ఆయన తెలిపారు.

**గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే ముఖ్యపాత్ర:**

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్.**

ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే కీలకపాత్ర అని తెలిపారు. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధానకర్తనులుగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు గ్రామసభలు నిర్వహిస్తూ, గ్రామంలోని సమస్యలను తెరుసుకొని పరిష్కరించాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులకు ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ద్వారా, వారికి పరిపాలన జ్ఞానం పెరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాకు నిధులు తీసుకురావడంలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

అనంతరం పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ ను అభివృద్ధి పథంలో నడిపిన ప్రజాప్రతినిధులను, సన్మానించి అభినందించారు. అధికారులు ప్రజల విలువైన భాగస్వామ్యంతోనే పెంబి ఆస్పిరేషన్ నుంచి నుంచి ఇన్స్పిరేషన్ వైపు పయనించిందని కొనియాడారు.

రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలలో అద్భుత ప్రగతి కనబరిచి పథకాలు సాధించిన క్రీడాకారులకు జ్ఞాపికలు అందించి, సన్మానించారు.

వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి అధికారులు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం శాఖల వారీగా సర్పంచులు ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, నిర్మల్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు అప్పాల కావ్య, అప్పాల గణేష్ చక్రవర్తి, భైంసా మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ దత్తాత్రి, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మెన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, డిఎల్ఎస్ఎ సెక్రటరీ రాధిక, సర్పంచ్ లు, మున్సిపల్ కౌన్సిలర్ లు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఆశన్న అలియాస్ తక్కల్లపల్లి వాసుదేవరావు టీమ్




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి 12 03 2026**ములుగు జిల్లాలోని వెంకటాపురం మండలం పాలంపేట గ్రామంలో కాకతీయులచే 13 శతాబ్దంలో నిర్మించబడిన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్ప రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు అలాగే రామప్ప లో రాతిపై చెక్కబడిన శిల్పాల చరిత్ర టూరిజం గైడ్ వెంకటేష్ ఆశన్న టీంకు తెలియజేశారు

# ఘనాపూర్ హైస్కూల్లో ఉమెన్స్ డే సెలబ్రేషన్ ఎంఈఓ అశోక్ ,ఎమ్మార్వో పురుషోత్తం



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మార్చు 12(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం వివిధ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ అశోక్ ఉదయము 10 గంటలకు కేజీబీ పాఠశాలను సందర్శించారు అక్కడ స్కూల్ రికార్డులను పరిశీలించి అదేవిధంగా రికార్డులో ఉన్నటువంటి లోపాలను సరి చేసుకోవాలని అక్కడ ఉన్నటువంటి ఎస్ ఓ గారికి అదేవిధంగా సి ఆర్ టి లకు సూచించడం జరిగింది కేజీబీ లో ఉన్నటువంటి పరిసరాలను చూడడం జరిగింది శుభ్రత విషయంలో బాగానే ఉందని ఎస్ ఓ గారిని అభినందించారు అదేవిధంగా వంట గదిని పరిశీలించి వంట చేసేవారికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది ఆ తర్వాత పదవ తరగతి విద్యార్థులకు తగు సూచన నివ్వడం జరిగింది ఆ తర్వాత ఘనపూర్ ప్రాథమిక పాఠశాలను ఎమ్మార్వో పురుషోత్తం తో కలిసి మధ్యాహ్న భోజనం పరిశీలించడం జరిగింది ఆ తర్వాత ఘనాపూర్ హైస్కూల్లో అక్కడ ఉన్నటువంటి మహిళ ఉపాధ్యాయురాలకు హైస్కూల్లో ఉన్నటువంటి మహిళ ఉపాధ్యాయురాలు అదేవిధంగా ప్రాథమిక పాఠశాలలో ఉన్న మహిళ ఉపాధ్యాయులకు అదే విధంగా అంగన్వాడి టీచర్ ఎమ్మార్వో పురుషోత్తం , ముఖ్యఅతిథిగా రావడం జరిగింది మరియు మండల విద్యాధికారి అశోక్ ,అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు అందరూ మహిళా ఉపాధ్యాయులకు సన్మానించడం జరిగింది ఎమ్మార్వో పురుషోత్తం ,మాట్లాడుతూ మహిళలు అన్ని విభాగాల్లో సమానము మహిళలు సగం భాగము మహిళలు ఏ పని చేసిన నిబద్ధత తో చేస్తారు అన్ని మహిళల గొప్పతనం గురించి మాట్లాడడం జరిగింది ఎంఈఓ అశోక్ సార్ మాట్లాడుతూ కొంత బిజీ షెడ్యూల్ ఉండడం వలన ఈ యొక్క మహిళా దినోత్సవాన్ని కొంచెం ఆలస్యమైనప్పటికీ నిర్వహించడం జరిగిందని తెలిపారు మహిళలు సృష్టిలో భాగమని మహిళలు లేనిదే సృష్టి లేదని మహిళల ల యొక్క గొప్పతనం గురించి మాట్లాడడం జరిగింది ఈ యొక్క సమావేశంలో మండల విద్యాధికారి అశోక్ ,మండల ఎమ్మార్వో పురుషోత్తం ,పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ , మోహన్ రెడ్డి , శ్రీనివాస్ , నాగభూషణం , అదేవిధంగా మహిళా ఉపాధ్యాయులు సదాలక్ష్మి మేడం , కవిత మేడం ,గీతాంజలి మేడం, శోభ మేడమ్ ,ఉమా మేడం అంగన్వాడి టీచర్ మరియుసిఆర్పి మల్లేశం ,ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ రవీందర్ ,మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది



# మర్పల్లి ఈద్గా కమిటీ నుండి సర్పంచ్ మధుగు రామేశ్వర్ కి ధన్యవాదాలు అధ్యక్షులు మహమ్మద్ సలీమో ద్దీన్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి మార్చి 12 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లి ఈద్గా కమిటీ మైనార్టీ సోదరులు సర్పంచ్ మదుగు రామేశ్వర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, మైనారిటీ సోదరులు అంటే సర్పంచ్ మదుగు రామేశ్వర్ కి ఎంతో ప్రేమఅభిమానం అని మహమ్మద్ గౌసో ద్దీన్ తెలిపారు ప్రజలకు ఇచ్చిన మాట ఒక్కొక్కటి నెరవేర్చే దిశలో ఉన్నారు ఈద్గా దగ్గరకు వెళ్లడానికి ఇటీవల సిసి రోడ్డు మంజూరు చేయడం జరిగింది ప్రియతమ నాయకులు వికారాబాద్ ఎమ్మెల్యే తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ మదుగు రామేశ్వర్ హయాంలో ఈద్గాదగ్గరకు సీసీ రోడ్డు వేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని మంచి సౌకర్యవంతమైనటువంటి వాతావరణం కల్పించినటువంటి గ్రామ సర్పంచ్ మధుగురామేశ్వర్ కి మైనార్టీ ఈద్గా కమిటీ నుండి ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలిపారు మైనార్టీ సోదరులు అంటే సర్పంచ్ ముదుగు రామేశ్వర్ కి ఒక అభిమానం అందుకే మైనార్టీ సోదరులపైన వారు ఎప్పుడు ప్రేమాభిమానాలతో సహోదరుల్లాగా ఎంతో మంచిగా కలిసిమెలిసి ఉండే మంచి స్వభావం ఉన్న వ్యక్తి సర్పంచ్ అని తెలిపారు ఇక ముందు కూడా ప్రభుత్వం నుండి వచ్చే అభివృద్ధి కార్యక్రమాలు ఏమైనా ఉంటే మైనార్టీ సోదరులకు వారి వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందించాలని మైనార్టీ కమిటీ నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈదుగా కమిటీ సభ్యులు అధ్యక్షులు మొహమ్మద్ సలీమో ద్దీన్, పెద్దలు సుభాష్ యాదవ్, మొహమ్మద్ ఇంతియాజ్, మహమ్మద్ గౌసో ఉద్దీన్ మహమ్మద్ జాఫర్, మహమ్మద్ జావిద్, నర్సింలు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ కి ఫాయత్, మైనార్టీ సోదరులు గ్రామ సర్పంచ్ మదుగు రామేశ్వర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## ప్రజా ప్రతినిధులకు ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ? 99 రోజుల కార్యచరణ ప్రణాళికపై అవగాహన

మహబూబ్నగర్ జిల్లాలో ప్రజాపాలనను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ? 99 రోజుల కార్యచరణ ప్రణాళిక" పై ప్రజా ప్రతినిధులకు ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం మహబూబ్నగర్ జిల్లా పాలకొండ గ్రామ పరిధిలోని అనంత మారుతి గార్డెన్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకద్ర శాసనసభ సభ్యుడు మధుసూదన్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా అమలు కావాలంటే ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వం రూపొందించిన 99 రోజుల కార్యచరణ ప్రణాళిక ద్వారా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని ఆయన అన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలులో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 12 :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలులో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో గల అమ్మ గార్డెన్స్ లో గ్రామపంచాయతీ సర్పంచ్ లు, మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపాలిటీ మేయర్/ఛైర్ పర్సన్ లు, డిప్యూటీ మేయర్/ వైస్ ఛైర్ పర్సన్ లు, కార్పొరేటర్లు/ కౌన్సిలర్లకు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి డిసిపి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక



సంస్థలు, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించి ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడం జరిగిందని, ఈ క్రమంలో విధులు,అధికారాలపై గ్రామపంచాయతీల సర్పంచ్లకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని, పంచాయితీ రాజ్ చట్టాలు వివరించడం జరిగిందని తెలిపారు. మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు 99 రోజుల పాటు ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. గ్రామ,మండల,నియోజకవర్గ, జిల్లా,రాష్ట్రస్థాయి లలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశు ధ్యం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్ తదితర అంశాలపై కార్యాచరణ, సమాజ హిత అంశాలపై ప్రణాళికలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అమలు చేయడంలో ప్రజా ప్రతినిధులు తీసుకోవలసిన చర్యల గురించి తెలుసుకోవాలని తెలిపారు. తెలంగాణ పంచాయతీరాజ్ & మున్సిపల్ యాక్ట్ ల గురించి ప్రజాప్రతినిధులకు సంక్షిప్తంగా వివరించడం జరుగుతుందని తెలిపారు. విద్యా రంగ అభివృద్ధి దిశగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం మౌలిక వసతులు, విద్యుత్, త్రాగునీరు, మూత్రశాలలు, ప్రహరీ గోడ నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టడం జరిగిందని,ఇందులో భాగంగా ఉపాధి హామీ క్రింద పనులు చేయడం జరిగిందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ అభివృద్ధి పనులలో భాగస్వామ్యలను చేయడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నట్లయితే క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో నెలకొన్న సామాజిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువత భవిష్యత్తు దృష్ట్యా మాదకద్రవ్యాల నిరోధకం, మద్యం వినియోగంపై ప్రజా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 2,3 వార్డులలో 3,4 రోజుల పాటు పారిశుధ్యం, త్రాగునీటి పైప్ లైన్ల మరమ్మత్తు, ఇతర పనులు చేపట్టడం జరుగుతుందని, ప్రజా ప్రతినిధులు కార్యక్రమాలలో పాల్గొని ప్రజలను భాగస్వామ్యులను చేయాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ నిరంతరాయంగా కొనసాగించాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలలో ఒకసారి లబ్ధి పొందిన వారిని గుర్తించాలని,మరల లబ్ధిదారుల జాబితాలో వారి వివరాలు లేకుండా జాగ్రత్త వహించాలని, తద్వారా అర్హత గల మిగిలిన లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుతుందని, ప్రభుత్వ లక్ష్యాలు విజయవంతం అవుతాయని తెలిపారు. రహదారి ప్రమాదాల నివారణలో భాగంగా ప్రతి ఒక్కరు రహదారి భద్రత నియమాలను పాటించే విధంగా ప్రజాప్రతినిధులు వారి పరిధిలో అవగాహన కల్పించాలని తెలిపారు. మున్సిపల్ పాలకవర్గం ఏర్పాటు చేయబడినందున మున్సిపల్ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు అవుతాయని, ఈ నిధులను సక్రమంగా వినియోగిస్తూ ప్రజా ప్రయోజనకర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. వేసవిలో ప్రజలకు నిరంతరం నీటిని సరఫరా చేసే విధంగా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు తమ పరిధిలో పకడ్బందీగా అమలు చేయాలని, నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. విద్యుత్ దీపాల ఏర్పాటులో సౌర విద్యుత్ దీపాల ఏర్పాటుపై దృష్టి సారించాలని, తద్వారా విద్యుత్ వినియోగాన్ని నియంత్రించవచ్చని తెలిపారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలులో ప్రజా ప్రతినిధుల విధులు, అధికారాలు తెలుసుకొని ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి ప్రజాసంక్షేమం ఉందిగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం అమలులో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వినియోగదారులు ఆన్ లైన్ లో మాత్రమే సిలిండర్ బుక్ చేసుకోవాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)శ్రీనివాస్ రావు



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 12 :** గ్యాస్ వినియోగదారులు ఆన్ లైన్ లో మాత్రమే సిలిండర్లను బుక్ చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)శ్రీనివాస్ రావు తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఎల్ పి జి డీలర్లతో అత్యవసర సమావేశం నిర్వహించి గ్యాస్ కంపెనీల సేల్స్ అధికారులతో ఫోన్ ద్వారా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...ప్రస్తుతం జిల్లాలో గృహ అవసరాల కోసం వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీలు,గోదాముల వద్దకు వెళ్లకుండా ఆన్ లైన్ లో మాత్రమే సిలిండర్లను బుక్ చేసుకోవాలని తెలిపారు. గ్యాస్ బుకింగ్ సమయం సింగిల్ సిలిండర్ వారికి 25 రోజులు,డబుల్ సిలిండర్ వారికి 30 రోజుల వ్యవధి ఉంటుందని తెలిపారు. గ్యాస్ డెలివరీ చేసే సమయంలో వినియోగదారులు డెలివరీ బాయ్ కు ఓటిపి చెప్పి సహకరించాలని, హోటల్,రెస్టారెంట్లలో వాణిజ్య సిలిండర్ మాత్రమే ఉపయోగించాలని,నిబంధనలకు విరుద్ధంగా డొమెస్టిక్ సిలిండర్లు ఉపయోగించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్యాస్ సిలిండర్ల విషయంలో ఎవరైనా కృత్రిమ కొరతను సృష్టించి,బ్లాక్ మార్కెట్ లో సిలిండర్లను విక్రయించాలని చూస్తే నిత్యవసరల సరుకుల చట్టం 1955 క్రింద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎల్ పి జి వినియోగదారులు కె వై సి తప్పనిసరిగా చేసుకోవాలని, గ్యాస్ ఏజెన్సీ ల వద్ద,ఆన్ లైన్, గ్యాస్ కంపెనీ అధికారిక వెబ్సైట్, యాప్ లో,గ్యాస్ సిలిండర్ పంపిణీ సమయంలో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల వద్ద పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలి.



**గ్రామ సభలు నిర్వహించి నిధులను ఖర్చు చేయాలి.**

**ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలి.**

**దేశంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చదానికి కృషి చేయాలి.**

**గ్రామ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించాలి.**

**99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.**

**మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

**ములుగు జిల్లా. ప్రజాబలం ప్రతినిధి**గ్రామాల్లోని సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు గ్రామ ప్రజలను తమ కుటుంబ సభ్యులుగా భావిస్తూ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

గురువారం ములుగు మండలం ఇంచర్ల గ్రామం లోని ఎం.ఆర్. ఫంక్షన్ హాల్ లో జిల్లా స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా నూతనంగా ఎన్నికైన ములుగు జిల్లాలోని గ్రామ సర్పంచులకు, మున్సిపల్ కౌన్సిలర్లకు మహిళా, శిశు సంక్షేమ, సెర్ప్, వైద్య ఆరోగ్య, విద్యా మరియు సంక్షేమ శాఖలు, పర్యావరణ, వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, మార్కెటింగ్, సహకార, పౌర సరఫరాల, మున్సిపల్ (పురపాలక), పంచాయతీ రాజ్, పోలీస్ రవాణా, గృహ నిర్మాణ, విద్యుత్, యువజన మరియు క్రీడా శాఖల పై శిక్షణ తరగతులు నిర్వహించగా మహిళా, శిశు సంక్షేమం, వైద్యం పై శిక్షణ కార్యక్రమాన్ని ఉదయం జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ప్రారంభించారు.

జిల్లాలోని గ్రామ సర్పంచులకు, మున్సిపల్ కౌన్సిలర్లకు 12 శాఖలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి మధ్యాహ్నం మంత్రి సీతక్క హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ

దేశంలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి ప్రతి సర్పంచ్ కృషి చేయాలని అన్నారు. దేశానికి పట్టుకొమ్మలే గ్రామాలను గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రతి సర్పంచ్ తమ గ్రామాన్ని సొంత ఇంటిలో భావించుకోవాలని, ప్రజా ప్రతినిధులు స్వార్థం కోసం పనిచేయకుండా ప్రజాసేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతి ప్రజా ప్రతినిధి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని, పూర్తిస్థాయిలో సేవలు అందించినప్పుడే ప్రజల గుర్తింపు లభిస్తుందని అన్నారు. గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేయడానికి కేంద్ర ప్రభుత్వం 6 వందల కోట్ల రూపాయలు గ్రామ పంచాయతీలకు కేటాయించిందని, మరో 12 వందల కోట్ల రూపాయలు రావాల్సి ఉన్నాయని ఆ నిధులను తీసుకోరావడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా గ్రామాలలో ప్రజా ప్రతినిధుల ప్రాతినిధ్యం లేకపోయినప్పటికీ గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేయడానికి రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఒక వెయ్యి మూడు కోట్ల రూపాయలను కేటాయించిందని, ఆనాడు చేసిన పనులకు కొంత మేరకు బిల్లులు చెల్లించగా ప్రస్తుతం 50 కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ఇటీవల సర్పంచులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినప్పటికీ నేడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 దృష్టిలో ఉంచుకొని సర్పంచులకు, పురపాలక కౌన్సిలర్లకు 12 శాఖలపై అవగాహన కల్పించడానికి ఈ శిక్షణను ఏర్పాటు చేశామని, శిక్షణలో అవగాహన చేసుకున్న ప్రజాప్రతినిధులు తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తమ గ్రామ పంచాయతీలుగా గుర్తించడానికి తొమ్మిది రకాల అంశాలను పొందుపరచిందని, వాటిని అవగాహన చేసుకుని ఉత్తమ గ్రామ పంచాయతీలుగా గుర్తింపు పొందడానికి కృషి చేయాలని అన్నారు. ఉత్తమ గ్రామపంచాయతీ కోటి రూపాయలు, మరో రెండు గ్రామపంచాయతీలకు అదనంగా నిధులు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తుందని వివరించారు. మారుమూల గ్రామాలు వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని సీతక్క తెలిపారు.

**గ్రామాల అభివృద్ధి విషయంలో సర్పంచుల పాత్ర కీలకం.**

**ప్రభుత్వ ఫలాలు నిజమైన లబ్ధిదారులకు అందే విధంగా చోరువ చూపాలి.**

**శిక్షణలో నేర్చుకున్న ప్రతి విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలి.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

గ్రామాల అభివృద్ధి విషయంలో సర్పంచ్ ల పాత్ర ఎంతో కీలకమైనదని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు అందచేయడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో వైద్య సేవలు పొందడానికి జిల్లా ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యే వారని నేడు ములుగు జిల్లాకు మెడికల్ కళాశాల రావడమే కాకుండా నర్సింగ్ కళాశాల ఏర్పాటు జరిగిందని, 15 మంది ప్రత్యేక వైద్య నిపుణులచే వివిధ వ్యాధి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు మంచి ఫలితాలను సాధించి ఇక్కడి కళాశాలలోనే వైద్య పట్టా పొందే అవకాశం దక్కిందని, ప్రతి ఒక్కరికి వైద్యం అనేది ఎంతో ముఖ్యమైనదని తెలిపారు. ప్రస్తుతం 60 శాతం కేసులను పరీక్షించి ఇక్కడే వైద్య సేవలు అందిస్తున్నారని, గత మూడు నెలల క్రితం ఏకంగా రెండు క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు శాస్త్ర చికిత్సలు చేసి విజయవంతం చేశారని హర్షం వ్యక్తం చేశారు. దివ్యాంగులకు పెన్షన్ మంజూరు విషయంలో ప్రభుత్వం నూతన విధానాన్ని అమలులోకి తీసుకవచ్చిందని ధ్రువీకరణ పత్రం స్థానంలో యు డి ఐ డి కార్డును ప్రవేశపెట్టడం జరిగిందని, దివ్యాంగులు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే ముందు ఈ కార్డు తప్పనిసరిగా పొంది ఉండాలని అన్నారు.యు డి ఐ డి కార్డు కోసం దివ్యాంగులు మీసేవ కేంద్రాల ద్వారా స్లాట్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ప్రతి గురువారం సామాజిక ఏరియా ఆసుపత్రిలో జరిగే సదరం క్యాంప్ కు వైద్య పరీక్షకు హాజరుకావాలని తెలిపారు. క్యాంపు ద్వారా వైద్య పరీక్షలు జరిగిన అనంతరం 30 రోజుల్లో యు డి ఐ డి కార్డు పోస్ట్ ద్వారా నేరుగా తమ చిరునామాకు చేరుతుందని అనంతరం పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా ప్రతి పీహెచ్సీలో గ్రామీణ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్. మహేందర్ జి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపల్ చైర్మెన్ చింతనిప్పుల చంద్ర కళ, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు పాల్గొన్నారు.

# వ్రతానికి సహకరించని అధికారులు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 12 మార్చి 2026**సమ సమాజము బాగు కోరి వి ఆర్ 4 సహయోగ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఎన్నో శుభ కార్యక్రమాలను నిర్వహిస్తున్న సందర్భములో భాగంగా ప్రతి నెల ఉచిత పూజా సామాగ్రిలతో కూడిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత సంకల్పం చేపట్టడం జరిగినదని వి ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు తెలియ పరుస్తూ, గత 16 జనవరి రోజున చేసుకొన్న దరఖాస్తు ప్రకారం ఫిబ్రవరి నెల 1 న తలపెట్టిన పూజకు మున్సిపల్ సిబ్బంది పెట్టిన ఇబ్బందులను పరిగణలోకి తీసుకోవడం జరిగినది. జరిగిన పరిణామాలను దృష్టిలో పెట్టుకొనీ 21 ఫిబ్రవరి రోజున చేసుకొన్న దరఖాస్తు ప్రకారం 14 మార్చి రోజున వ్రతం చేయాలని నిర్ణయించడం జరిగినది. అందుకు అనుమతి రానందున మార్చి 2 న మరొక్కసారి విన్నవించుకోవడం, అందుకు సంబంధిత మునిసిపల్ అధికారుల అలసత్వం వలన మార్చి 14 న తలపెట్టిన పూజా కార్యక్రమం రద్దు చేయడం జరిగినదని. అట్లాగే ప్రతి సంవత్సరం మాదిరి ట్రస్టు తరపున 9 చోట్ల ఉచిత మంచి నీటి చలి వేంద్రాలను ఏర్పాటు చేస్తామని రెండు నెలల క్రితం 16 జనవరి రోజున వి.ఆర్.4 సహయోగ్ ఛారిటబుల్ ట్రస్ట్ తరపున దరఖాస్తు ఇవ్వడం జరిగినది. అందుకు గాను మున్సిపల్ అధికారుల స్పందన కరువై నందున చలివేంద్రాలను మొదలు పెట్టలేక పోయామని తమ బాధను వ్యక్త పరిచడమైనది. ఇట్టి విషయమై సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ కు అన్ని విషయాలను వివరిస్తూ వ్రాత ప్రతులను జతపరుస్తూ వి.ఆర్.4 సహయోగ్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా గురువారం రోజున వ్రాత పూర్వక పిర్యాదు దాఖలు చేయడం జరిగినది. సమాజ శ్రేయస్సు దృష్ట్యా ట్రస్టు తలపెట్టిన పూజా కార్యక్రమం రాబోయే 2 ఎప్రిల్ రోజున దిగ్విజయంగా చేయడానికి గాను ఇట్టి విషయాలపై తగిన విధంగా స్పందించి సాధ్యమైనంత త్వరగా మాకు అనుమతి ఇప్పించ గలరని మనవి చేసుకోవడం, మరియు రహదారి బాటసారుల క్షేమం కోరి చలి వేంద్రాల ఏర్పాటు చేయడానికి అవకాశం కల్పించాలని కోరుకోవడం జరిగినది.

## మానవ జీవితకాలం కంటి చూపును సంరక్షించుకోవాలి ..

## ఆప్తాలమిక్ అధికారి కోట్ర బాలాజీ...



మానవ జీవిత కాలం పాటు ప్రతి ఒక్కరూ కంటి దృష్టిని 100% సంరక్షించుకోవాలని నాగర్ కర్నూల్ ఆప్తాలమిక్ అధికారి కోట్ర బాలాజీ అన్నారు. గ్లాకోమా నీటి కాసుల వ్యాధి వారోత్సవాల సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తూడుకుర్తికి చెందిన ఎల్వీ ప్రసాద్ నేత్ర విజ్ఞాన శాఖ వారి ఆధ్వర్యంలో గురువారం నాడు పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.అనంతరం వ్యాధి లక్షణాలు తీవ్రత పై అవగాహన కల్పించారు.నిత్య భోజనంలో విటమిన్ ఏ సంబంధిత ఆహారాన్ని ప్రతి ఒక్కరు అధిక మొత్తంలో తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్వి ప్రసాద్ తూడుకుర్తి ఆస్పత్రి పరిపాలనాధికారి ప్రేమ్ కుమార్ సిబ్బంది రాజు, లక్ష్మీ కాంత్ రెడ్డి,లైన్స్ క్లబ్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, కార్యదర్శి సురేష్, వాకింగ్ వండర్స్ క్లబ్ జిల్లా అధ్యక్షులు పడిగే తిరుపతయ్య మరియు సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఇంటర్ పరీక్షకు వెళ్తూ ఇద్దరు విద్యార్థుల మృతి

# మృతులు కొత్తూరు వాసులు

పెద్ద షాపూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం శంషాబాద్ లోని ప్రైవేట్ కాలేజీలో పరీక్ష రాయడానికి షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండల కేంద్రానికి చెందిన ఇద్దరు విద్యార్థులు బైక్ పై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన లారీ పెద్ద షాపూర్ వద్ద ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టమ్ కోసం ఆస్పత్రికి తరలించారు.

# సింగూర్ డ్యామ్ ను పరిశీలిస్తున్న ఎన్ డి ఎస్ ఏ బృందం

**డ్యాం రివిట్మెంట్ పనులు ఈ సీజన్ లో పూర్తి కానట్లే**

**మరో రెండు పంట విరామాలు ప్రకటించే అవకాశం**

**డ్యాం పనుల పరిశీలన పటిష్టతపై నివేదిక**



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 12 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా,:** సింగూర్ డ్యాం రివిట్మెంట్ పనులు ఈ జూన్ నాటికి కూడా పూర్తికావని ఇంజనీర్లు స్పష్టం చేస్తున్నారు, దీంతో మరో రెండు పంటలకు విరామం ప్రకటించాల్సి వస్తుందని, అధికారులు అభిప్రాయపడుతున్నారు, సింగూరు మరమ్మత్తులను, నేషనల్ డ్యామ్ సేఫ్టీ బృందం, పర్యటించి పర్యవేక్షించింది, ఈ బృందం డ్యాం పటిష్టతపై నివేదిక ఇవ్వనుంది, గత ఏడాది ఈబృందం, డ్యాం లోపలి భాగంలో రాతి కట్ట, ( రివిట్మెంట్ ) నీటి తొలుకులకు కుంగిందని, నివేదిక సమర్పించింది, వెంటనే మరమ్మతులు చేయాలని సూచించింది, దీంతో ప్రభుత్వం రూ,16, కోట్లను మంజూరు చేసింది, ఈ రివీట్ మెంట్ పనులను జరిపించేందుకు, కమిటీ సూచనల మేర స్థానికంగా పంట విరామం ప్రకటించింది, డ్యామ్ లో మిషన్ భగీరథ కోసం 8,



టీఎంసీల నీటిని నిల్వ ఉంచి, మిగతా నీటిని దిగువకు వదిలారు, మొదట 800 మీటర్లు కుంగిందని నివేదికలో పేర్కొన్నారు, డ్యాం పట్టిషిత కోసం లోపలి భాగంలో మొత్తం,, 8, కిలోమీటర్ల మేర రాతి కట్టను నిర్మించాలని సూచించారు, ప్రస్తుతం కేటాయించిన రూ16, కోట్లకు అదనంగా నిధులు అవసరం అవుతాయని, ఇంజనీర్ల బృందం సూచించింది, (ఎన్డీఎస్ఏ) బృందం డ్యామ్ పట్టిషితను అంచనా వేశారు, డ్యాం మరమ్మత్తు పనులను పర్యవేక్షించిన బృందంలో, కమిటీ చైర్మన్, విజయ్ త్రింబాక్ దేశాయ్, సారధ్యంలో మురళీధర్, సతీష్ కుమార్, రేగొండ, శ్రీకాంత్, రాజు, లక్ష్మణరావు ఉన్నారు," ఈ సీజన్లో పూర్తి కానట్లే " డ్యాం రీవిట్ మెంట్ పనులు, జూన్ లోగా పూర్తి చేసి, వానకాలం పంటకు సాగునీరు ఇవ్వాలని, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, నీటిపారుదల శాఖ అధికారులకు సూచించిన, సంగతి తెలిసిందే, డ్యామ్ లో మరో 8, టీఎంసీల నీరు ఉందని, ఆ నీటిని తాగునీటికి వదులుతూ, నీరు తగ్గిన కొద్ది పనులు జరిపించాలని, ఇంజనీర్లు చెబుతున్నారు, దీంతో మరో రెండు పంటల వరకు, క్రాప్ హాలిడే ప్రకటించాల్సి రావచ్చని తెలిపారు

# అరక్షిత బాలికల ఆశ్రమానికి 15 వేల విలువ గల ట్యాబ్ అందజేత...



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం సమీపం కొల్లాపూర్ చౌరస్తా దగ్గర గల శ్రీ జ్ఞానేశ్వర్ వాత్సల్య మందిర్ (అరక్షిత బాలికల) ఆశ్రమానికి ఆపరేషన్ స్మైల్ ఆర్గనైజేషన్ సభ్యురాలు మలిపెద్ది శ్రీజ బాలికల విద్యా కొరకు 15 వేల రూపాయల విలువ గల ట్యాబ్ ను అందజేసినట్లు ఆశ్రమ అధ్యక్షులు ఆకారపు విశ్వనాథం తెలిపారు. ఆశ్రమంలో బాలికలకు పండ్లు పంపిణీ చేశారు. బాలికల విద్యాభ్యాసం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నేటి సమాజంలో అధునాతన పరిజ్ఞానం పొందుటకు కంప్యూటర్ సంబంధించిన ట్యాబ్ ఉపయోగపడుతుందనీ ఆశ్రమ బాలికల వార్డెన్ కల్పన తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీజ కుటుంబ సభ్యులు బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# నస్పూర్ సహారా ఇండియా కార్యాలయం ముందు బాధితుల ధర్నా

## మేము కట్టిన డిపాజిట్లను వెంటనే చెల్లించాలని డిమాండ్.






**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 12 :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నస్పూర్ సిసిసి ఎక్స్ రోడ్ వద్ద గల సహారా ఇండియా కార్యాలయం ముందు సహారా బాధితులు మేము కట్టిన డిపాజిట్లను వెంటనే చెల్లించాలని వినతిపత్రం ఇచ్చి నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా చేపట్టడం జరిగింది.మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా సహారా ఇండియా సంస్థపై గతంలో ఉన్న నమ్మకంతో మేము కష్టపడి పైసా పైసా పోగేసి కూడా పెట్టుకొని సంపాదించుకున్న వేలాది రూపాయలను సహారా సంస్థ ఏజెంట్ల మాయమాటలు నమ్మి సింగరేణి విశ్రాంత ఉద్యోగులు వయోవృద్ధులు ఒంటరి మహిళలు కూలినాలు చేసుకొనే పేద మధ్య తరగతి ప్రజలు చిరు వ్యాపారులు తదితరులు సహారా సహారా ఇండియా సంస్థలో కోట్లాది రూపాయలను ఫిక్స్ డిపాజిట్ చేసినారని విషయాన్ని ఈ వినతిపత్రంలో మేనేజర్ కి తెలియజేయడం జరిగినది.కానీ సహారా ఇండియా సంస్థలు పిక్స్ డిపాజిట్ చేసిన లక్షలాదిమంది ఖాతాదారుల పాలసీలు మెచ్యూరిటీలు పూర్తి అయి ఏండ్లు,సంవత్సరాలు గడుస్తున్న లక్షలాదిమంది సహారా ఖాతాదారులైన సీనియర్ సిటిజన్స్ వృద్ధ మహిళలను వయోవృద్ధులను సహారా ఇండియా ఆఫీసుల చుట్టూ మా చెప్పులు అరిగేలా తిపించుకుంటూ ఒక నెల తర్వాత రండి మూడు నెలల తర్వాత రండి ఆరు నెలల తర్వాత రండి అంటూ ఆన్లైన్లో నమోదు చేయాలని సహారా ఇండియా ఫిక్స్ డిపాజిట్ పట్టాలో తప్పులు ఉన్నాయని లాయర్ ద్వారా నోటరీ తేవాలని కలబొల్లి మాటలు చెప్తూ సంవత్సరాల తరబడి సహారా ఆఫీసుల చుట్టూ మమ్ములను తిపించుకుంటున్నారని ఈ సందర్భంగా బాధితులు వాపోయినారు.సహారా ఇండియా లో పాలసీలు మెచ్యూరిటీ పూర్తిఅయిన వారి డబ్బులుఊ వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసినారు. అదేవిధంగా సహారా ఇండియాలో లక్షలాదిమంది డిపాజిట్ చేసిన ఖాతాదారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో మానసిక మానసిక శోభ అనుభవిస్తున్నారని మేనేజర్ గారికి తెలియజేసినారు. కావున 10-15 రోజులలో సహారా ఇండియా సంస్థలో మేము డిపాజిట్ చేసిన ఖాతాదారులకు వారి వారి డబ్బులు వెంటనే చెల్లించాలని లేనియెడల సహారా కార్యాలయం ముందు బెల్లంపల్లి మందమర్రి మంచిర్యాల నస్పూర్ సహారా కార్యాలయం ముందు సహారా ఖాతాదారులతో కలిసి శాంతియుతంగా పెద్ద ఎత్తున రిలే నిరాహార దీక్షలు గాని లేకుంటే అమర నిరాహార దీక్షలు గాని చేపడతామని ఈ సందర్భంగా మేనేర్ కి తెలియజేయడం జరిగినది.అదేవిధంగా స్థానికంగా ఉండేటువంటి ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు మరి అదే విధంగా ఎంపీ కానీ లేకుంటే స్థానిక ప్రభుత్వంలోని మంత్రులు గాని,స్థానిక మన జిల్లా కలెక్టర్ గారు కానీ సహారా బాధితుల మొరను వెంటనే ఆలకించి సంబంధిత సహారా సంస్థ యాజమాన్యం తో మాట్లాడి ఆర్థిక ఇబ్బందులతో సతమత అవుతున్న సహారా బాధితులకు న్యాయం చేసే విధంగా కృషి చేయాల్సిందిగా ఈ సందర్భంగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు బీసీ సంఘాల నాయకులు గజెల్లి వెంకటయ్య,సహారా బాధితులు జి వెంకట్ రెడ్డి,పెద్దపల్లి మల్లయ్య,మోతే కాంతయ్య,డి రాజమౌళి,అంకం సతీష్,రెడవని శంకర్,కే మల్లయ్య, పిరిపిరెడ్డి అరుణ,నక్షత్ర,మహేష్, సహారా మహిళా బాధితులు కూడా పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# మహిళలకు న్యాయం అందించడమే లక్ష్యం

## జాతీయ మహిళా కమిషన్ ఛైర్మన్ విజయ రహత్కర్




**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మార్చి 12:** జాతీయ మహిళా కమీషన్ కు దేశ నలుమూలల నుండి ఎన్నో ఫిర్యాదులు అందుతాయని, వారందరు ఢిల్లీ వరకు రాలేరని, ఈ మహిళ జన్ సున్వాయ్ కార్యక్రమం ద్వారా మహిళల సమస్యలను పరిష్కరించడానికి జాతీయ మహిళా కమీషన్ మీ చెంతకే వచ్చిందని జాతీయ మహిళా కమిషన్ ఛైర్మన్ విజయ రహత్కర్ అన్నారు.

గురువారం మల్కాజిగిరి పోలీస్ కమీషనర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మహిళా జన్ సున్వాయ్ కార్యక్రమానికి జాతీయ మహిళా కమిషన్ ఛైర్మన్ విజయ రహత్కర్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమానికి డిజిపి శివధర్ రెడ్డి, అడిషనల్ డిజిపి చారుసిన్హా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, మల్కాజిగిరి సిపి అవినాష్ మహంతి, ఫ్యూచర్ సిటి కమీషనర్ సుధీర్ బాబు, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ జాతీయ మహిళా కమిషన్ (చీజఔ) ద్వారా జరుగుతున్న ఈ 'మహిళా జన్ సున్వాయ్' (ప్రజా విచారణ) కార్యక్రమానికి మల్కాజిగిరి, హైదరాబాద్ యంత్రాంగం అంతా ముందుకు వచ్చి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. జాతీయ మహిళా కమిషన్ మరియు స్థానిక యంత్రాంగం కలిసి పనిచేస్తే, మహిళల సమస్యలకు ఖచ్చితంగా త్వరగా న్యాయం జరుగుతుందన్నారు. దేశం నలుమూలల నుండి మాకు ఎన్నో ఫిర్యాదులు



అందుతుంటాయని, కానీ చాలా మంది మహిళలు ఢిల్లీ వరకు రాలేరని, అందుకే మేమే వారి వద్దకు వెళ్లాలని నిర్ణయించుకొని 'జాతీయ మహిళా కమిషన్ మీ చెంతకు' అనే ఈ కార్యక్రమం ప్రారంభించి ఇప్పటివరకు మేము దాదాపు 100 జన సున్వాయ్ కార్యక్రమాలను పూర్తి చేశామన్నారు. మార్చి 8, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, మేము ఒకేసారి దేశవ్యాప్తంగా సుమారు 500 జిల్లాల్లో ఈ విచారణలు నిర్వహించాలని నిర్ణయింకొని, దీని ద్వారా సుమారు 15 నుండి 20 వేల కేసులను పరిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ రోజు ఇక్కడ కూడా చాలా మంది మహిళలకు న్యాయం జరుగుతుందని, వారు సంతోషంగా ఇంటికి వెళ్తారని ఆశిస్తున్నానన్నారు. మల్కాజిగిరి సిపి ఆఫీస్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 30 కేసుల హియరింగ్ జరిగిందని, అతి త్వరగా పరిశీలించి పరిష్కరిస్తామని, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఆర్డిఓ శ్యాంప్రకాష్, మల్కాజిగిరి ఎంఆర్ఓ సీతారాం, డిడబ్ల్యూఓ శారద, డిఆర్డిఓ సాంబశివరావు, డిఎం అండ్ హెచ్ఓ ఉమాగౌరి, జిల్లా మైనారిటి అధికారి కాంతమ్మ, జిల్లా హౌజింగ్ అధికారి రమణమూర్తి, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన చిన్నారి తల్లిదండ్రులకు అప్పగింత

మేడ్చల్ జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ విలేజ్ పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ కనిపించిన రెండేళ్ల చిన్నారి రితీక్షను స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పెట్రోలింగ్ పోలీసులు చిన్నారిని తమ సంరక్షణలోకి తీసుకుని, ఆమె ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. సోషల్ మీడియా సహాయంతో చిన్నారి తల్లిదండ్రులు శ్రీహరి, ఆమెను గుర్తించి పోలీస్ స్టేషన్కు చేరుకున్నారు. ధృవీకరణ అనంతరం చిన్నారిని వారికి అప్పగించారు. చిన్నారి కుత్బుల్లాపూర్లోని బోలా షనేర్ నగర్, పాత శివాలయం సమీపంలో వుంటున్నారు.

# ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక అవగాహన సదస్సు



**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మార్చి 12:** ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందించేలా అధికారుల సమన్వయంతో కొత్తగా ఎన్నికైన మున్సిపల్ ఛైర్మన్లు, వార్డ్ మెంబెర్స్ కృషి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు.

గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై నూతన మున్సిపల్ ఛైర్పర్సన్స్, కౌన్సిలర్లు, అధికారులకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఒక రోజు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఫైజాన్ అహ్మద్, అదనపు కలెక్టర్ రెవిన్యూ విజయేందర్ రెడ్డి, డి ఆర్ ఓ చంద్రవతి, ట్రాఫిక్ ఏ సి పి వెంకట్ రెడ్డి, జిల్లా మార్కేంటింగ్ ఛైర్మన్ నిర్సింహయాదవ్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టిఏ కమీషన్ సభ్యులు జైపాల్ రెడ్డి లు హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 6 నుండి ప్రారంభమైనఈ కార్యక్రమం జూన్ 12 వరకురాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో 5 స్థాయిలలో గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా ఒ రాష్ట్ర స్థాయి కార్యక్రమాలలో 10 థీమ్స్ గురించి కలెక్టర్ వివరించారు. కీలకమైన ప్రజా సంక్షేమ పథకాల అమలు విషయంలో ఎంపిక, అర్హతలు పరిశీలించి అధికారులు క్లుప్తంగా వివరంగా వివరించాలని కలెక్టర్ సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని 99 రోజులపాటు దిగ్విజయం చేసేందుకు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేస్తేనే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు.
99 రోజులపాటు పది అంశాలతో నిర్వహిస్తున్న కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 2న గ్రామసభలు, వార్డు సభలు నిర్వహించి ఇందులో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజాప్రతినిధులు కీలకంగా ఉండాల్సినందున వారికి సమగ్రంగా అవగాహన కల్పించేందుకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఏమైనా సందేహాలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలని అన్నారు. అనంతరం విద్యా, వైద్య, వ్యవసాయం, మహిళ యువత సంక్షేమం పర్యావరణం, పరిసరాల పరిశు భ్రత వంటి అంశాల పై తమ తమ శాఖల ద్వారా నిర్వహించే కార్యక్రముల పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. పోలీస్, రవాణ, ట్రాఫిక్, ఆర్టీసి శాఖల తరపున డ్రగ్స్ నియంత్రణ, రహదారి భద్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. వ్యర్థ పదార్థాలను అడవులలో వేయకుండా అడవులను పరిరక్షించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని, మొక్కలను విరివిగా నాటుతూ ప్రకృతిని కాపాడాలని అటవీ శాఖ అధికారులు తెలిపారు.
99 రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై రూపొందించిన పాటలతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నూతనంగా ఎన్నికైన ఛైర్మన్లు, వార్డు మెంబర్లు, మున్సిపల్ కమీషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

## . కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి -12(ప్రజాబలం ప్రతినిధి)** ఈ నెల 14 వ తేదీ నుంచి జిల్లాలో నిర్వహించే పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.పదో తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సంబంధిత జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్షలు ఈ నెల14 వ తేదీ నుంచి ఏప్రిల్ 15వ తేదీ వరకు నిర్వహించనున్నారని తెలిపారు. 7,317 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాసేందుకు 34 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు.పరీక్షా కేంద్రాల వద్ద పరీక్ష జవాబు పత్రాలను ప్రశ్నపత్రాలను తరలించే సమయంలో పటిష్ఠ బందోబస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు.పరీక్ష జరుగుతున్నంత సేపు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు.విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష సమయం అనుకూలంగా తగినంత బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షలు కొనసాగే సమయంలో సమీప జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు.ప్రతి పరీక్ష కేంద్రంలో వసతులను ఏర్పాటు చేయాలని, ఏఎన్ఎం ను అందుబాటులో ఉంచి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆయా ప్రదేశాల్లో వెళ్లే ఆర్టీసీ బస్సులు సమయపాలన పాటించాలని తెలిపారు.సమావేశంలో ఏఎస్పీ చంద్రయ్య, డీటీఓ నవీన్ కుమార్, జిల్లా వైద్యాధికారి రజిత, ఆర్టీసీ, పోస్టల్, వైద్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల కౌసర్ బ్రెడ్ తయారీ కంపెనీ సందర్శన




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రజాబలం ప్రతినిధి మార్చ్ 12** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థులు వ్యవస్థాపక అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో స్థానిక కౌసర్ బ్రెడ్ తయారీ కంపెనీని సందర్శించారు. కంపెనీ స్థాపించడానికి అయిన పెట్టుబడి వ్యయమును, బ్రెడ్ మేకింగ్ తయారీ విధానం ను మార్కెటింగ్ మెలకువలను విద్యార్థులు తెలుసుకున్నారు.యువత స్వయం ఉపాధి ద్వారా ఇటువంటి చిన్న తరహా కుటీర పరిశ్రమలను స్థాపించడం ద్వారా తాను ఉపాధి పొందడమే కాకుండా ఇతరులకు కూడా ఉపాధిని కల్పించవచ్చని ఈ సందర్భంగా తయారీదారు ఫారుక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అభివృద్ధి విభాగం సమన్వయకర్త డాక్టర్ కే రాజేంద్రశీ, అధ్యాపకులు డాక్టర్ ఎన్ శ్రీనివాస్, దీన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com